

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ : fb.com/vaartha


PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

5-5-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 94, పేజీలు : 12 వెల : 6.50



మణిపూర్‌లో పెరిగిన హింసాకాండ: బలగాల మొహరింపు

రెజ్లర్ల ఆందోళనకు స్వాతి మలివాల్ సంఘీభావం

## గ్రహాన్ని మింగేస్తున్న నక్షత్రం!

### గుర్తించిన ఖగోళ శాస్త్రవేత్తలు

**వాషింగ్టన్, మే 4:** సూర్యుని పోలిన ఓ నక్షత్రం తన జీవితపు చివరిదశలో సమీపంలోని గ్రహాన్ని మింగేస్తున్న ఘటనను(తనలోకి విలీనం చేసుకుంటున్న ఘటనను) మసాచుసెట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హార్వర్డ్ యూనివర్సిటీ, కాలిఫోర్నియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెన్నాలజీకి చెందిన శాస్త్రవేత్తల బృందం గుర్తించింది. ఇప్పటివరకూ అలాంటివి జరుగుతాయని అంచనా మాత్రమే వేసిన శాస్త్రవేత్తలు..ఆ ఘటనను ఇప్పుడు ప్రత్యక్షంగా పరిశీలించి నిర్ధారించడం గమనార్హం.
12000 కాంతి సంవత్సరాల దూరంలోని అక్విలారాశిలోని ఓ నక్షత్రంలో దీనిని కనుగొన్నారు. ఈ నక్షత్రం వయసు సుమారు 1000 కోట్ల సంవత్సరాలు. ఇది తన సమీపంలోని గ్రహాన్ని మింగేస్తున్న ఘటనను 2020లోనే శాస్త్రవేత్తలు గుర్తించారు. అయితే, ఆ ఘటనను నిర్ధారించుకోవడానికి మరింత పరిశోధన చేసి, తాజాగా అది నిజమేనని వెల్లడించారు. ప్రతి నక్షత్రానికీ పుట్టుక, ≫2

# తడిసిన ధాన్యం కొంటాం

## రైతులకు నష్టం రాకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యం

### అకాల వానలు, పంటనష్టంపై సమీక్ష జరిపిన సిఎం జగన్

### నష్టపోయిన వరి, మిర్చి, మొక్కజొన్న రైతులను ఆదుకుంటాం: సిఎం



**విజయవాడ,మే4,ప్రభాతవార్తప్రతినిధి:** భారీ వానలకు రంగుమారిన ధాన్యాన్ని కొనుగోలు చేసే విషయంలో రైతుకు లాభం కలిగించే దిశలో దృష్టి పెట్టి పనిచేయాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు.ఇది పూర్తి స్థాయిలో జరగాలని అధికారులను ఆదేశించారు.పంట చేతికి వస్తున్న దశలో అకాల వానల కారణంగా దెబ్బతిన్న పరిస్థితులపై సమగ్ర సమాచారం తీసుకోవాలన్నారు. అధికారులు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా రైతులకు ఈనెలల్లోనే పంట నష్టపరిహారం ఇచ్చే దిశలో ఎన్యుమరేషన్ జరపాలన్నారు.తడిసిన మిర్చి,ఇతర పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలు, అనంతర పరిస్థితులపై సిఎం జగన్ గురువారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.
ఈ సమావేశంలో వర్షాలు కారణంగా పంట నష్టం తదితర అంశాలపై ప్రాథమికంగా అందిన సమాచారాన్ని సిఎం జగన్‌కు అధికారులు వివరించారు. రాష్ట్రంలో పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఒకమాదిరి నుంచి భారీగా కురుస్తున్న ఈ వానలకు పంటపొలాలు నీటిమునిగి పంట నష్టం వాటిల్లింది. వాన ప్రభావంతో వరి, మొక్కజొన్న, పసుపు, మిర్చి, అరటి, మామిడి పంటలు అనుహ్యంగా నష్టాన్ని చవిచూసాయి.రైతుల కల్లాల్లో అరబెట్టిన పసుపు,మిర్చి, మొక్క జొన్న వాన నీటిలోనే నిలిచివున్నాయి,తోట్లవల్లూరు,కంకిపాడు,చల్లపల్లి తదితర మండలాల్లో మొక్కజొన్న మొలకలు వచ్చి పనికిరాని స్థితికి చేరుకుంది. బాపులపాడు, కంకిపాడు, ఉంగటూరు, గన్నవరం, ఉయ్యూరు మండలాల్లో వరిపైరు నేలకొరిగి మొలకలు వస్తున్నాయి. కంకిపాడు,తోట్లవల్లూరు పెనమలూరు ప్రాంతాల్లో 100 ఎకరాల్లో అరటి తోటలు దెబ్బతిన్నట్లు సమాచారం. జి.కొండూరు, రెడ్డిగూడెం మండలాల్లో మామిడితోటలు భారీగా దెబ్బతినాయి, కాకినాడ జిల్లాలో 20మండలాల్లో 123 గ్రామాల్లో వేల ఎకరాలకుపైగా పంటపై వాన ప్రభావాన్ని చూపించింది. 2,893 హెక్టార్లుమ వరి దెబ్బతిన్నట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేసారు.వర్షాలు కారణంగా కాకినాడ యాంకరేజ్ పోర్టులో బియ్యం ఎగుమతులు నిలిచిపోయాయి.
ఏలూరు జిల్లాలో వరి, మొక్కజొన పంటలు నీటిలో మునిగాయి.శ్రీకాకుళం జిల్లా లావేరు, రణస్థలం, జి.సిగాడం, ఎచ్చెర్ల, గార తదితర మండలాల్లో నువ్వులు మొక్కజొన్న పంటలకు నష్టం వాటిల్లింది. రాష్ట్రంలో సిఎం జగన్ నిన్న ఉత్తరాంధ్ర పర్యటనలో ఉన్నప్పటికి అధికారులకు టెలికాన్ఫరెన్స్ ద్వారా సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ క్రమంలో నేడు తన కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమావేశంలో సిఎం జగన్ మాట్లాడుతూ అకాల వర్షాలతో నష్టపోయిన రైతుల్లో ఏఒక్కరికి పరిహారం అందలేదన్న మాట రాకూడదన్నారు. ≫2

# ఫ్రస్టేషన్‌లో చంద్రబాబు

### కర్నూలు పర్యటనలో రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి విడదల రజని

### ప్రజలకు ఆరోగ్య భరోసా కల్పించడమే లక్ష్యం

### రూ. 3820 కోట్లతో నాడు, నేడు కింద ఆస్పత్రుల అభివృద్ధి



గురువారం కర్నూలు జిల్లా కేంద్రంలోని జనరల్ హాస్పిటల్‌లో దయాగ్నస్టిక్ బ్లాక్‌ను ప్రారంభిస్తున్న మంత్రి విడదల రజిని

**కర్నూలు, మే 4, ప్రభాతవార్త :** జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న మంచిని చూసి ఓర్వలేక చంద్రబాబు నాయుడు విష ప్రచారం చేస్తున్నాడని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. చంద్రబాబు నాయుడు ఫ్రస్టేషన్లో విమర్శలు చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. బాబు చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబుకు సరైన సమయంలో ప్రజలు బుద్ధి చెబుతారని ఆమె జోస్యం చెప్పారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో గురువారం ఆమె రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌తో కలసి పర్యటించారు. నంద్యాల జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ పనులను పర్యవేక్షించారు.
కర్నూలు జిల్లా కేంద్రంలోని జనరల్ హాస్పిటల్‌లో భారీ వ్యయంతో నిర్మించిన దయాగ్నస్టిక్ బ్లాక్ ను, పీజీ ఉమెన్స్ హాస్టల్ బ్లాక్‌ను ఆమె ప్రారంభించడంతోపాటు, క్యాన్సర్ హాస్పిటల్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందిస్తుందన్నారు. రూ.500 కోట్లతో కర్నూలు ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి చేస్తున్నామని ప్రకటించారు. రాష్ట్రంలో రూ.8500 ఒట్లతో 17 మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రామీణ వైద్యం అభివృద్ధిపరిచేందుకు ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ఏర్పాటు చేశామని వివరించారు. ఆరోగ్యశ్రీ ద్వారా 3500పైగా వైద్య సేవలు ఉచితంగా అందిస్తున్నామని తెలియజేశారు. తమ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దూరదృష్టితో పేదవాడిఆరోగ్యం దృష్టిలో ≫2

## 'అనంత'లో మహా విద్యుత్ ప్రాజెక్టు

**కంబదూరు,మే 4 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా ఇప్పుడు పెద్ద విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మారబోతుంది. ఇప్పటికే సోలార్,విండ్ పవర్ విద్యుత్ ఉత్పత్తి గణనీయంగా ఉంది.రాబోవు రోజుల్లో జిల్లాలో విద్యుత్ ఉత్పత్తి మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. తాజాగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎన్టీపీసీ అనంతపురం జిల్లాలోని కంబదూరు మండలంలో మూడు వేల మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు శ్రీకారం చుడుతున్నట్లు సమాచారం.అప్పటికే కంబదూరు ప్రాంతంలో కురాకులపల్లి,రాళ్లపల్లి,చెన్నంపల్లి,రాళ్ల అనంతపురం, పాళ్లూరు, రాంపురం గ్రామాల పరిధిలో 12 వేల ఏకరాల భూమి అనుకూలంగా ఉన్నట్లు గుర్తించారు.అయితే కొద్ది నెలల క్రితం జెట్ విమానం ద్వారా కంబదూరు ప్రాంతంలో ప్రైవేట్ సంస్థలు భూసర్వే చేయడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు.ఈ ప్రాజెక్ట్ ద్వారా రైతులకు కలిగే లాభాల కంటే నష్టం ఎక్కువ జరిగే అవకాశం ఉందని పలువురు చెబుతున్నారు.అన్ని కుదిరితే 2024 ఎన్నికల అనంతరం అదానీ సంస్థ భూ సేకరణకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. కంబదూరు మండలంలో ఎక్కువగా ప్రభుత్వ భూములు ఉండటంతో అదానీ జిల్లాపై కన్నెశారనీ పెద్ద ఎత్తున ఆరోపణలు విని ≫2

## 4 శాతం సంపద ఒక్క శాతం సంపన్నుల చేతుల్లోనే

### కేంద్ర, రాష్ట్ర విధానాలే కారణం

### నిప్పులు చెరిగిన బృందాకరత్



గురువారం చింతూరు సభలో మాట్లాడుతున్న బృందాకరత్

**చింతూరు మే 4 ప్రభాతవార్త :** దేశసంపదలో 40 శాతం ఒక్కశాతం ఉన్న సంపన్న వర్గాల చేతుల్లోనే ఉందని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలతో పేదలకు మూడు పూటల తిండికూడా దొరికే పరిస్దితి లేకుండా పోయిందని సిపిఎం పొలిట్‌బ్యురో సభ్యురాలు బృందాకరత్ అన్నారు.చింతూరులో గురువారం నిర్వహించిన సిపిఎం, సిపిఐ ప్రచారభేరి ముగింపు సభకు ఆమె ముఖ్య అతిధిగా హాజరై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిప్పులు చెరిగారు. ధరలు పెరిగిపోవటంతో పేదలు కొనుగోలు శక్తి లేక రెక్కలు ముక్కలు చేసుకుంటు మండుతున్న కడుపుకు కాలుతున్న గంజి అన్నట్టు పచ్చడి మెతుకులతో బ్రతుకు ఈడుస్తున్నారని,వారి జీవితాల్లోకి తొంగి చూడాలని ఆమె డిమాండ్ చేశారు. 100 సార్లు మన్‌కిబాత్ నిర్వహించాను అని చెప్పుకుంటున్న ప్రధాని మోడీ ఒక్కసారి అయినా జన్‌కిబాత్ నిర్వహిస్తే బావుటుందని ఆమె అన్నారు.పేదలు రెక్కలు ముక్కలు చేసుకున్నా నెలకు రూ।।10వేలు సంపాధించే పరిస్థితి లేదని కాని రెండేళ్లలో ఆదాని ప్రపంచ కుబేరుల్లో రెండవవాడిగా ఎదిగాడని అది కేవలం మోడీ వల్లే సాధ్యం అయ్యిందని ఆమె విమర్శించారు.
మోడీ కళ్ళజోడు పేదలను చూడటం లేదని,కేవలం ఒక్క శాతం ఉన్న అంబాని, ఆదాని వంటి వారికి వేలకోట్లు టాక్సుల్లో రాయితీలు కల్పించటంలో మునిగితేలుతున్నారని అన్నారు.పేదలకు ఆహార పదార్థాల్లో సబ్‌సిడీలో ఇవ్వాల్సిన వాటిలోబడ్జెట్‌లో 30వేల కోట్లు కోతబెట్టిన ప్రధాని,సంపన్న వర్గాలకు 30వేల కోట్లు టాక్సుల్లో రాయితీలు ఇచ్చారని, ముసలి, వితంతు ఫెంక్షనుల్లో ఒక్క రూపాయి కూడా పెంచటానికి ప్రధానికి చెయ్యి రాలేదని విమర్శించారు.పోలవరం ప్రాజెక్టు వల్ల, నిర్వాశితులు అవుతున్న ప్రజలు ప్రత్యక్ష నరకం చూస్తున్నారని,పోలవరం నిర్మాణం వల్ల నిర్వాశితులుఅయ్యే మూడులక్షల మందికి ≫2



గురువారం నందమూరులో తడిసిన ధాన్యం పరిశీలిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు

# వరి రైతుకు ఉరి వేసుకునే దుస్థితి

### సిఎం అసమర్థతవల్లే రైతులకు ఈ కష్టాలు: చంద్రబాబు

**తాడేపల్లిగూడెం,మే 4,ప్రభాతవార్త:** రైతులు కష్టాల్లో ఉంటే ముఖ్యమంత్రి తాడేపల్లి ప్యాలెస్‌లో కులుకుతున్నారని... ఇలాంటి అసమర్ధ సిఎం మనకు అవసరమా..? అని టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. పశ్చిమ గోదావరి జిల్లా పర్యటనలో భాగంగా చంద్రబాబు గురువారం తాడేపల్లిగూడెం మండలం నందమూరు గ్రామంలో పర్యటించారు. అకాల వర్షాలకు వాటిల్లిన పంట నష్టాలను పరిశీలించారు. తడిసిన ధాన్యం ≫2

## సోషల్ మీడియా వేధింపుల నియంత్రణకు ప్రత్యేక విభాగం

### ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి దిశ పోలీసు స్టేషన్

### ఆ యాప్‌పై అవగాహన పెంచాలి: సిఎం జగన్



**విజయవాడ,మే4,ప్రభాతవార్తప్రతినిధి:** సోషల్ మీడియా ద్వారా మానసిక వేధింపులకు, ఆత్మ హత్యలకు ప్రేరిపిస్తున్న శక్తులను అత్యంత కఠినంగా అణచివేయాలన్నారు. ఈ దుర్మార్గమైన చర్యలకు అడ్డుకట్టవేసేందుకు ప్రత్యేక నేరనియంత్రణ విభాగాన్ని ఏర్పాటు చేయాలని సిఎం జగన్ ఆదేశించారు.మహిళలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలను మరింతగా తగ్గించేందుకు,దోషులకు దిశ పరిధిలో శిక్షలు పడే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ యాప్ మరింత విస్తృతంగా ప్రచారం జరగాలన్నారు. 1.50 కోట్ల వరకు ఈ యాప్‌ను డౌన్‌లోడు చేసుకున్న క్రమంలో ఇంకా బాలికల్లో అవగాహన పెంచాలన్నారు.అంతేకాకుండా ఆపద సమయంలో హెల్ప్‌లైను నెంబరు సైతం విద్యార్థినీలందరికి తెలియాలన్నారు. తన వ్యక్తిగత కార్యాలయంలో సిఎం జగన్ గురువారం హోంశాఖపై ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సోషల్ మీడియా ద్వారా పలువురు ఇబ్బందులకు,వేధింపులకు గురవుతున్న అంశాలను ఆయన అధికారులతో ప్రస్తావించారు.
సోషల్ మీడియాలో వస్తున్న వేధింపులతో కొందరు బలన్మరణాలకు పాల్పడుతున్నారు.నిరాధారంగా కామెంట్స్ పెడుతూ కొందరు పలువురిని ఇబ్బందులు పెడుతున్నారు, ఇటువంటి నేరస్తులను నియంత్రించాల్సిన కీలక బాధ్యతను హోంశాఖ చేపట్టాలని సిఎం జగన్ సమావేశంలో వ్యాఖ్యానించారు. నిందితులను గుర్తించేందుకు ప్రత్యేక నేర నియంత్రణ విభాగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. నిందితులను గుర్తించిన అనంతరం వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయాల్లో ఉన్న మహిళా పోలీసులకు కచ్చితమైన ప్రోటోకాల్ ఉండాలన్నారు. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసులు ≫2

## అమరావతి కేసులపై జూలై11న విచారణ

**విజయవాడ,మే4,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజధాని అమరావతి కేసులపై సుప్రీం కోర్టులో జూలై11న విచారణ జరుగుతుంది.ఇక ఈ కేసు సంబంధించి చనిపోయిన ఫిర్యాదుదారుల స్థానంలో వేరొకరికి అవకాశం కల్పించాలంటూ పలువురు రైతులు సుప్రీం కోర్టులో ఎల్ఆర్ అభ్యర్ధన దాఖలు చేసారు.రైతులు దాఖలు చేసిన ఈ తాజా పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుంది. జస్టిస్ జోసెఫ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణ జరపనుంది. రాజధాని అమరావతి కేసును గత విచారణలో జూలై11కి వాయిదా వేసింది. ఆ రోజుకు అటు రైతులు,ఇటు ప్రభుత్వం తరపున సుప్రీం కోర్టు వాదనలు వింటుంది.కేసు విచారణ జరుపుతుంది.
అయితే ఈ కేసులను వీలైనంత త్వరగా విచారణ జరపాలని ఎపి ప్రభుత్వం సుప్రీం కోర్టును అభ్యర్ధించినప్పటికి,అందుకు అత్యున్నత న్యాయస్థానం సుముఖత వ్యక్తం చేయలేదు.



## చత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం

### ఇద్దరు చిన్నారులు సహా 11 మంది దుర్మరణం

**భద్రాచలం, ప్రభాతవార్త :** ఛత్తీస్‌ఘడ్‌జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం .. 11 మంది చెందిన సంఘటన బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్పోర్ట్స్ యుటిలిటీ వాహనం (ఎస్‌యూవీ)ను ట్రక్కు ఢీ కొట్టిన ప్రమాదంలో ఎస్‌యూవీ వాహనంలో ప్రయాణిస్తున్న 11 మంది మరణించారు. వీరంతా బంధువుల ఇంట్లో వివాహానికి వెళ్తున్నారని సమాచారం. ఛత్తీస్‌ఘడ్‌లోని బలోద్ జిల్లాలో స్పోర్ట్స్ యూటిలిటీ వాహనం (ఎస్‌యూవీ)ను ట్రక్కు ఢీ కొట్టింది.
ఈ ప్రమాదంలో ఐదుగురు మహిళలు, ఇద్దరు చిన్నారులతో సహ 11 మంది మరణించారు. ధామర్‌తరి జిల్లాలోని సోరం – భట్‌గావ్ గ్రామానికి చెందిన స్థానికులు కంకేర్ జిల్లా మర్కటోలా గ్రామంలో వివాహానికి హజరయ్యేందుకు స్పోర్ట్స్ యుటిలిటీ వాహనం(ఎస్‌యూవీ)లో వెళ్తున్నారు. బుధవారం రాత్రి జాతీయ రహదారి 30పై పురూర్ పోలీసు స్టేషన్ పరిధి జగ్గారా గ్రామ సమీపంలోకి రాగానే ఈ ప్రమాదం చోటు చేసుకుందని పోలీసులు తెలిపారు.



గురువారం కాలైకుండ విమానాశ్రయంలో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలుకుతున్న పశ్చిమబెంగాల్ గవర్నర్ సివి ఆనందబోస్

# గ్రహాన్ని మింగేస్తున్న నక్షత్రం!

చివరి దశ ఉంటాయని ఖగోళ శాస్త్రవేత్తలు ఇప్పటికే అంచనా వేశారు. ఏ నక్షత్రమైనా దాని చివరి దశలో వ్యాకోచం చెంది మొదట సమీపంలోని గ్రహాలను మింగేస్తుంది. ఆ తర్వాత మరింత విస్తరిస్తుంది. చివరికి కుంచించుకుపోతుంది. చివరాఖరున చిన్న నక్షత్రాలైతే శ్వేతకుజ్య తారలుగా (వైట్ డ్వార్ఫ్స్‌గా), భారీ నక్షత్రాలైతే బ్లాక్‌హోల్స్‌గా(కృష్ణబిలాలుగా) మారుతాయి. మన సూర్యుడు కూడా తన చివరి దశలో మొదట బుధ గ్రహాన్ని, ఆ తర్వాత శుక్ర గ్రహాన్ని..ఆ తర్వాత భూమిని మింగేస్తాడని ఖగోళ శాస్త్రవేత్తలు ఇప్పటికే అంచనా వేశారు. అయితే, మన సూర్యుడిలో ఆ పరిణామం జరగడానికి కొన్ని కోట్ల సంవత్సరాలు పడుతుందన్నది గమనార్హం. మహావిస్ఫోటనం(బిగ్‌బ్యాంగ్)ద్వారా ఈవిశ్వం ఏర్పడిందనేదానిని ఖగోళ శాస్త్రవేత్తలు ఇప్పటికే నిర్ధారించారు. ఇప్పుడు విశ్వంలో ఉన్న సమస్త పదార్థం, శక్తి..ఒకప్పుడు సింగ్యులారిటీగా (ఏకంగా) ఉండేదన్నది బిగ్‌బ్యాంగ్‌థియరీ. మహావిస్ఫోటనం జరిగి 1380 కోట్ల సంవత్సరాలైందన్నది అంచనా. అంటే..ఇప్పుడు చివరి దశకు చేరుకున్న నక్షత్రం విశ్వ ప్రారంభ కాలంలో ఏర్పడిన నక్షత్రమని భావించారు.

# ఫ్రస్టేషన్‌లో చంద్రబాబు

ఉంచుకొని వైద్య రంగానికి ఎనలేని సేవలు చేస్తున్నారని ఆమె అభివర్ణించారు. చంద్రబాబు నాయుడు హయాంలో ప్రభుత్వ ఆస్పత్రులను నిర్వీర్యం చేసి పేద ప్రజలకు వైద్య సేవలను దూరం చేసిందని ఆమె మండిపడ్డారు. జగన్ చేస్తున్న మంచిని చూసి ఓర్వలేనే చంద్రబాబు నాయుడు ఫ్రస్టేషన్‌కు లోనవుతున్నారన్నారు. ఫ్రస్టేషన్‌లో జగన్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆమె దుయ్యబట్టి పోశారు. చంద్రబాబు నాయుడు హయాంలో అమరావతి సిగ్గిల్ డెవలప్‌మెంట్ పేరుతో వేల కోట్లు దోచుకున్నారని విమర్శలు గుప్పించారు. బాబు చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు తమ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారన్నారు. కర్నూలు మెడికల్ హాస్పిటల్‌లో రూ.12.90 కోట్లతో డయాగ్నస్టిక్ బ్లాక్ ప్రారంభించామని, మూడు నెలల లోపల డయాగ్నస్టిక్ బ్లాక్‌లో వైద్య సేవలు అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే నాడు నేడు కింద ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలను మార్చడం జరుగుతోందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 3820 కోట్లతో నాడు నేడు కింద ఆస్పత్రులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని రూ. 500 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామన్నారు.అలాగే 17 మెడికల్ కళాశాలల ఏర్పాటుకు రూ. 8500 కోట్లను ఖర్చు చేయడం జరుగుతోందన్నారు.పేదవాడికి పూర్తి స్థాయిలో అండగా ఉండేందుకు ప్రభుత్వ సర్వ జన ఆస్పత్రులతో పాటు వైయస్సార్ హెల్త్ క్లినిక్స్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా హాస్పిటల్స్ అభివృద్ధి చేస్తున్నామని, మునుపెన్నడూ లేని విధంగా జీరో వేకెన్సి పాలసీతో ముందుకు వెళ్తూ, 49 వేలకు పైగా వైద్య, ఆరోగ్య రంగంలో నియామకాలు చేపట్టడం జరిగిందని మంత్రి తెలిపారు.

# నియంత్రణకు ప్రత్యేక విభాగం

ప్రస్తుతం నిర్వహిస్తున్న విధులు, చేపడుతున్న బాధ్యతలపై సమగ్ర సమీక్ష చేయాలన్నారు.దీనిలో చేయాల్సిన మార్పులు,చేర్పులపై ఆలోచన చేయాలన్నారు.దిశ యాప్ మీద మరో సారి డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. ప్రతి ఇంట్లో కూడా ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారా?, లేదా? అన్న దానిపై మరోసారి పరిశీలన చేయాలన్నారు. దిశ యాప్ వల్ల జరిగే ప్రయోజనాలను వివరిస్తూ ప్రతి ఇంటికి కరపత్రం ఇవ్వాలని వెల్లడించారు. మాదక ద్రవ్యాలను పూర్తిగా నియంత్రించాలన్నారు. ఈ విషయంలో ఏ మాత్రం ఉపేక్ష,అలసత్వం ఉండకూడదన్నారు.మాదక ద్రవ్యాల రవాణా, పంపిణీ, వినియోగం పూర్తి స్థాయిలో ఉక్కుపాదం మోపాలన్నారు. డ్రగ్ పెడలర్స్ పట్ల మరింత కఠినంగా వ్యవహరించాలన్నారు.వీరికి శిక్షలు పెంచేలా ఆలోచన చేయాలన్నారు.ఈ అంశాలపై పోలీసులు,ఎక్సైజ్‌శాఖ పూర్తి స్థాయిలో నిఘాను అమలు చేయాలన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారిన వారిని తిరిగి సమాజజీవన గమనంలోకి తీసుకుని వచ్చేందుకు 15 మాదక ద్రవ్య విమోచనా కేంద్రాలను ఏర్పాటు ప్రభుత్వం ఏర్పాటు చేసింది.వీటి అమలు తీరు సరిగ్గా ఉండాలన్నారు. పాఠశాలలు, ఇంజనీరింగ్ కళాశాలు, విశ్వవిద్యాలయాల దగ్గర నిఘా పెట్టాలన్నారు. మద్యం.మాదక ద్రవ్యాల వాడకం వలన వివరిణ మాలను వివరిస్తూ ప్లయర్స్,మత్తుపదార్థాల అమ్మకంపై ఫిర్యాదు చేయాల్సిన టోల్‌ఫ్రీ నెంబరు ఏర్పాటు చేయాలన్నారు.వారికి కొన్ని మార్గదర్శకాలు జారీచేసారు. విమోచన కేంద్రాలను శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం,పాడేరు, రాజమండ్రి, కాకినాడ, ఏలూరు, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, కడప, కర్నూలు, అనంతపురం, తిరుపతిల్లోని జీజీహెచ్‌లో వీటిని ఏర్పాటు చేసారు. ఇక ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలోనూ ఒక దిశ పోలీస్ స్టేషన్ ఉండాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే మనం 18వరకు దిశ పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేసామన్నారు. ఈ కేసులను వాదించడానికి ప్రత్యేకంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లును అందుబాటులో ఉంచామని న్నారు. యాప్ వినియోగంపై అవగాహన కలిగించే దిశలో విద్యాసంస్థల్లో తరచు అవగాహన సదస్సులు ఏర్పాటు జరగాలన్నారు. అంతేకాకుండా ప్రత్యేక కమిటీలను ఏర్పాటుచేసి మహిళా ప్రభుత్వ ఉద్యోగినిలకు ప్రత్యేక భద్రత కల్పించాలన్నారు. సచివాలయంలో మహిళలపై వేధింపుల నివారణ కమిటీని ఏర్పాటు చేసేదిశలో చర్యలు తీసుకు న్నామన్నారు.

# తడిసిన ధాన్యం కొంటాం

వారికి పూర్తి స్థాయిలో అండగా నిలవాలని ఆదేశించారు. వర్షాలతో రైతులకు కలిగిన పంట నష్ట ఇతర నష్టాలను గ్రామ సచివాలయాల స్థాయి నుంచే నిరంతరం వివరాలు తెప్పించుకోవాలని సీఎం జగన్ సూచించారు.రంగుమారిన,తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు.ఇది పూర్తి స్థాయిలో జరగాలన్నారు.ఎన్యూమరేషన్ ప్రక్రియ ముగిసిన తరువాత నష్టపోయిన రైతుల జాబితాలను గ్రామ సచివాలయాల్లో సామాజిక తనిఖీ కోసం పెట్టాలన్నారు.ఎవరైనా మిగిలి పోయినా, వెంటనే అధికారుల దృష్టికి తీసుకొచ్చేందుకు ఇది ఉపయోగపడుతుంద న్నారు. పంట నష్టపోయిన ఏ రైతు కూడా తమకు పరిహారం అందలేదనే మాట రాకూడదన్నారు.రబీ సీజన్‌కు ధాన్యం కొనుగోలు ప్రక్రియను కూడా వేగవంతం చేయాలన్నారు.రైతులకు ఎమైనా ఇబ్బందులు, ఫిర్యాదులు ఉంటే వాటిని నివేదించేం దుకు ఓ టోల్ ఫ్రీ నెంబర్‌ను కుడా ఏర్పాటు చేయాలన్నారు.ఈ ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు సమీక్షను నిర్వహించాలన్నారు.రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండాలన్నారు.రబీ ధాన్యాన్ని తడిసినప్పటికీ కొనుగోలు చేయాల న్నారు. కల్లాల్లో తడిసిన మిర్చి కొనుగోలు విషయంలో మార్కెటింగ్ శాఖ అధికార యంత్రాంగం దృష్టి పెట్టాలన్నారు. వానలకు దెబ్బతిన్న మామిడి,అరటి తోటల రైతులను ఆదుకునే దిశలో కచ్చితమైన కార్యాచరణ ప్రణాళికతో వ్యవహరించాలన్నారు.పంట నష్టం అంచనా సమయంలో అధికారులు రైతుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలన్నారు. కూరగాయల తోటలు,ఇతర పంట నష్టంపైన దృష్టి పెట్టి ఆ రైతులకు అండగా నిలవాలన్నారు. తమకు భారీగా పంట నష్టం జరిగినా అధికారులు తగిన రీతిలో అంచనా వేయలేదనే భావన రైతుకు రాకూడదన్నారు.
ప్రతి రైతుకు అండగా ఉండాలన్నారు.వారికి ఆ దిశలో అధికారులు నమ్మకం,భరోసా కల్పించాల న్నారు. భారీ వానలకు ఎక్కడైనా రోడ్లు దెబ్బతిన్నా, ఇతరత్రా ఇబ్బందులు వెంటనే స్పందించాలని సిఎం జగన్ పునరుద్ఘాటించారు.



మదురైలో జరుగుతున్న చిత్తిరై ఫెస్టివల్‌లో గురువారం 'ఎదిర్‌సేవై'లో అసంఖ్యాకంగా పాల్గొన్న భక్తజనం

# సంపన్నుల చేతుల్లోనే

పూర్తి స్థాయిలో పునరావాసం,నష్ట పరిహారం చెల్లించిన తరువాతే పోలవరం నిర్మాణాన్ని చేపట్టాలని చట్టం చెపుతుంటె దానికి తూట్లు పొడిచి ప్రజలను నట్టేట ముంచుతున్నారని ఆమె అన్నారు.ఒక్కసారి వరదల్లో మీ ఇండ్లు మునిగితే నిర్వాశిత ప్రజల కష్టాలు ఎలా ఉంటాయో మీకు అర్థం అవుతుందని, ఇక్కడ నిర్వాశితులను కనీసం మనుషుగా కూడా చూడటం లేదని విమర్శించారు.ప్రతి నిర్వాశితుడికి రెండు ఎకరాల భూమి ఇవ్వాలని,ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కాని దానికి వ్యతిరేకంగా మూడు సెంట్లు ,5సెంట్లు భూమి ఇస్తామని చెప్పటం పాపం అన్నారు. అటవి హక్కుల చట్టం అమలు జరగటం లేదని,అడవుల్లో నివశించే ప్రతి గిరిజనుడికి భూమి మీద హక్కు కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.అటవి హక్కుల చట్టాని అమలు చేయించటానికి ఎర్రజెండా ఆధ్వర్యంలో మహారాష్ట్రలో చేపట్టిన ఉద్యమం అక్కడి ప్రభుత్వాల్లో చలనం సృష్టించిందని ఇక్కడి ప్రజలు కూడా పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు.

# విద్యుత్ ప్రాజెక్టు

పిస్తున్నాయి.మరొక వైపు విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటు కాబోతోందన్న ముందస్తు ప్రణాళికతో రాయలేస్టేట్ దందా రెచ్చిపోతుంది.గుట్టు చప్పుడు కాకుండా రైతుల వద్దనుంచి తక్కువ ధరకే భూములను కొనుగోలు చేసి ప్రైవేట్ సంస్థలకు అక్రమంగా ఏక్కువ ధరలకు అమ్ముకుంటున్నారని ఆరోపనలు ఉన్నాయి.దీంతో రైతులు జీవన విధానంపై దెబ్బపడే అవకాశం ఉంది. ప్రసుతం ఉన్న విద్యుత్ ప్రాజెక్టలు రైతులకు ఎకరాకు 30 వేల రూపాయలు లీజు రూపంలో చెల్లిస్తున్నారు. దీని వెనుక కూడా తెరచాటు రాజకీయం జరుగు తుందని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మొత్త మీదుగా విద్యుత్ ప్రాజెక్టలను ఏర్పాటు చేయనున్న ప్రైవేటు సంస్థలు రైతుల జీవితాల గూర్చి అలోచించి ముందుకెళ్లాలని ప్రజా సంఘాలు,రైతులు కోరుచున్నారు.

# బంకర్‌లోకి రష్యా అధ్యక్షుడు పుతిన్

**మాస్కో, మే 4:** రష్యా, ఉక్రెయిన్ యుద్ధం తీవ్ర రూపం దాల్చేఅవకాశాలు కనిపిస్తున్నాయి. మాస్కో నడిబొడ్డున ఉన్న క్రెమ్లిన్ భవనాలపైకి డ్రోన్లు దూసుకువచ్చిన ఘటనపై రష్యా ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. డ్రోన్లను క్షిపణులతో కూల్చేసిన రష్యా తమ అధ్యక్షుడు పుతిన్‌ని బంకర్‌లోకి తరలించింది. నోవో ఒగరెవో ప్రాంతంలోని పుతిన్ నివాసంలోనే ఈ బంకర్‌ను నిర్మించారు. ఇక నుంచి పుతిన్ తన కార్యకలాపాల్ని అక్కడి నుంచే నిర్వహిస్తారని స్థానిక మీడియా పేర్కొంది. డ్రోన్లతో దాడికి యత్నించ డంపై క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ అమెరికాపై విమర్శలు గుప్పించారు. 'ఎక్కడెక్కడ దాడి చేయాలో అమెరికా ఎంపిక చేస్తుంది. వాటిని ఉక్రెయిన్ అమలు చేస్తోంది. ఆ యత్నాల గురించి రష్యాకుతెలుసని వాషింగ్టన్ తెలుసుకోవాలి. ప్రతీ కారం తీర్చుకునే హక్కు రష్యాకు ఉందన్నారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:04/05/23

DAY - SINGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 143435
2nd Prize Rs.7000/- 15691
3rd Prize Rs.3500/-
31092 31381 34750 55552 69842
76337 93370 93555 94062 99162
4th Prize Rs.200/-
0448 0730 1035 1270 1854 2050 3458
4472 6792 7858
5th Prize Rs.100/-
0509 0976 1627 3894 6280 6567 7585
7977 8103 9751
6th Prize Rs.50/-
0042 1680 2860 5175 6824 8149 9429
0138 1709 3135 5344 6902 8171 9490
0212 1822 3222 5431 6910 8174 9517
0437 2139 3224 5550 6926 8466 9547
0513 2175 3335 5625 7167 8527 9577
0639 2183 3905 5661 7226 8566 9586
0693 2254 3979 5685 7345 8805 9596
0821 2343 4016 5738 7405 8919 9601
0908 2420 4090 5822 7431 8937 9813
0917 2435 4153 5981 7459 9081 9925
1052 2464 4290 6054 7549 9092
1120 2552 4690 6073 7561 9159
1247 2768 4781 6254 7630 9176
1285 2792 4948 6556 7783 9362
1457 2824 5065 6582 7997 9408

DAY - KUIL SERIES Dr No:185
1st Prize Rs.100000/- 978483
2nd Prize Rs.7000/- 73781
3rd Prize Rs.3500/-
21949 27402 30174 46367 46763
62882 85605 86766 87340 88586
4th Prize Rs.200/-
0759 1576 1718 3055 4208 4346 4463
8136 8202 9562
5th Prize Rs.100/-
0474 2413 2565 3477 3973 4448 4477
4733 7044 7328
6th Prize Rs.50/-
0121 1751 3435 4361 5564 6585 8583
0165 1926 3615 4544 5693 6602 8622
0247 2102 3616 4666 5725 6880 8724
0249 2120 3800 4751 5732 7078 8875
0273 2229 3817 5036 5802 7189 9060
0370 2252 3838 5045 5947 7405 9330
0513 2408 3866 5185 6004 7627 9556
0522 2546 3884 5199 6059 7761 9755
0627 2575 3916 5209 6085 7878 9787
0724 2637 3941 5240 6248 7936 9844
0862 2652 4016 5263 6250 8098
1139 2785 4239 5341 6363 8118
1609 2867 4282 5387 6455 8258
1618 3309 4302 5413 6456 8273
1658 3431 4322 5537 6575 8367

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:04/05/23

DAY - ROSA SERIES Dr No:185
1st Prize Rs.100000/- 232571
2nd Prize Rs.7000/- 59081
3rd Prize Rs.3500/-
02477 27115 34814 40878 61263
63169 74394 75331 82110 98137
4th Prize Rs.200/-
0601 0652 1543 2605 3688 4286 5361
6544 8167 9439
5th Prize Rs.100/-
1611 2496 3654 4006 5180 5970 7462
7773 7832 9134
6th Prize Rs.50/-
0358 1708 2557 3629 5429 7100 8558
0411 1836 2589 3730 5572 7132 8605
0500 1865 2652 3734 5649 7155 8629
0745 1896 2797 3746 5717 7191 8927
0747 2000 2809 4221 5732 7488 8965
0814 2009 2856 4724 5837 7514 9122
0835 2016 2862 4727 5965 7542 9522
0941 2027 2882 4760 6045 7648 9568
0965 2044 3011 4802 6073 7676 9616
1309 2115 3041 4856 6428 7735 9685
1331 2149 3113 4998 6470 7767
1481 2166 3201 5048 6582 7849
1569 2388 3257 5221 6673 7889
1627 2418 3295 5235 6768 8158
1642 2431 3353 5243 6823 8218

DAY - DEAR SERIES Dr No:185
1st Prize Rs.100000/- 644849
2nd Prize Rs.7000/- 31306
3rd Prize Rs.3500/-
00028 07500 10723 18373 24420
30522 33704 54317 56124 84731
4th Prize Rs.200/-
0160 1458 2220 2224 2382 2651 2764
4479 7464 7905
5th Prize Rs.100/-
0637 1499 2089 3735 4964 5169 7553
8055 8196 9042
6th Prize Rs.50/-
0157 1409 3156 4812 5967 7772 8966
0195 1471 3326 4870 6081 7909 9060
0209 1482 3605 5038 6364 8026 9065
0217 1511 3706 5385 6442 8150 9068
0656 1537 3823 5424 6584 8164 9458
0906 1559 3997 5430 6606 8166 9554
1052 1619 4135 5587 6712 8296 9587
1054 1966 4355 5616 6909 8302 9761
1055 2198 4453 5668 7017 8335 9791
1112 2200 4493 5674 7018 8426 9972
1161 2625 4497 5712 7193 8556
1260 2632 4690 5745 7264 8587
1276 2911 4768 5791 7335 8785
1377 3041 4774 5818 7562 8792
1406 3127 4800 5849 7648 8946

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:04/05/23

DAY - THANGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 534628
2nd Prize Rs.7000/- 14287
3rd Prize Rs.3500/-
16803 19936 27947 31221 34839
46220 46873 53698 62501 85968
4th Prize Rs.200/-
3514 3651 3832 3834 5211 7068 7138
7477 7644 7712
5th Prize Rs.100/-
0711 1390 2705 3060 4148 5033 5752
5847 6013 9667
6th Prize Rs.50/-
0027 0841 2212 3781 5239 7105 8483
0127 0848 2227 3953 5645 7108 8592
0203 0924 2306 3988 5740 7121 8874
0206 0954 2342 4101 5947 7131 9361
0257 0974 2343 4382 5996 7519 9529
0352 1113 2529 4749 6111 7549 9686
0398 1234 2535 4766 6238 7844 9716
0451 1235 2596 4781 6240 7858 9824
0556 1425 2603 4833 6455 7870 9928
0559 1474 2724 4848 6458 8023 9940
0580 1745 2774 5014 6504 8309
0630 1788 2841 5043 6516 8386
0648 1789 2965 5125 6531 8416
0653 1953 3307 5139 6963 8440
0668 2142 3555 5162 7034 8476

DAY - VAIRAM SERIES Dr No:44
1st Prize Rs.50000/- 925956
2nd Prize Rs.7000/- 48391
3rd Prize Rs.3500/-
21122 27407 29489 55773 61132
61434 67022 81225 87496 91836
4th Prize Rs.200/-
0431 0749 2032 2617 3237 5237 7189
7630 9147 9435
5th Prize Rs.100/-
1387 1471 2120 4202 5476 5558 5904
7520 7721 8732
6th Prize Rs.50/-
0038 1822 3193 4418 5729 7062 8964
0063 1858 3221 4657 6166 7222 9005
0108 1930 3273 4658 6236 7233 9128
0128 2034 3467 4887 6282 7369 9274
0164 2083 3562 4927 6340 7494 9359
0430 2114 3565 5003 6351 7700 9454
0529 2287 3759 5017 6551 8179 9651
0558 2463 3892 5020 6620 8334 9672
0761 2556 3903 5080 6656 8499 9770
0943 2728 4061 5205 6741 8663 9975
1044 2749 4148 5327 6780 8684
1218 2848 4187 5368 6789 8784
1389 3092 4251 5479 6850 8792
1725 3158 4322 5512 6943 8827
1763 3192 4417 5680 7060 8927

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:04/05/23

DAY - NALLANERAM SERIES Dr No:185
1st Prize Rs.50000/- 519515
2nd Prize Rs.7000/- 39978
3rd Prize Rs.3500/-
02804 10324 13203 16614 24271
35872 37839 38492 41945 42364
4th Prize Rs.200/-
0530 1973 2333 2855 5916 6136 6896
8899 9820 9917
5th Prize Rs.100/-
1063 3779 4058 4799 5484 5685 7562
8230 9316 9508
6th Prize Rs.50/-
0037 1209 2520 3910 5598 6988 8554
0048 1509 2814 3940 5670 7078 8719
0077 1549 2851 4122 6023 7100 8785
0176 1597 2938 4166 6077 7231 8934
0179 1699 3003 4289 6083 7232 9015
0261 1700 3043 4514 6095 7235 9317
0318 1968 3164 4690 6132 7289 9332
0773 2037 3351 4741 6151 7866 9637
0876 2057 3471 4809 6435 8131 9854
0920 2076 3604 5058 6608 8236 9985
1002 2078 3618 5172 6632 8248
1034 2187 3673 5188 6645 8377
1036 2190 3691 5206 6691 8419
1117 2236 3721 5442 6711 8487
1159 2366 3864 5485 6829 8512

DAY - MANI SERIES Dr No:44
1st Prize Rs.50000/- 649707
2nd Prize Rs.7000/- 43834
3rd Prize Rs.3500/-
11158 24647 25709 28510 44122
67224 68656 69810 76986 95605
4th Prize Rs.200/-
1406 2443 3875 3957 5005 5697 7990
8121 8699 9599
5th Prize Rs.100/-
1088 2205 2676 2687 3370 4434 4776
5710 5773 6845
6th Prize Rs.50/-
0027 1382 3270 4223 5199 7159 8880
0110 1886 3460 4225 5217 7487 9095
0291 2076 3582 4238 5262 7677 9160
0346 2163 3705 4242 5634 7710 9298
0412 2186 3763 4266 5715 7716 9464
0437 2239 3777 4335 5945 7857 9702
0500 2269 3820 4365 5965 7996 9788
0593 2301 3870 4406 6560 8106 9887
0612 2364 3890 4492 6577 8198 9987
0674 2480 3914 4833 6632 8224 9995
0874 2526 3928 4835 6782 8246
0931 2779 3932 4866 6786 8364
1122 3149 3960 4891 7038 8435
1247 3161 4133 5017 7041 8593
1364 3241 4181 5074 7097 8771

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:04/05/23

DAY - KUMARAN SERIES Dr No:185
1st Prize Rs.50000/- 653139
2nd Prize Rs.7000/- 37642
3rd Prize Rs.3500/-
04199 30874 36213 41343 50778
67502 72011 85035 89938 94947
4th Prize Rs.200/-
0850 1651 2132 2535 4047 4856 5239
7470 7668 7672
5th Prize Rs.100/-
0244 0403 0662 1339 3277 3770 7671
8177 8591 9471
6th Prize Rs.50/-
0005 1300 2465 4972 6312 7620 8963
0063 1303 2628 5075 6434 7785 8989
0326 1449 2955 5167 6455 7822 9113
0407 1516 2962 5268 6510 7877 9227
0414 1673 3272 5386 6587 7979 9263
0445 1854 3351 5396 6639 8084 9460
0492 2009 3559 5454 6737 8133 9629
0706 2033 3570 5495 6870 8194 9644
0725 2070 4030 5530 6919 8301 9650
0747 2176 4337 5645 7053 8424 9957
0942 2225 4350 5676 7184 8448
0982 2258 4497 5781 7438 8460
1116 2267 4551 5831 7555 8819
1205 2272 4670 5909 7599 8829
1289 2430 4948 6276 7615 8950

DAY - VISHNU SERIES Dr No:185
1st Prize Rs.50000/- 936406
2nd Prize Rs.7000/- 56928
3rd Prize Rs.3500/-
14624 55017 57432 66255 66513
77786 78386 80747 92948 99032
4th Prize Rs.200/-
0204 0548 1029 1030 1838 3187 3246
4201 6342 6958
5th Prize Rs.100/-
0988 3090 4358 5681 5928 5996 6347
7232 9282 9552
6th Prize Rs.50/-
0125 1683 3193 4210 6102 7219 8875
0311 1987 3387 4269 6171 7680 8895
0371 1994 3412 4444 6173 7760 9342
0449 2220 3491 4457 6250 7763 9422
0465 2581 3609 4459 6512 7803 9445
0632 2617 3619 4526 6550 7852 9562
0707 2673 3647 4645 6695 8118 9666
0847 2760 3664 4683 6733 8191 9674
0888 2828 3713 4840 6753 8347 9726
1169 2882 3743 5129 6776 8397 9834
1356 2918 3808 5171 6807 8478
1375 3034 3814 5425 6945 8643
1434 3047 3883 5714 6966 8649
1535 3069 3974 5907 7025 8698
1598 3173 3979 6005 7137 8841

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:04/05/23

SWARNALAXMI SERIES Dr No:185
1st Prize Rs.50000/- 468680
2nd Prize Rs.7000/- 79218
3rd Prize Rs.3500/-
13225 24321 35512 46498 57937
68326 79730 81102 81611 92455
4th Prize Rs.200/-
0063 1104 2550 2712 2817 4483 4849
7099 7355 8926
5th Prize Rs.100/-
1224 2539 2616 4055 6254 6555 6959
8593 9126 9385
6th Prize Rs.50/-
0071 1564 2619 4327 5897 7081 8629
0098 1688 2671 4349 6071 7144 8668
0253 1724 2931 4360 6137 7159 9084
0382 1803 2960 4372 6197 7347 9119
0395 1843 3217 4403 6296 7547 9143
0406 1883 3275 4463 6543 7600 9187
0432 1897 3294 4576 6603 7650 9327
0679 1978 3338 4627 6626 7652 9397
0854 2028 3968 4832 6666 7759 9523
0866 2303 4010 5252 6706 7856 9598
0961 2352 4025 5414 6817 7932
0978 2384 4037 5671 6822 7945
1073 2493 4114 5763 6845 8146
1458 2549 4206 5764 6884 8427
1492 2596 4253 5824 6958 8431

DAY - LION SERIES Dr No:44
1st Prize Rs.50000/- 745778
2nd Prize Rs.7000/- 89926
3rd Prize Rs.3500/-
12459 23142 23660 34901 45509
56174 56811 67958 78864 91556
4th Prize Rs.200/-
0287 1083 3298 5516 6155 6158 7120
7450 9416 9437
5th Prize Rs.100/-
2000 3234 4778 4819 5022 5089 7464
7508 8676 9004
6th Prize Rs.50/-
0007 1809 2916 4387 6056 7393 9187
0078 1823 2984 4611 6200 7458 9189
0138 1844 3085 4615 6327 7546 9202
0196 1969 3488 4753 6366 7575 9227
0466 1970 3553 4868 6416 7577 9381
0571 2008 3560 4921 6481 7600 9586
0746 2078 3782 4952 6572 7677 9685
0940 2133 3822 5087 6686 7897 9883
1048 2310 3837 5115 6771 8080 9993
1117 2363 3855 5186 6873 8294 9996
1352 2398 4147 5349 6949 8444
1392 2537 4157 5421 7054 8614
1439 2556 4194 5517 7152 8625
1539 2802 4282 5783 7160 8670
1687 2886 4383 5842 7175 8906

# జీవో నెంబరు1ని సమర్ధవంతంగా అమలు చేయాలి: సిఎం జగన్

**విజయవాడ,మే4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో జీవో నెంబరు1ని సమర్ధవంతంగా అమలు చేయాలని సిఎం వైఎస్ జగన్ పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేసారు.ఈ జీవోను కట్టుదిట్టంగా అమలు చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని డీజీపీ రాజేంద్రనాధ్‌రెడ్డికి సిఎం జగన్ సూచించారు. పోలీసు శాఖకు సంబంధించి సీఎం జగన్ గురువారం కొన్ని కీలకాదేశాలు ప్రత్యేకంగా ఇచ్చారు.రోడ్లపై మీటింగ్‌లతో మనుషులు చనిపోయే పరిస్థితి ఉండకూడదన్నారు, కొందరు నేతలు తక్కువ మంది జనం తమ కార్యక్రమాలకు వస్తున్నారనే విషయాన్ని మరో విధంగా చూపించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు.వాటిని ఎక్కువ మంది వచ్చినట్లుగా చూపించుకునేందుకు ఇరుకు ప్రదేశాల్లో,రోడ్ల కూడళ్ళలో సమావేశాలు నిర్వహిస్తున్నారని సీఎం వ్యాఖ్యానించారు.గతంలో చంద్రబాబు ఇలాగే పెట్టిన రెండు బహిరంగసభలు అమాయకులు ప్రాణాలు కొల్పోయారన్నారు.లా అండ్ ఆర్డర్ కచ్చితంగా అమలు కావాలన్నారు.జీవో నెంబరు 1ని అమలు చేసే విషయంలో వెనక్కు తగ్గవద్దన్నారు.
ఈ విషయంలో ఎవ్వరైనా చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే కేసులు నమోదు చేయాలన్నారు. ప్రజలకు వాస్తవ పరిస్థితులు వివరించాలన్నారు. ప్రజల ప్రయోజనం కోసమే జీవో నెంబరు 1ను జారీ చేసామన్నారు.ఈ విషయంలో వెనక్కుతగ్గేది లేదని స్పష్టం చేసారు.

# వరి రైతుకు ఉరి వేసుకునే దుస్థితి

రాసులను, మొలకలు వచ్చిన ధాన్యం గింజలను, నేలకొరిగి వర్షంలో తడిసి ముద్దయిన వరి చేలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులను పరామర్శించి వారితో మాట్లాడి పంట నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారిని ఓదార్చారు. ప్రభుత్వ వైఫల్యమే ఈ దుస్థితికి కారణమని విమర్శించారు. వర్షాలు కురిసి పంట నష్టపోయి రైతు నిండా మునిగిపోతే వైఎస్సార్సీ ప్రభుత్వం చోద్యం చూస్తోందని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చోవడం కాదని, ఇక్కడకు వచ్చి నష్టాలను చూసి రైతులతో మాట్లాడవలసిన బాధ్యత లేదా అని చంద్రబాబు ప్రశ్నించారు. ఇటువంటి అసమర్థ, చేతగాని ముఖ్యమంత్రి మనకు అవసరమా..అని ప్రశ్నించారు. ఏప్రిల్ నెల ఆరంభంలోనే గోనె సంచులు సిద్ధం చేసుకుని ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వం అలా చేయలేకపోవడంతో నేటికీ సగం చేలు కూడా కోతలు కాలేదన్నారు. కోతలు ఆలస్యం కావడం,.వర్షాలు రావడంతో రైతు నిండా మునిగిపోయాడని ఆవేదన వ్యక్తం చేసారు. వరి రైతు ఉరి వేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. వాతావరణ శాఖ, వ్యవసాయ శాఖ సమన్వయం చేసుకుని రైతులను అప్రమత్తం చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమయిందని చంద్రబాబు విమర్శించారు. ప్రభుత్వం గోనె సంచులను కూడా సరఫరా చేయలేకపోయిందని, సరఫరా చేసిన వాటిలో కూడా చిల్లులు పడిన గోనె సంచులు ఉన్నాయన్నారు. బాధ్యత లేని ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి అవసరమా అని ప్రశ్నించారు. ఈ జిల్లాలోనే ఉన్న పౌర సరఫరాల మంత్రి చేతకాని మంత్రి, కనీసం తన నియోజకవర్గంలో కూడా ధాన్యం కొనుగోలు చేయలేని చేతగానితనం ఆ మంత్రిది అన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపిలు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు.
ముఖ్యమంత్రి రావాలి.. క్షేత్రస్థాయిలో తిరగాలి...అధికారులకు ఆదేశాలు ఇవ్వాలి....అని డిమాండ్ చేసారు. రైతులకు న్యాయం జరిగేవరకు తెలుగేదేశం పోరాటం ఆగదని హెచ్చరించారు. గోనె సంచులు, రవాణా, తేమ, నూకలు శాతం పేరుతో రైతులను దోచుకుంటున్నారన్నారు. ప్రభుత్వం అసమర్ధతతో కౌలు రైతులు ఆత్మహత్యల్లో మన రాష్ట్రం దేశంలోనే రెండో స్థానంలో ఉందన్నారు. రైతుల కష్టాలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. నిర్దిష్టమైన హామీ ఇవ్వాలని చంద్రబాబు కోరారు. ఈ విపత్తు నుంచి రైతాంగాన్ని ఏ విధంగా కాపాడతారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేసారు. మారుమూల గ్రామం రైతులకు న్యాయం జరిగేంతవరకు తెలుగుదేశం అండగా ఉంటుందన్నారు. ఈ ప్రభుత్వాన్ని ఎన్నుకుని రైతులు మరణ శాసనం రాసుకునే పరిస్థితికి వచ్చారని టిడిపి అధినేత చంద్రబాబు విమర్శించారు. ముఖ్యమంత్రి నిర్దిష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు, ఉండి ఎమ్మెల్యేలు నిమ్మల రామానాయుడు, రామరాజు, మాజీ ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, గన్ని వీరాంజనేయులు, బూరుగుపల్లి శేషారావు, తాడేపల్లిగూడెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి వలవల బాబ్జి, జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజు, తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు పాతూరి రామ్‌ప్రసాద్ చౌదరి, పార్టీ నాయకులు గొర్రెల శ్రీధర్, దాసరి అప్పన్న, కిలపర్తి వెంకట్రావు, నందమూరు గ్రామ సర్పంచ్ శనగన వరలక్ష్మి రాంబాబు ఇంకా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**5-5-2023 శుక్రవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తె భరణి
పూర్ణిమ రా.10-42; స్వాతి రా.09-30
వర్జ్యం రా.03-06 ల 04-42
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. వాహన యోగం. కుటుంబ సౌఖ్యం.

**వృషభం:** గృహ సౌఖ్యం. కుటుంబ పేరు ప్రతిష్ఠలు ఇనుమడిస్తాయి.

**మిథునం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. వాహన యోగం.

**కర్కాటకం:** మానసికంగా చింతిస్తారు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**సింహం:** చోర భయం పొంచి వుంది, అప్రమత్తంగా ఉండండి.

**కన్య:** భోజన సౌఖ్యం. ఆరోగ్యం కుదుట పడుతుంది. చర్చలు ఫలిస్తాయి.

**తుల:** వృత్తి రంగాల్లో వున్నవారికి లాభదాయకం. ఇతరులకు ఖర్చులధికం.

**వృశ్చికం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబ పెద్దలను కలుసుకుంటారు.

**ధనుస్సు:** అనుకోని వార్తలు వింటారు. సామాన్య ధన లాభం.

**మకరం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందు లుంటాయి. విద్యార్థులకు విజయం.

**కుంభం:** స్వల్ప ధన నష్ట సూచనలు న్నాయి. ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**మీనం:** మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఉత్సాహంగా గడుస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఇళ్ల పట్టాల స్కాంపై ఎటువంటి చర్యలు?



రాజీవ్‌నగర్‌లోని ఉద్యోగి ఇంట్లో పరిశీలిస్తున్న సిఐ మల్లికార్జున

## విచారణ సజావుగా సాగుతుందా?
## పోలీసు కేసుతో సరిపెడతారా?
## జిల్లా ఉన్నతాధికారులు స్పందించరేం?

**శ్రీకాళహస్తి,మే 4 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో నిరుపేదలకు చెందా ల్సిన వేల ఇళ్లస్థలాలు కొందరు దళారులు, రాజ కీయ ముసుగు కప్పుకున్న వారి చేతిలో చేరాయి. ఏళ్ల తరబడి ఈ పట్టాల విక్రయ వ్యాపారం సజా వుగా దళారులు కొందరు రెవెన్యూశాఖలోని ఉద్యో గుల సహాయంతో సాగిస్తుంటే నాలుగేళ్లుగా కనబడని అవినీతి, అక్రమాలు ఒక్కొసారిగా బయట పడటానికి కారణా లేమిటని జనం చర్చించుకుంటున్నారు. అయితే ఈ పట్టాల భాగోతంపై జిల్లా ఉన్నతాధికారి పెదవి విప్పకపోవటంపై ప్రజల్లో ఈ కేసు కేవలం 'పోలీసుఫిర్యాదుతో' సరిపెడతారా?అనేది చర్చనీయాంశంగా మారింది. ఒకటా రెండా? 1621 పట్టాలు ఓ ఉద్యోగి ఇంటిలో బయట పడింది. ఆ ఒక్కడే ఈస్కాంకు పాల్పడటం సాధ్యమా?

**అధికారుల సీళ్లు లభ్యం:**

శ్రీకాళహస్తిలో మూడు రోజుల పాటు రెవెన్యూ, పోలీసు, మున్సిపల్ అధికారులను శాసనసభ్యుని ఆదేశాలతో అక్రమ పట్టాల విక్రయాలకు సంబం ధించి విచారణ జరపగా 1621 పట్టాలు దొరికాయి. అయితే వీటితో పాటు ఆతని ఇంటిలో పట్టాలతో పాటు జిల్లా కలెక్టర్,ఆర్‌డిఓ, తహశీల్దార్లు, కమిష నర్ల సీళ్లు గుట్టలు గుట్టలుగా పట్టాలు బయట పడ్డాయి. ఇది ఏమిమిస్టరీ అనేది చర్చనీయాంశంగా మారింది.అయితే గత మూడేళ్లుగా రాజీవ్‌నగర్‌లో అక్రమ వ్యాపారాలు విచ్చల విడిగా మారింది.

ఈ విక్రయాల్లో కొందరు అధికార పార్టీకి చెందిన అనుయా యులు, కొందరు మీడియా వారు కీల కంగా మారారు.ఈ విక్రయాలు తారాస్థాయికి చేరుకొని ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.ఈ తతం గంలో ఒక్క మున్సిపల్ ఉద్యోగియే కాదు. ఆయనకు అండదండలుగా ఉన్న వారెవరో విచారణలో తేలాల్సి ఉంది.

**ఒక్క రాజీవ్‌నగర్ ఏమిటి?**

శ్రీకాళహస్తి సమీపంలోని రాజీవ్‌నగర్‌లో పట్టాల భాగోతం వెలుగు చూసింది. ఇది సుమారు రూ.64కోట్లు కుంభకోణంగా మారింది. అయితే ఒక్క రాజీవ్ నగర్ ఏమిటి? ఆ పరిసరాల్లోని కైలాసగిరి కాలనీ, ఉపాధ్యాయనగర్, టైలర్స్ కాలనీ, నాయిబ్రాహ్మణ కాలనీల్లో గతంలో నిరుపేదలకు ఇచ్చిన పట్టాలపై కూడా కొందరు అధికార పార్టీ అంటూ హంగామా సృష్టిస్తున్నట్లు బాధితులు వాపోతున్నారు.

ఇప్పటికే టైలర్స్‌కాలనీలో కొన్ని ఇంటి స్థలాలను రిజర్వ్ చేసుకున్నట్లు సమాచారం ఇక నాయి బ్రాహ్మణ కాలనీల్లో 1997లో 151మందికి పట్టాలు ఇచ్చారు. ఇక్కడకూడా రిజర్వ్ చేసుకున్నట్లు వాపోతున్నారు. మరి విచారణ ఇక్కడ జరగదా? అని చర్చించుకుంటున్నారు.టైలర్స్ కాలనీలో అధికార పార్టీ ముసుగులో ఓ టైలర్ ఎక్కడ ఖాళీ కనబడితే అక్కడ పాగావేయమని చక్రం తిప్పుతున్నారు. విచ్చల విడిగా అమ్ము కుంటూ కోట్ల ఖర్చుపెట్టి ఇళ్లు నిర్మించుకుంటూ కార్లు కొనుక్కోవటం ఆ వర్గాల్లోనే కుత కుత లాడుతుంది.మరి ఈ అక్రమాలపై విచారణ జరగదా? అని ప్రశ్నిస్తున్నారు. అధికారులకు ఈ అక్రమాలు, ఆక్రమ ణలు కనబడవా?అని ప్రశ్నిస్తున్నారు.

**కొనుగోలు చేసిన వారి గుండెల్లో రైళ్లు:**

శ్రీకాళహస్తికి చెందిన నిరుపేదలు రాజీవ్‌నగర్ పరిసరాల్లోని జగనన్న కాలనీల్లో కారుచౌకగా ఇంటి స్థలాలు దొరుకుతున్నాయని కొందరు నిరుపేదలు కొనుగోళ్లు చేసారు. అయితే అమ్మిన వారికి పట్టాల్లేదు. కొనుగోలు చేసినవారికి ఆధారాల్లేదు. ఓ అగ్రిమెంట్ కాగితాల్లో వ్యాపా్ాలావాదేవిలు సాగించటం దాని ఆధారంగా విఆర్‌ఓను మేనేజ్ చేసి సర్టిఫికేట్ తీసుకొని విద్యుత్‌శాఖకు మామూళ్లు ముట్టజెప్పి ఒక్కొక్క కనెక్షన్‌కు రూ.30వేలు విద్యుత్‌శాఖకు ఇచ్చి విద్యుత్ కనెక్షన్లను తీసుకొన్నారు. పక్కాగృహాలు నిర్మించుకున్నారు.ఈ తతంగంలో నిరుపేదల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.

**విచారణలో తగ్గేది లేదు:**

ఈ పట్టాల భాగోతం గురించి పరిశీలిస్తున్న ఓ ఉన్నతస్థాయి రెవెన్యూ అధికారిని వివరణ కోరగా పట్టాల భాగోతం తన దృష్టికి వచ్చింది. విచారణ చేయమని ఆదేశించామన్నారు. అయితే ఒక్క మున్సిపల్ ఉద్యోగియే కాదు. మరో దళారి కూడా ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని అయితే ఆతని గురించి ఎవరూ రాతమూలకంగా ఫిర్యాదు చేయ లేదని వివరణ ఇచ్చారు.అయితే విచారణలో 'తగ్గేది లేదని' తనఅభిప్రాయంగా చెప్పారు. ఎట్టకేలకు రెవెన్యూ శాఖ చిరుద్యోగిపై పోలీసులకు ఫిర్యాదు చేసారు.

---

Ref: No.C1/388/2017, date: 20 -04-2023

స్పెషల్ కలెక్టర్ ( భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

### ఫారం నెం. VI (ఎ)

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 19, సబ్ రూల్ (1) ననుసరించి)

### ప్రాధమిక ప్రకటన

ఈ దిగువనుదహరించిన షెడ్యూల్ దాఖలు భూములను ఏలూరు జిల్లా చింతలపూడి మండల శెట్టివారిగూడెం గ్రామం నందు ప్రజా ప్రయోజనమునకై అనగా చింతలపూడి ఎత్తిపోతల పధకం కొరకు నిర్మాణము కొరకు భూమి కావలయునని స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013 వ సంవత్సరము, 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారము పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) నిబంధనమనుసరించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఇందుములమూలంగా నోటీసు జారి చేయబడినది.

చింతలపూడి ఎత్తిపోతల పధకంకు సంబంధించి అధ్యయనం చేయబడినది. ఈ భూసేకరణ వలన నిర్వాసితులైన కుటుంబాలు ఏమియు లేవు.

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా వారు పైన పేర్కొనిన చట్టంలో సెక్షన్ -12 క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించి ప్రత్యేక ఉపకలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-2, ఏలూరు వార్కి వారి సిబ్బందికి మరియు పనివారలకు ఆ భూముల భూసేకరణ కై పై సెక్షన్ క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు అధికారము ఇవ్వబడింది.

పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాధమిక ప్రకటన వెలువడిన తేది నుంచి ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం / ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్ -II, ఏలూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం/ కొనుగోలు (క్రయ విక్రయములు ) లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయడమైనది.

పై చట్టంలో సెక్షన్ 15 ననుసరించి భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములు/ఆక్షేపణలు ఉన్న యెడల సంబంధించిన వ్యక్తి /వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం /ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్ -2, ఏలూరు వారి ఎదుట అభ్యర్ధనలు దాఖలు చేసుకొనవచ్చును.

### షెడ్యూలు

మండలం: **చింతలపూడి** — గ్రామం : **శెట్టివారిగూడెం**

| క్రమ సంఖ్య | సర్వే నెం సబ్ డివిజన్ నెం | భూసేకరణకు సేకరించిన విస్తీర్ణం ఎకరాలు | భూ స్వభావం | యజమాని/పట్టదారుని పేరు లేదా అనుభవదారుని పేరు | దిక్కులు వివరములు: ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | భూమి పై ఉన్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 3/1A2 | 0.09 | గయ్యాళు | పెనుపులేటి మధు సూదన రావు | 3/1A2 | 3/1B | 3/2B1B | 3/2A1A | ---- |
| 2 | | | | పెనుపులేటి రామకృష్ణ | | | | | ---- |
| 3 | 3/2A1B | 0.04 | గయ్యాళు | పెనుపులేటి రామకృష్ణారావు | 3/1A2 | 3/1B | 3/2B1B | 3/2A1A | ---- |
| 4 | 3/2A2 | 0.26 | గయ్యాళు | పెనుపులేటి రామకృష్ణ తండ్రి రామదాసు | 3/1B | 10/3A | 3/2B2 | 3/2A1 | ---- |
| 5 | 3/2B2 | 0.26 | గయ్యాళు | పెనుపులేటి నాగేశ్వరమ్మ భర్త సుబ్బారావు (0.24) సవరం రామ్మోహన్ రావు (0.02) | 3/2A2 | 3/3A | 3/3A | 3/2B1 | ---- |
| 6 | 3/1B | 0.50 | గయ్యాళు | పెనుపులేటి మధు సూదనరావు (0.25) పెనుపులేటి రామకృష్ణ రావు (0.25) | R.S.No. 5 | 3/3A | 3/2A2 | 3/1A | ---- |
| 7 | 3/4A2 | 0.13 | గయ్యాళు | కలపాల వెంకన్న, మొలుగుమాటి స్వామి దాసు మొలుగుమాటి సత్యం | 3/10A1 | 3/4B | 3/8A2 | 3/4A1 | సాగుభూమి |
| 8 | 3/4B | 0.17 | గయ్యాళు | కలపాల వెంకన్న (0.08) మొలుగుమాటి స్వామి దాసు (0.045) మొలుగుమాటి సత్యం (0.045) | 3/3A | 3/5,6,7 | 3/8B | 3/4A | ---- |
| 9 | 3/5 | 0.51 | గయ్యాళు | మొలుగుమాటి లక్ష్మయ్య (0.21) కలపాల వెంకన్న (0.30) | 3/3A | R.S.No. 4 | 3/6 | 3/4B | ---- |
| 10 | 3/6 | 0.26 | గయ్యాళు | మొలుగుమాటి మల్లయ్య | 3/5 | R.S.No. 4 | 3/7 | 3/4B | ---- |
| 11 | 3/7 | 0.35 | గయ్యాళు | మొలుగుమాటి సత్యం | 3/6 | R.S.No. 4 | 3/11A | 3/4B,8B | ---- |
| 12 | 3/8A2 | 0.03 | గయ్యాళు | తడికమళ్ళ మల్లయ్య | 3/4A2 | 3/4B | 3/9A2 | 3/8A1 | సాగుభూమి |
| 13 | 3/8B | 0.06 | గయ్యాళు | తడికమళ్ళ మల్లయ్య | 3/4B | 3/7,11A | 3/9B | 3/8A | ---- |
| 14 | 3/9A2 | 0.03 | గయ్యాళు | తడికమళ్ళ మల్లయ్య | 3/8A2 | 3/4B | 3/10A2 | 3/9A1 | సాగుభూమి |
| 15 | 3/9B | 0.08 | గయ్యాళు | తడికమళ్ళ మల్లయ్య | 3/8B | 3/11A | 3/10B | 3/9A | ---- |
| 16 | 3/10A2 | 0.07 | గయ్యాళు | పెనుపులేటి మధుసూదనరావు పెనుపులేటి శ్రీనివాసరావు | 3/9A2 | 3/4B | 3/10A1 | 3/3 | సాగుభూమి |
| 17 | 3/10B | 0.63 | గయ్యాళు | పెనుపులేటి మధుసూదనరావు (0.315) పెనుపులేటి శ్రీనివాసరావు (0.315) | 3/9B | 3/11A, 12A, 13A, 14A | R.S.No. 199 | 3/10A,3 | ---- |
| 18 | 3/11B2 | 0.07 | గయ్యాళు | పెనుపులేటి మధుసూదనరావు | R.S.No .4 | 3/11B1 | 3/12B2 | 3/4B | సాగుభూమి |
| 19 | 3/11A | 0.83 | గయ్యాళు | పెనుపులేటి మధుసూదనరావు | R.S.No - 4 3/7 | 3/11B | 3/12A | 3/8B, 9B,10B | ---- |
| 20 | 3/12B2 | 0.06 | గయ్యాళు | పెనుపులేటి శ్రీనివాసరావు | 3/11B2 | 3/12B1 | 3/13B2 | 3/4B | సాగుభూమి |
| 21 | 3/12A | 0.35 | గయ్యాళు | పెనుపులేటి మధుసూదనరావు 0.175) పెనుపులేటి శ్రీనివాసరావు (0.175) | 3/11A | 3/12B | 3/13A | 3/10B | ---- |
| 22 | 3/13B2 | 0.05 | గయ్యాళు | పెనుపులేటి శ్రీనివాసరావు | 3/12B2 | 3/13B1 | 3/14B2 | 3/4B | సాగుభూమి |
| 23 | 3/13A | 0.23 | గయ్యాళు | పెనుపులేటి శ్రీనివాసరావు | 3/12A | 3/13B | 3/14A | 3/10B | ---- |
| 24 | 3/14B2 | 0.06 | గయ్యాళు | పెనుపులేటి శ్రీనివాసరావు | 3/13B2 | 3/14B1 | R.S.No.199 | 3/4B | సాగుభూమి |
| 25 | 3/14A | 0.28 | గయ్యాళు | పెనుపులేటి శ్రీనివాసరావు | 3/13A | 3/14B | R.S.No.199 | 3/10B | ---- |
| 26 | 3/2B1B | 0.04 | గయ్యాళు | పెనుపులేటి నాగేశ్వరమ్మ భర్త సుబ్బారావు (0.02) సవరం రామ్మోహన్ రావు (0.02) | 3/2A1B | 3/1B | 3/3 | 3/2B1A, 2C | సాగుభూమి |
| 27 | 87/1B1B | 0.19 | గయ్యాళు | ఆది నాగ వేణు బాబు | R.S.No.2 | 87/1B2 | 87/3B1A2 | 87/1B1A | పామాయిల్, డ్రిప్, కొబ్బరి |
| 28 | 87/1B2 | 0.35 | గయ్యాళు | ఆది నాగ వేణు బాబు | R.S.No.2 | 87/3A1, 3B1B | 87/3B1A | 87/1B | ---- |
| 29 | 87/3B1A2 | 0.08 | గయ్యాళు | తోట రామలక్ష్మి | 87/1B1B | 87/1B2 | 87/2A2 | 87/3B1A1 | బోర్, బోర్ షెడ్, పామాయిల్ డ్రిప్ |
| 30 | 87/2A2 | 0.14 | గయ్యాళు | ఆది ఆంజనేయ స్వామి | 87/3B1A2 | 87/1B2 | V.No.19 Venkatapuram | 87/2A1 | పామాయిల్, డ్రిప్, కొబ్బరి, టేకు-1 |
| 31 | 87/2B | 0.53 | గయ్యాళు | ఆది ఆంజనేయ స్వామి | 87/2A | 87/3B1B 3B2A | R.S.No.200 | V.No.19 Venkatapuram | ---- |
| 32 | 87/3A2B | 0.09 | గయ్యాళు | ఆది నాగ వేణు బాబు జరుబాల వినోద్ నాయక్ | R.S.No.1 | 87/3A2A | 87/3B1C2 | 87/1B2 | పామాయిల్, డ్రిప్, టేకు |
| 33 | 87/3A1 | 0.34 | గయ్యాళు | ఆది నాగ వేణు బాబు | R.S.No.1 | 87/3A2 | 87/1B2 | 87/3B1B | ---- |
| 34 | 87/3B1C2 | 0.30 | గయ్యాళు | తోట ఆంజనేయులు తోట రామలక్ష్మి | 87/3A2B | 87/3B1C1 | 87/3B2B2 | 87/1B2 | పామాయిల్, డ్రిప్ |
| 35 | 87/3B2B2 | 0.27 | గయ్యాళు | ఆది శ్రీనివాసరావు | 87/3B1C2 | 87/3B2B1 | R.S.No.200 | 87/1B2 | పామాయిల్ |
| 36 | 87/3B1B | 2.86 | గయ్యాళు | తోట రామలక్ష్మి | 87/3A1 | 87/3B1C | 87/2B, 3B2A | 87/1B2, 3B1A | ---- |
| 37 | 87/3B2A | 1.42 | గయ్యాళు | ఆది శ్రీనివాసరావు | 87/3B1B | 87/3B2B | R.S.No.200 | 87/2B | ---- |
| 38 | 199/2A2B | 0.05 | గయ్యాళు | పెనుపులేటి సంతోషం | 199/2A1 | 199/2E2B, 2E2A, 2A2A | 199/1 | 199/2A1, 1 | సాగుభూమి, కొబ్బరి |
| 39 | 199/2E2B | 0.16 | గయ్యాళు | అడపా లీలావతి | 199/2B3B | 199/2E2A | 199/2A2B | 199/2A1 | సాగుభూమి, కొబ్బరి |
| 40 | 199/2B1 | 0.58 | గయ్యాళు | పెనుపులేటి రామకృష్ణారావు | R.S.No.3 | 199/2B3 | 199/2B2 | 199/2A1 | ---- |
| 41 | 199/2B2 | 0.47 | గయ్యాళు | పెనుపులేటి సంతోషం | 199/2B1 | 199/2B3 | 199/2E1 | 199/2A1 | ---- |
| 42 | 199/2E1 | 0.10 | గయ్యాళు | అడపా లీలావతి | 199/2B2 | 199/2E2 | 199/2A1 | 199/2A1 | ---- |
| 43 | 199/2B3B | 0.26 | గయ్యాళు | పెనుపులేటి రామకృష్ణారావు పెనుపులేటి సంతోషం | R.S.No.3 | 199/2B3A | 199/2E2B | 199/2A1 | సాగుభూమి |
| 44 | 199/2A1 | 0.21 | గయ్యాళు | పెనుపులేటి రామకృష్ణారావు (0.03) పెనుపులేటి సంతోషం (0.06) అడపా లీలావతి (0.12) | R.S.No.3 | 199/2B3B, 2E2B | 199/1 | 199/1 | ---- |
| 45 | 200/2A2B | 0.07 | గయ్యాళు | రావిపాటి వీర వెంకట సత్యనారాయణ | R.S.No. 3 | 199/2B3B, 2E2B | 199/1 | 199/1 | పామాయిల్ |
| 46 | 200/2A2B | 0.27 | గయ్యాళు | ఆది వెంకట రామలక్ష్మి | R.S.No. 3 | 199/2B3B, 2E2B | 199/1 | 199/1 | పామాయిల్ |
| 47 | 200/2A1 | 0.15 | గయ్యాళు | రావిపాటి వీర వెంకట రామారావు | R.S.No. 3 | 199/2B3B, 2E2B | 199/1 | 199/1 | పామాయిల్ |
| 48 | 200/1 | 0.38 | గయ్యాళు | ఆది ఆంజనేయ స్వామి | R.S.No. 87 | 200/2B2A | 200/2A2B | Venkatapuram | ---- |
| 49 | 200/2B1 | 0.64 | గయ్యాళు | ఆది వెంకట రామలక్ష్మి (0.32 | R.S.No. 87 | 200/2B2 | 200/2A2 | 200/2A | పామాయిల్, వేరుశెనగ |
| | | | గయ్యాళు | ఆది శ్రీనివాసరావు (0.32) | | | | | ---- |
| | మొత్తం | 15.34 | | | | | | | |

సం//- సి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

---

# సిట్ దర్యాప్తుతో చంద్రబాబు జైలుకెళ్లడం ఖాయం

## అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



గురువారం అనంతపురంలో గడపగడపకు కార్యక్రమంలో ఓ చిన్నారితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం, మే 4 ప్రభాతవార్త బ్యూరో:** రాజధాని పేరిట అమరావతి ప్రాంతంలో గత టిడిపి హయాంలో జరిగిన ఇన్‌సైడ్ ట్రేడింగ్‌పై సిట్ దర్యాప్తులో వాస్తవాలు అన్ని బయటికి వస్తాయని అందులోభాగస్వామ్యం ఉన్న చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌తోపాటు అవినీతిలో భాగస్వాములుగా ఉన్న పలువురు టిడిపి నేతలు జైలుకు వెళ్లడం ఖాయమని అనంతపురం అర్బన్‌ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా నగరంలోని 15, 16 డివిజన్లలో ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అందు తున్న సంక్షేమపథకాలను ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి వివరించారు. ఆయా డివిజన్ల స్థానిక కార్పోరేటర్లు గూడూరు మల్లికార్జున, హసీనాలతో కలిసి ఆయా కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ల పాలనలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతోంద న్నారు. ఇంకా ఏమైనా సమస్యలుఉంటే తెలుసుకోవడంతో పాటు వాటి పరిష్కా రానికై ప్రతి సచివాలయానికి రూ.20 లక్షలు అందజేస్తున్నారన్నారు. అంతే కాకుండా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలకు అండగా నిలుస్తున్నామని, అందులో భాగంగానే జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో రాష్ట్రంలోనే అనంతపురం అర్బన్ నియోజకవర్గం 6వస్థానంలో నిలిచిందని, పార్టీ శ్రేణులు ప్రజల్లో మమేకం అవుతుండటానికి ఇదే నిదర్శనం అన్నారు. టిడిపి పాలనలో అభివృద్ధి కంటే అవినీతికే అత్యధిక ప్రాధా న్యత ఇచ్చారన్నారు. రాజధాని ప్రాంతంలో జరి గిన ఇన్‌సైడ్ ట్రేడింగ్‌పై తమపార్టీ చేస్తున్నపోరాటం సుప్రీంకోర్టులో అనుకూలంగా తీర్పు రావడం రాజధాని ప్రాంత మని చెప్పుకున్న ప్రాంతంలో అవినీతి బహిర్గతం కాబోతోందన్నారు. రాజధాని పేరిట పెద్ద ఎత్తున భూదోపిడికి పాల్పడ్డారనిసిట్ దర్యాప్తులో అందులో లోపాలన్ని బయటికి వచ్చి చంద్రబాబునాయుడుతోపాటు నారా లోకేష్ ఆ పార్టీలోని పలువురు నేతలు జైలుకి వెళ్లడం తథ్యమని స్పష్టం చేశారు. సుప్రీం కోర్టు నిర్ణయంతో రాజధాని ప్రాంతంలోజరిగిన అవినీతి నిరూ పించే అవకాశం తమ పార్టీకి లభించిందన్నారు. సిట్ దర్యాప్తులో వాస్తవాలు అన్ని బయటికి వస్తాయని ఆయన ధీమా వ్యక్తంచేశారు. ఎవరెన్ని కుట్రలుచేసినా 2024 ఎన్నికల్లో వైఎస్సార్సీ మరోమారు అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోమారు కొనసాగుతారని ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

---

# మచిలీపట్టణం మెడికల్ కాలేజీలో తరగతుల ప్రారంభానికి కేంద్రం అనుమతి

## ఈ విద్యాసంవత్సరం నుంచే కళాశాల ఆరంభం: మాజీమంత్రి పేర్ని నాని

**విజయవాడ, మే4, ప్రభాతవార్త ప్రతినిధి:** మచిలీపట్టణంలో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో తరగతుల ప్రారంభానికి కేంద్రం అన్ని అనుమతులను ఇచ్చింది. 2023-24 విద్యాసంవత్సరంనుంచి ఈ కళాశాల్లో తరగతులు ఆరంభమవుతా యని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) తెలిపారు.ఈ విద్యాసంవత్సరం 150 సీట్లతో ఎంబీబీఎస్ తరగతులు ప్రారంభమవుతాయని నాని వివరించారు.మచిలీపట్టణంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు ప్రతిపాదన 25 ఏళ్లకు పూర్వమే వచ్చింది. అయితే కార్యచరణకు నోచుకోలేదు. ప్రజాసంకల్ప యాత్ర, ఎన్నికల ప్రచార సమయంలో మచిలీపట్టణంలో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి జగన్ ప్రకటించారు. అనుకున్నట్లుగా శరవేగంతో మచిలీపట్టణంలో 67 ఎకరాల విస్తీ ర్ణంలో రూ.550కోట్లతో వైద్యకళాశాల కోసం భవన సముదాయాన్ని నిర్మాణాన్ని పూర్తి చేసారు.బందరు బ్రిటిష్ కాలం నాటి నుంచి రాజకీయ సామాజిక ప్రాధాన్యత కలిగి వుంది.కీలక సముద్ర రవాణా కేంద్రంగా వున్న మచిలీపట్టణం పలు విధాలుగా ప్రసిద్ది చెందింది.ఒక విధంగా తెలుగులో తొలిదిన పత్రికగా గుర్తింపులోకి వచ్చిన కృష్ణా పత్రిక ఇక్కడ నుంచే ప్రచురితమైంది. భౌగోళికంగా సముద్రతీ రంలో కృష్ణాజిల్లాకు శివారుఉండటంతో జిల్లా కేంద్ర మైనప్పటికి అంతగా అభివృద్ధి చెందలేదు.ఒకప్పుడు రోల్డుగోల్డునగలకు ఇప్పుడు వన్‌గ్రామ్‌గోల్డు జ్యూయ లరీకి గుర్తింపు పొందిన మచిలీపట్టణం ఇప్పుడి ప్పుడు విద్యాకేంద్రంగా అభివృద్ధి చెందుతుంది.ఈ నేపథ్యంలో ప్రభుత్వ వైద్యకళాశాల అందుబాటు లోకి వచ్చింది. బందరులో మెడికల్ కాలేజీ ఏర్పా టుకు సహకరించిన సిఎం జగన్‌కు మాజీ మంత్రి, ఎమ్మెల్యే నాని మీడియా ముఖంగా కృతజ్ఞతలు తెలిపారు.

---

# రంగన్నకు తీవ్ర అస్వస్థత

## హైదరాబాదుకు తరలింపు

**పులివెందుల, మే 4, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ప్రధాన సాక్షిగా ఉన్న వాచ్‌మెన్ రంగన్న ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం తరలించారు. రంగన్నకు అస్మా, వయసు పైబడటం, తదితర కారణాలతో అనారోగ్యం పాలయ్యాడు. ఈ మధ్యకాలంలో ఆరోగ్యం క్షీణించడంతో పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి రెండు రోజుల క్రితం తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం తిరుపతి స్విమ్స్‌కు తలరించారు. అక్కడ కూడా ఆరోగ్యంలో ఎలాంటి మార్పులు రాకపోవడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. వివేకానందరెడ్డి హత్య జరిగిన రోజున నిందితులు లోపలికి వచ్చిన విషయంలో రంగన్న ప్రధాన సాక్షిగా ఉన్నాడు.

---

Ref: No.C1/576/2017, date: 26 -04-2023

స్పెషల్ కలెక్టర్ ( భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

### ఫారం నెం. VI (ఎ)

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 19, సబ్ రూల్ (1) ననుసరించి)

### ప్రాధమిక ప్రకటన

ఈ దిగువనుదహరించిన షెడ్యూల్ దాఖలు భూములను ఏలూరు జిల్లా చింతలపూడి మండల తీగలవంచ గ్రామం నందు ప్రజా ప్రయోజనమునకై అనగా చింతలపూడి ఎత్తిపోతల పధకం కొరకు నిర్మాణము కొరకు భూమి కావలయునని స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013 వ సంవత్సరము, 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారము పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) నిబంధనమనుసరించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఇందుములమూలంగా నోటీసు జారి చేయబడినది.

చింతలపూడి ఎత్తిపోతల పధకంకు సంబంధించి అధ్యయనం చేయబడినది. ఈ భూసేకరణ వలన నిర్వాసితులైన కుటుంబాలు ఏమియు లేవు.

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా వారు పైన పేర్కొనిన చట్టంలో సెక్షన్ -12 క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించి ప్రత్యేక ఉపకలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-2, ఏలూరు వార్కి వారి సిబ్బందికి మరియు పనివారలకు ఆ భూముల భూసేకరణ కై పై సెక్షన్ క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు అధికారము ఇవ్వబడింది.

పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాధమిక ప్రకటన వెలువడిన తేది నుంచి ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం / ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్ -II, ఏలూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం/ కొనుగోలు (క్రయ విక్రయములు ) లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయడమైనది.

పై చట్టంలో సెక్షన్ 15 ననుసరించి భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములు/ఆక్షేపణలు ఉన్న యెడల సంబంధించిన వ్యక్తి /వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం /ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్ -2, ఏలూరు వారి ఎదుట అభ్యర్ధనలు దాఖలు చేసుకొనవచ్చును.

### షెడ్యూలు

మండలం: **చింతలపూడి** — గ్రామం : **తీగలవంచ**

| క్రమ సంఖ్య | సర్వే నెం సబ్ డివిజన్ నెం | భూసేకరణకు సేకరించిన విస్తీర్ణం ఎకరాలు | భూ స్వభావం | యజమాని/పట్టదారుని పేరు లేదా అనుభవదారుని పేరు | దిక్కులు వివరములు: ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | భూమి పై ఉన్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 59/2 | 0.02 | గయ్యాలు | పచ్చల తిరుపతయ్య తండ్రి కోటయ్య | 59/1 | 58 | 58 | 19 | పామాయిల్, తాడి -9 |
| 2 | 225/1A | 0.02 | గయ్యాలు | గుజ్జుల రామయ్య | 225/3G1 | 225/3G2 | 225/1B | Village No.21 Yerraguntapalli | మొక్కజొన్న |
| 3 | 225/3A2 | 0.26 | గయ్యాలు | బొలిమెట్ల సావిత్రి భర్త శేషగిరి రావు | 225/3A1 | 225/3A3 | 225/3C | Village No.21 Yerraguntapalli | గడ్డి |
| 4 | 225/3A3 | 0.21 | గయ్యాలు | కాలువ (భూ స్థితి కాలువ) | 225/3A1 | 226 | 225/3C | 225/3a2 | ---- |
| 5 | 225/3G1 | 0.02 | గయ్యాలు | దారి (భూ స్థితి దారి) | 225/3B | 225/3G2 | 225/1A | Village No.21 Yerraguntapalli | ---- |
| 6 | 225/3G2 | 0.45 | గయ్యాలు | దారపత్తుల బాబురావు (0.34) | 225/3C | 226 | 225/3G3 | 225/1A, 3G1 | ఖాళీ స్థలం, షెడ్ |
| 7 | | | గయ్యాలు | గుజ్జుల ఇశ్రాయేల్ తండ్రి రాములు (0.11) | | | | | మొక్కజొన్న |
| 8 | 226/2A2 | 0.20 | గయ్యాలు | దారపత్తుల సీతమ్మ భర్త కుక్రులు | 226/2A1 | 226/3A2 | 226/2B | 225 | ఖాళీ స్థలం |
| 9 | 226/2D1 | 0.10 | గయ్యాలు | గజ్జల ఇశ్రాయేల్ తండ్రి రాములు | 226/2B | 226/3C1 | 226/2D2 | 225 | మొక్కజొన్న, పైప్ లైన్ |
| 10 | | | గయ్యాలు | గజ్జల సుధాకర్ తండ్రి రాములు | | | | | ఖాళీ స్థలం |
| 11 | 226/3A2 | 0.09 | గయ్యాలు | గజ్జల వెంకటేశ్వరరావు తండ్రి రాములు | 226/3A1 | 226/4A2 | 226/2B | 226/2A1 | గడ్డి |
| 12 | 226/3C1 | 0.10 | గయ్యాలు | గజ్జల ఇశ్రాయేల్ తండ్రి రాములు | 226/2B | 226/4C1 | 226/3C2 | 226/2D1 | మొక్కజొన్న |
| 13 | 226/4A2 | 0.09 | గయ్యాలు | సాయిల సత్యనారాయణ | 226/4A1 | 228 | 226/2B | 226/3A2 | గడ్డి |
| 14 | 226/4C1 | 0.11 | గయ్యాలు | సాయిల సత్యనారాయణ | 226/2B | 227 | 226/4C2 | 226/3C1 | ఖాళీ స్థలం |
| 15 | 227/1B1 | 0.38 | గయ్యాలు | సాయిల నారాయణ రావు తండ్రి సత్యనారాయణ | 227/1A | 227/2B, 21 | 227/1B2 | 226 | ఖాళీ స్థలం |
| 16 | 227/2B | 0.06 | గయ్యాలు | దావులూరి ప్రభాకర రావు తండ్రి వీర భద్రయ్య | 227/2A | 227/2C | 21 | 227/1B1 | ఖాళీ స్థలం |
| 17 | 228/4A1B | 0.30 | AWD | సాయిల నారాయణ రావు తండ్రి సాయిల సత్యనారాయణ | 228/4A1A | 228/4B1 | 228/4A2 | 226 | మొక్కజొన్న |
| 18 | 228/4B1 | 0.11 | గయ్యాలు | సాయిల నారాయణ రావు తండ్రి సాయిల సత్యనారాయణ | 228/4A1B | 228/1 | 228/4A2 | 228/4A1B | మొక్కజొన్న |
| 19 | 235/3A2 | 0.14 | గయ్యాలు | షేక్ కరిముల్లా తండ్రి అబ్దుల్ వాహిద్ | 235/3A1 | 236 | 235/3B | 233 | వేరుశెనగ |
| 20 | 235/4B1 | 0.08 | గయ్యాలు | షేక్ కరిముల్లా తండ్రి అబ్దుల్ వాహిద్ | 235/3B | 19, 20 | 235/4B2 | 235/5B1 | వేరుశెనగ |
| 21 | 235/5B1 | 0.07 | గయ్యాలు | షేక్ కరిముల్లా తండ్రి అబ్దుల్ వాహిద్ | 235/3B | 235/4B1 | 235/5B2 | 235/6B1 | వేరుశెనగ |
| 22 | 235/6B1 | 0.14 | గయ్యాలు | షేక్ కరిముల్లా తండ్రి అబ్దుల్ వహిద్ | 235/3B | 2355B1 | 235/6B2, 21 | 227, 233 | వేరుశెనగ |
| 23 | 236/2A2 | 0.46 | గయ్యాలు | షేక్ కరిముల్లా తండ్రి అబ్దుల్ వహిద్ (0.24) | 236/2A | 236/4A2 | 236/2B | 235 | వేరుశెనగ, బోరు |
| 24 | | | గయ్యాలు | షేక్ కరిముల్లా బాజి తండ్రి అమీర్ అహ్మద్ | | | | | వేరుశెనగ, బోరు |
| 25 | 236/4A2 | 0.14 | గయ్యాలు | పచ్చల సాంబ శివరావు తండ్రి తిరుపతయ్య | 236/4A1 | 236/6 | 236/2B | 236/2A2 | పామాయిల్, టేకు, తాడి-1, మామిడి -1, జీడి -2 |
| 26 | 240/3A2 | 0.06 | గయ్యాలు | కానూరి కృష్ణారావు | 240/3A1 | 246 | 240/3B, 3C | 248 | ---- |
| 27 | 241/4A2 | 0.26 | గయ్యాలు | దేవరపల్లి గోపాలరాజు తండ్రి సీతయ్య | 241/4A1 | 243 | 241/4B | 245 | జామాయిల్ తోట, కొబ్బరి |
| 28 | 242/2A2 | 0.11 | గయ్యాలు | గుండా బేబి | 242/2A1 | 242/7A2 | 242/2B, 5A | 241 | జామాయిల్ తోట, కొబ్బరి |
| 29 | 242/3A2 | 0.06 | గయ్యాలు | కత్తే మహాలక్ష్మి | 242/3A1 | Village No.73 Narsapuram | 242/2B | 242/8B | ఖాళీ స్థలం |
| 30 | 242/3C1 | 0.16 | గయ్యాలు | యతిరాజు పోతమ్మ భర్త సత్యనారాయణ | 242/2B | 242/4A | 242/3C2 | 242/11B, 12B1 | ఖాళీ స్థలం |
| 31 | 242/4A | 0.01 | గయ్యాలు | యతిరాజు పోతమ్మ భర్త సత్యనారాయణ | 242/2B | Village No.73 Narsapuram | 242/4B | 242/3C1 | ఖాళీ స్థలం |
| 32 | 242/8B | 0.07 | గయ్యాలు | యతి మహాలక్ష్మి భర్త వీరేసు | 242/8A | 242/3A2 | 242/2B | 242/9A2 | ఖాళీ స్థలం |
| 33 | 242/5A | 0.02 | గయ్యాలు | బత్తిన దుర్గమ్మ | 242/2A2 | 242/2B | 242/2B | 241 | ఖాళీ స్థలం |
| 34 | 242/6B | 0.05 | గయ్యాలు | బొక్క వెంకటేశ్వరమ్మ | 242/2B | 242/12B1 | 244 | 244 | ఖాళీ స్థలం |
| 35 | 242/7A2 | 0.11 | గయ్యాలు | నల్లూరి పద్మ | 242/7A1 | 242/9A2 | 242/2A2 | 242/2A2 | జామాయిల్ తోట |
| 36 | 242/9A2 | 0.13 | గయ్యాలు | కోప లక్ష్మి | 242/9A1 | 242/8B | 242/2B | 242/7A2 | ఖాళీ స్థలం |
| 37 | 242/11B | 0.01 | గయ్యాలు | కోరు మాలక్ష్మయ్య | 242/2B | 242/3C1 | 242/12B | 242/2B | ఖాళీ స్థలం |
| 38 | 242/12B1 | 0.35 | గయ్యాలు | యతిరాజు రామలక్ష్మి భర్త బ్రహ్మయ్య | 242/2B, 11B | 242/3C1 | 242/12B2 | 242/6B | ఖాళీ స్థలం |
| 39 | 244/1B1 | 0.17 | గయ్యాలు | కుక్కపల్లి దమయంతమ్మ భర్త వీర రాఘవులు | 244/1A | 242 | 244/1B2 | 245 | మొక్కజొన్న |
| 40 | 245/1A2 | 0.01 | గయ్యాలు | యతిరాజు నాగులు తండ్రి బ్రహ్మయ్య | 245/1A1 | 245/3A2 | 245/1B | 245/1A1 | వేరుశెనగ |
| 41 | 245/3A2 | 0.03 | గయ్యాలు | యతిరాజు సుంకరియ్యతండ్రి బ్రహ్మయ్య | 245/3A1 | 241 | 245/1B | 245/1A2 | ఖాళీ స్థలం |
| 42 | 245/4B1 | 0.15 | గయ్యాలు | యతిరాజు సీతయ్య, వెంకటేశ్వరావు తండ్రి రాములు | 245/1B | 244 | 245/4B2 | 245/5B1 | ఖాళీ స్థలం |
| 43 | 245/5B1 | 0.04 | గయ్యాలు | బొంతు లక్ష్మి భర్త గుమ్మపల్లి | 245/1B | 245/4B1 | 245/5B2 | 246 | నిమ్మ |
| 44 | 246/1A2 | 0.01 | గయ్యాలు | చెలికాని రమాదేవి తండ్రి సత్యనారాయణ | 246/1A1 | 246/1B | 246/1B | 240 | మొక్కజొన్న |
| 45 | 246/1C1 | 0.03 | గయ్యాలు | చెలికాని రమాదేవి తండ్రి సత్యనారాయణ | 246/1B | 246/2B | 246/1C2 | 247 | మొక్కజొన్న |
| 46 | 247/1B1 | 0.06 | గయ్యాలు | యతిరాజు వీరేసు తండ్రి బ్రహ్మయ్య | 247/1A | 247/2B1 | 247/1B2 | 248 | మొక్కజొన్న |
| 47 | 247/2B1 | 0.01 | గయ్యాలు | యతిరాజు వీరేసు తండ్రి బ్రహ్మయ్య | 247/1A | 246 | 247/2B2 | 247/1B1 | ఖాళీ స్థలం |
| 48 | 248/1A2 | 0.03 | గయ్యాలు | కానూరి కృష్ణారావు | 248/1A2 | 240 | 248/1B | 249 | పామాయిల్, వేరుశెనగ |
| 49 | 248/2E1 | 0.13 | గయ్యాలు | అల్లం మంగమ్మ భర్త ధర్మయ్య | 248/1B | 247 | 248/2E2 | 249 | మొక్కజొన్న |
| 50 | | | గయ్యాలు | అల్లం వరలక్ష్మి భర్త జోగయ్య | | | | | జీడి |
| 51 | 249/2A2 | 0.10 | గయ్యాలు | గోకారపు వెంకటేశ్వర రావు తండ్రి లక్ష్మయ్య | 249/2A1 | 248 | 249/2B | 249/1 | జీడి |
| 52 | 249/2D1 | 0.15 | గయ్యాలు | గోకారపు నాగేశ్వరరావు తండ్రి రామయ్య | 249/2B | 248 | 249/2D2 | 249/1 | జీడి |
| | | మొత్తం | | 5.87 | | | | | |

సం//- సి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

వార్త


రాజకీయాలు సాధువుల కోసం,
సన్యాసుల కోసం కాదు.

–లోకమాన్య బాలగంగాధర్ తిలక్

# 'చూసే' వారే కానీ చేసేవారేరి?


అవసరానికి రాని చుట్టాన్నే కాదు దేవుడిని సైతం వదిలివేయలేమని సుమతీ శతకకారుడు అన్నారు. ఎంతో అనుభవంతో చెప్పిన మాటలివి. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాల్సిన బాధ్యత గుర్తు చేసేందుకే సుమతీ శతక కారుడు ఈ వ్యాఖ్యలు చేశారు. కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవాల్సిన గురుతర బాధ్యత ప్రజానాయకుల అందరిపై ఉంది. హోదా అనేది సౌకర్యాలు అనుభవించడానికే కాదు, అంతకుమించిన బాధ్యత ఉంటుంది. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో ప్రకృతి సృష్టిస్తున్న బీభత్సంతో సర్వం కోల్పోయి సహాయం కోసం ఎదురుచూస్తున్న బాధితులను ఆదుకోవడంలో ప్రజాప్రతినిధులు మాటలు తప్ప చేతలు అంతగా చూపడంలేదని విమర్శలు వెల్లుబుకుతున్నాయి. గత రెండు,మూడు వారాలుగా కురుస్తున్న అకాల వర్షాలతో చేతికి అందాల్సిన పంట నీటిపాలైంది. ఒకటి, రెండు కాదు, వందలు, వేలుకాదు తెలంగాణలోని దాదాపు పది లక్షల ఎకరాలు నీటమునిగినట్లు ప్రాథమిక అంచనాను బట్టితెలుస్తున్నది. అటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా పరిస్థితి ఇందుకు భిన్నంగాలేదు. పెట్టుబడి అంతాపెట్టి చేయాల్సిన కష్టమంతా చేసిన తర్వాత ఇక పంటలు నూర్పిడిచేసి మార్కెట్‌కు తీసుకువెళ్లి అమ్ముకుందామనుకున్న దశలో ఈ అకాల వర్షాలతో నీటిపాలయ్యాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు కళ్లముందే నీటిలో కొట్టుకుపోతుంటే ఆ అన్నదాతలు పడిన, పడు తున్న వేదన వర్ణించలేం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు పదివేల రూపాయలు ఆర్థికసహాయం ప్రకటించింది. ఈ నెలపన్నెండో తేదినుండి పంపిణీ చేయబోతున్నారు. అయితే నష్టపోయిన రైతుల గుర్తింపులో కొందరు అధికారులు సమగ్రంగా వివరాలు సేకరించలేక పోతు న్నారనే విమర్శలు వెల్లుబు కుతున్నాయి. ముప్పైశాతం నష్టపోతే ఎలాంటి పరిహారం ఉండదని కొన్నిప్రాంతాల్లో చెప్తున్నట్లు సమాచారం. మరి కొన్ని ప్రాంతాల్లో రాజకీయ ఒత్తిడిలకు లోబడి నిర్ణయాలు తీసుకుంటుండడంతో అర్హులైన కొందరు రైతులు నష్టం జరుగుతున్నదని ఆరో పణలు వస్తున్నాయి. ఇక కౌలు రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది. చాలామంది కౌలురైతులు రికార్డుల్లో నమోదు చేసుకోలేదు. భూయజ మానులు అందుకు అంగీకరించకపోవడంతో నోటిమాట పైనే కౌలుకు తీసు కొని సాగుచేసుకున్నారు. రికార్డుల్లో లేకపోతే తాము ఏమీచేయలేమని కొందరు అధికారులు స్పష్టం చేస్తున్నా రు. దీంతో వారిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఇక కేంద్ర పెద్దలు వ్యవహరిస్తున్న తీరు తీవ్ర విమర్శలకు గురిచేస్తున్నాయి. ఇంత పెద్దఎత్తున నష్టం జరిగి రైతులు అష్టకష్టాలుపడుతుంటే కనీసం ఆకాశ మార్గంలోనైనా వచ్చి హెలికాప్టర్‌లో నుంచి తొంగిచూసే సమయం, తీరిక కూడా లేకపోవడంపై తీవ్రవిమర్శలు వస్తున్నాయి. కష్టాల కడలిలో ఉన్న వారిని ఆదుకునేందుకు కేంద్రం ఇప్పటి వరకు ఎలాంటి తాత్కాలిక సహాయం కూడా ప్రకటించక పోవడం దురదృష్టకరం. గతంలో ఎన్నో సార్లు ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు బాధితులను ఆదుకునేందుకు తాత్కాలిక సహాయం ప్రకటించిన సందర్భాలు ఎన్నోఉన్నాయి. ఈసారి ఆ కోణంలో ఆలో చించి, చేయూతనందించకపోడం దురదృష్టకరం. ఇక ఇలాంటి విపత్తులు సంభవించినప్పుడు ఆయా జిల్లా కలెక్టర్లు ఎంతో చొరవ తీసుకొని పరిస్థితులను పరిశీలించి అన్నార్తులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టేవారు. అవ సరం అనుకుంటే అక్కడక్కడే కొన్ని నిధులు మంజూరు చేసి ఆదుకునే ప్రయత్నం చేసేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అన్నింటికి పై అధికారుల ఆదేశం కోసం ఎదురుచూస్తున్నారు. ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేకపో తున్నారు. దీంతో కొన్నిప్రాంతాల్లో పరిస్థితి విషమిస్తున్నది. ప్రజాప్రతినిధులెందరో పరామర్శల పేరుతో బాధితులను ఓదార్పులతో వాచావాత్సల్యం చూపిస్తున్నారు. దీనికితోడు స్వచ్ఛంద సంస్థలను సమాయత్తపరిచి కార్యోన్ముఖులను చేసి రంగంలోకి దించడంలో కూడా అధికా రులు ఆశించిన మేరకు పనిచేయడంలేదనే చెప్పొచ్చు. మరో రెండు,మూడు రోజులు ఈవర్షాలు కొనసాగడంతోపాటు బంగాళాఖాతం లో ఏర్పడిన వాయుగుండం తుఫాన్‌గా మారి విరుచు కుపడే అవకాశాలున్నట్లు వాతావరణ పరిశోధనా కేంద్రాలు ఇప్పటికే హెచ్చరిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో భారీ, అతి భారీవర్షాలు కురిసే సూచనలున్నాయని వాతావరణ శాస్త్రజ్ఞులు సూచిస్తున్నారు. ఈ వార్తలు బాధితులను మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇప్పటికే నీళ్లల్లో నాని నామ మాత్రంగా నిలిచి ఉన్నఇళ్లు ఈ తుఫాన్‌దాటికి తట్టుకోగలు గుతాయా అనేది అనుమానంగా ఉంది. ఇక రోజువారీ కూలీల పరిస్థితి చిన్నాచితక వ్యాపారుల పరి స్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. ఇలాంటి పరిస్థితు ల్లో వారికి కావాల్సింది తక్షణ సహాయం. రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాల్సిన సమయమిది. ముందుగా ధాన్యం కొనుగోలును యుద్ధప్రాతిపదికపై పూర్తి చేయాలి. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించ డం ఆహ్వానించదగిన పరిణామం. రబీ సీజన్ ఈ నెలతో ముగుస్తుంది. మళ్లీ ఖరీఫ్‌కు సమాయత్తం కావాల్సిన తరుణమిది. ఈ దశలో వారికి సాగుకు పెట్టుబడి అవసరం. అందుకు ప్రభుత్వం నడుం కట్టాలి. నష్టపోయిన రైతులకు కొంతమేరకైనా రుణాలు మాఫీతోపాటు రీషెడ్యూల్ చేయాలి. కొత్త రుణాలు మంజూరు చేయించాలి. ఇలా ఎన్నో సమస్యలు వారిని వేధిస్తున్నాయి. దీన్ని రాజకీయంగా వాడుకునేందుకు కొందరు నాయకులు, పార్టీలు ఉండనే ఉన్నారు. ముఖ్యంగా కేంద్రప్రభుత్వం చొరవచూపాలి. మీనమేషాలు లెక్కపెట్టకుండా పరామర్శలతో ముగించకుండా ఆపదలో ఉన్న అన్నదాతలకు చేయూతనిచ్చేందుకు ముందుకు రావాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా అక్కరకు రాని చుట్టం... ప్రజలకు గుర్తురాక తప్పదు.

తాను చెప్పిన మాటలపై
రాజకీయవేత్తకు నమ్మకం ఉండదు
కాబట్టి ఇతరులు వాటిని నమ్మితే
అతను ఆశ్చర్యపోతాడు.



చార్లెస్ డిగాల్

రచయిత మేధావిలా ఆలోచించాలి
కానీ, సగటు మనిషికి
అర్థమయ్యేంత సులువుగా రాయాలి.



అరిస్టాటిల్

## ప్రజావాక్కు



### అమరావతికి కూడా శంకుస్థాపన!

నాలుగు సంవత్సరాలుగా చేష్టలుడిగి, ఇప్పుడు గత ప్రభుత్వంలోఅన్ని ఏర్పాట్లుచేసుకున్నా, శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మరల శంఖుస్థాపన చేయడం, పత్రికల్లో భారీ ప్రకటనలు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉంది. పనిలోపనిగా అమరావతికి కూడా ఒ శంఖుస్థాపన రాయివేస్తే ప్రజలకు రాజధాని లేదన్న ఆందోళన తొలగిపోతుంది. ఎన్నికల్లో గెలిపిస్తే బ్రహ్మాండమైన రాజధాని నిర్మిస్తామని నమ్మబలకవచ్చు. అక్కడ సొంతంగా ఇల్లు కలిగి ఉండడం, నాలుగేళ్లగా అక్కడి నుంచే మచ్చలేని పాలన ఇచ్చి నందున ధైర్యంగా ముందుకు వెళ్లవచ్చు. కాపురాలు ఎక్కడ పెట్టుకున్నా ప్రజలకు పట్టింపు లేదు.

–ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### ముంచుకొస్తున్న నీటి ఎద్దడి!

అధికవర్షాలు, అకాల వర్షాలు, వరదలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఇప్పుడు తాగునీటి సమస్య చాలా జటిలంగా మారింది. కోస్తా జిల్లాల్లో నగరాల నుండి వస్తున్న మురుగు నీరు అంతా కాలువల ద్వారా గ్రామాల్లో చెరువులకు చేరడం, అదే నీటిని సరిగాశుద్ధి చేయకుండా గ్రామీణులకు సరఫరా చేస్తున్నారు. ఇప్పటికే గ్రామాల్లో కామెర్లు, ఇతర వ్యాధులతో ప్రజలు అల్లాడిపోతున్నారు. సముద్ర తీరప్రాంతంలోని వారి పరిస్థితి మరింత దయనీయంగా మారింది. అలాగే మెట్ట ప్రాంతాలలోని గ్రామాలకు కూడా నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. ట్యాంకర్లతో సరఫరా అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. పాలకులు గ్రామాల్లో రక్షిత మంచినీటి సరఫరాకు ప్రాధాన్యం ఇవ్వాలి. అలాగే తాగు నీటిజలాశయాలను, ట్యాంకులను తరచూ శుద్ధి చేయాలి. ఆధునికసాంకేతిక పరిజ్ఞానంతో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలి.

–గరిమెళ్ల రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### న్యాయస్థానాల తీర్పులు గౌరవించాలి

రాష్ట్రంలోఅమరావతి రాజధాని గ్రామాల్లో కోర్టుతీర్పులకు విరుద్ధంగా సి.ఆర్.డి.ఎ అధికారులు ఇళ్ల స్థలాల పనులను ప్రారంభించడం సబబుకాదు. ఈఅధికారులు న్యాయస్థానాల తీర్పులు గౌరవించకపోతే కోర్టుమెట్లు ఎక్కాల్సి ఉంటుందని గ్రహించాలి. ఈ విపత్కర పరిస్థితుల్లో రైతులను మరింత క్షోభకు గురిచేయడం పాలకుల రాక్షస సంస్కృతికి అద్దంపడుతున్నది. ఈ పోకడలుప్రజాస్వామ్యవ్యవస్థకుమంచిదికాదు. న్యాయ స్థానాల తీర్పులుఉల్లంఘిస్తే తగినమూల్యంచెల్లించుకోవాల్సి ఉంటుంది.

–కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### టెట్ ఉత్తీర్ణులు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వరుసగా ఉద్యోగ నియామక నోటిఫికేషన్లు ఇస్తుండటంతో ఉపాధ్యాయ అర్హత పరీక్షలో ఉత్తీర్ణులైనవారు గంపెడాశలు పెట్టుకున్నారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని ఖాళీల భర్తీకి టీచర్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ కూడావెలువడుతుందని భావించారు. నోటిఫికేషన్ వెలువడే సూచనలులేకపోవడంతో వారంతా నిరాశానిస్పృహల్లో కొట్టుమిట్టాడుతున్నారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం2016 నుంచి ఇప్పటివరకు మూడుఉపాధ్యాయ అర్హతపరీక్షలు నిర్వహించింది. 2016, 2017ల్లో నిర్వహించిన టెట్‌లలో రెండు లక్షల మందికిపైగా ఉత్తీర్ణులయ్యారు. 2022 జూన్‌లో నిర్వహించిన టెట్‌లోమరో రెండులక్షల మందికిపైగా ఉత్తీర్ణులయ్యారు. మూడుపరీక్షల్లో నాలుగు లక్షల మందికి పైగా అర్హత సాధించినా ఇప్పటివరకు ప్రయోజనం లేకుండాపోయింది. ఏడేళ్లుగా టీఆర్టీ నోటిఫికేషన్ కొరకు ఎదురుచూస్తూనే ఉన్నారు. వెంటనే నియామక నోటిఫికేషన్ ఇవ్వాలి.

–పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

### బస్సుల సమాచారం

టిఎస్ఆర్టీసీ ప్రయాణికుల సౌకర్యం బస్సుల రాకపోకల వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకునే విధంగా ట్రోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేయాలి. ఏ బస్సు ప్పుడు వస్తుంది, ఎన్ని గంటలకు వస్తుంది, బస్సు ప్రస్తుత లోకేషన్ వంటి సమాచారం ప్రయాణికులకు అందుబాటులో ఉండాలి. బస్సుల నంబర్లు టిఎస్ఆర్‌టిసియాప్ ద్వారా లోకేషన్ తెలుసుకునే విధంగా ఉండాలి. రైళ్ల సమాచారం ఏ రైలు ఎప్పుడు వస్తుందో తెలుసుకునే విధంగా అదేతరహాలో ప్రయాణికులకు బస్సుల సమయపాలన వివరాలు తెలుసుకునే విధంగా ప్రభుత్వం కృషి చేయాలి.

–ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### పెరుగుతున్న నేరాలు

నేరాలు, హత్యలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. తమకి, తమ కుటుంబానికి అన్యాయంచేశారనే కారణంవల్ల, ప్రేమవ్యవహారాలవల్ల హత్యలు చేసి జైళ్లలో మగ్గిపోతున్నారు. కొన్ని కేసుల్లో అక్రమ సంబంధాల వల్ల కూడా హత్యలు చేస్తున్నారు. ప్రస్తుత కాలంలోటెక్నాలజీ బాగా అభివృద్ధిచెందింది. తమను పోలీసులు పట్టుకోరనే భావనతో హత్యలు చేస్తూ ఉండవచ్చు. కానీ సెల్ ఫోన్ లోకేషన్, సిసికెమెరాల సహాయంతో పోలీసులు సులభంగా పట్టుకుంటారనే విషయాన్ని గుర్తించి హత్య అనే ఆలోచన రాకుండా బతకడం మంచిది.

–ఎస్.కె. యాకుబ్‌పాషా, ఖమ్మం

# నిరుద్యోగితపై అన్ని ప్రభుత్వాలది అదే వైఖరి!

**ప్రభుత్వ ప్రాధాన్యతాక్రమంలో ఉపాధి ఉద్యోగాల కల్పన ప్రధానమైన అంశంగా,అజెండగా మారనంతకాలం నిరుద్యోగానికి పరిష్కారం దొరకదు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్ రిపోర్టు ప్రకారం రాబోయే ఐదేళ్లలో 1.4 ఉద్యోగాలకు కోతపడే అవకాశం ఉందని చెబుతున్న నేపథ్యంలో ఆర్థిక మాంద్యం పరిస్థితులు ఏర్పడే ఛాయలు కనిపిస్తున్న సందర్భంలో ఉపాధికల్పన ప్రభుత్వాలకు కత్తిమీద సాము లాంటిదే. కానీ జాబ్‌లెస్ గ్రోత్ ఈజ్ జాయ్ లెస్ గ్రోత్. కాబట్టి ఉపాధి కల్పన విషయంలో ప్రభుత్వాలు మరింత పటిష్టమైన ప్రణాళికతో ముందుకు రావలసిన అవసరం ఉంది.**



డాక్టర్ తిరునహరి శేషు

అన్ని సమస్యలకు మూలం ఆర్థిక సమస్యలే అని మార్క్స్ భావించాడు. అయితే ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలకు ఎదురవుతున్న అత్యంత ప్రధానమైన తీవ్రమైన ఆర్థిక సమస్యలలో నిరుద్యోగులకు ఉపాధి కల్పన ఒకటి. 17వ శతాబ్దానికి ముందు ఆర్థిక వ్యవస్థలో సంపూర్ణ ఉద్యోగిత ఉంటుందని ఆర్థికవేత్తలు భావించారు. కానీ 1929లో అమెరికాలో వచ్చిన ఆర్థిక మాంద్యం తర్వాత నిరుద్యోగం అనేది దేశాలకు ఒక కొరకరాన్ని కొయ్యగా మారిందనే చెప్పాలి. ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాలకి నిరుద్యోగం ఒక సమస్య కానీ ఆ సమస్య తీవ్రతలో మాత్రమే తేడాలున్నాయి. కరోనా లాంటి విపత్కర పరిస్థితిలో దేశంలో ఎనిమిది శాతంకంటే ఎక్కువ నిరుద్యోగితారేటు నమోదు అయితే కరోనా తరువాత ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటున్నా నిరుద్యోగిత రేటు ఏడు శాతంకంటే ఎక్కువగానే ఉంటుందని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ లాంటి సంస్థలు అభిప్రాయపడుతున్నాయి. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఉపాధి రహిత వృద్ధి (జాబ్‌లెస్ గ్రోత్) కొనసాగడం జనాభా అధిక రేటులో పెరగడం ప్రభుత్వాలు రూపొందించిన ఉపాధికల్పన విధానాలు,స్వయం ఉపాధి కోసం రూపొందించిన ప్రత్యేక కార్యక్రమాలు పథకాలు సత్ఫలితాలు ఇవ్వకపోవడమే నిరుద్యోగానికి ప్రధాన కారణాలు అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. భారతదేశంలో సరళీకరణ ఆర్థిక విధానాలు ప్రారంభమైన తరువాత ప్రైవేట్ రంగం మూలధన సాంద్రత పద్ధతులను ఉపయోగించడం వలన ఆశించి స్థాయిలో ఉపాధి ఉద్యోగఅవకాశాలను విస్తృతపరచలేకపోయింది. మరొకవైపు ప్రభుత్వరంగం కుచించుకుపోవడం ప్రభుత్వరంగంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకపోవడం వలన గత 45 సంవత్సరాలలో ఎన్నడూ లేనంత స్థాయికి నిరుద్యోగిత పెరిగిపోయిందని నేషనల్ స్టాటిస్టికల్ ఆర్గనైజేషన్ అభిప్రాయపడింది. ప్రపంచ వ్యాప్తంగా ఎదురవుతున్న మాంద్యపరిస్థితుల వలన వేలాది మంది ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కోల్పోతుంటే ప్రభుత్వరంగంలో ఏర్పడుతున్న ఖాళీలను ప్రభుత్వాలు భర్తీ చేయకపోవడం వలన దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రమవుతున్నది. కేంద్ర ప్రభుత్వ శాఖలలో 2021నాటికి దరిదాపు 9.79 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని లోక్‌సభ సమావేశాలలో ప్రభుత్వమే ప్రకటించింది. అలాగే 2024 నాటికి కేంద్ర ప్రభుత్వశాఖలలో దరిదాపు 15 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలుఏర్పడతాయి అనేది ఒక అంచనా. అలాగే వివిధ రాష్ట్రాలలో కూడా లక్షలాది ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాల భర్తీని ఆర్థిక భారంగా భావించి భర్తీ చేయడం లేదనేది వాస్తవం. ఒక తెలంగాణ రాష్ట్రంలోనే క్యాడర్ స్ట్రెంత్ ప్రకారంగా ఒక లక్ష 95వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని బిశ్వాల్ కమిటీ చెబుతుంటే ప్రభుత్వం మాత్రం వాటిలో సగం ఉద్యోగాలభర్తీకిమాత్రమే ముందుకు వచ్చింది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఉద్యోగ ఉపాధి కల్పన విధానాల వలన దేశంలో 7.4 శాతం నిరుద్యోగితా రేటు నమోదయిందని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ తన 2023 రిపోర్టులో ప్రకటించింది. జాతీయ సగటు కంటే 12 రాష్ట్రాలలో నిరుద్యోగితా రేటు ఎక్కువ. అలాగే హర్యానా, రాజస్థాన్, బీహార్, ఢిల్లీ, జార్ఖండ్



రాష్ట్రాలలో నిరుద్యోగిత రేటు 20 శాతం కంటే ఎక్కువగా ఉంది అని సిఎంఐ ఈ నివేదిక స్పష్టం చేస్తుంది. దేశంలో ఏ ఎన్నికలు జరిగినా నిరుద్యోగ ఉపాధి కల్పన, ఉద్యోగాల భర్తీ ప్రధాన అజెండాగా నిలుస్తుంది. అంటే దేశంలో రాష్ట్రాలలో నిరుద్యోగ సమస్య ఏస్థాయిలో ఉందో అర్థమవుతుంది. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామనే కేంద్రప్రభుత్వ హామీతోపాటు రాష్ట్రాలు కూడా లక్షలాది ఉద్యోగాలు కల్పిస్తామనే హామీలు ఎన్నికల వాగ్దానాలుగా మిగిలిపోవడం ప్రభుత్వాలు ఆ విధంగా ఉద్యోగాల కల్పనకి ప్రణాళికలు, విధానాలు సిద్ధం చేయకపోవడంతో దేశంలో నిరుద్యోగం ఒక పెద్ద సమస్యగా మారిపోయింది. భారతదేశంలోని రాజకీయ పార్టీలు నిరుద్యోగాన్ని ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఒక రాజకీయ అస్త్రంగా మలుచుకొని రాజకీయాలు చేస్తున్నాయి. రోజ్‌గార్ మేళాలు కొలువుల జాతరలు నిరుద్యోగ సమస్యకి పరిష్కారం చూపించలేవు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకుముందు 80వేల ప్రభుత్వఉద్యోగాలను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో నిర్వహించిన పోటీ పరీక్షలలో అవినీతి పేపర్ల లీకేజీ వలన నిరుద్యోగులకు ప్రభుత్వంపై అపనమ్మకం ఏర్పడటమే కాకుండా లక్షలాది మంది నిరుద్యోగులు నిరాశకు గురైనారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైతే బిజెపి, కాంగ్రెస్ పార్టీలు దాన్ని రాజకీయ అవకాశంగా మలుచుకుంటున్నాయి. కానీ బిజెపి అధికారంలో ఉన్న హర్యానాలో 37 శాతం నిరుద్యోగిత కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాజస్థాన్‌లో 28 శాతంతో దేశంలో ఆ రెండు రాష్ట్రాలు నిరుద్యోగితలో మొదటి రెండు స్థానాలలో ఉన్నాయని సెంటర్‌ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ తన నివేదికలో పేర్కొంది. అంటే దేశంలోని అన్ని రాజకీయ పక్షాలు నిరుద్యోగాన్ని నిర్మూలించడంలో విఫలమైనాయి అనేది వాస్తవం. అదనపు జనాభా ఒక ఆర్థిక నరకాన్ని సృష్టిస్తుందని ప్రఖ్యాత జనాభా ఆర్థికవేత్త మాల్తస్ అభిప్రాయపడ్డారు. చైనాలో కూడా జనాభా 142 కోట్లకుపైగా ఉన్నా అది ఆదేశ అభివృద్ధికి ఆటంకంగా మారకపోవడానికి ప్రధాన కారణం ఆ దేశం నైపుణ్యాలు కలిగిన జనాభాను కలిగి ఉండటమే. తమ దేశంలో 90 కోట్లకుపైగా నైపుణ్యం కలిగిన వారు ఉన్నారు కాబట్టి నిరుద్యోగం అనేది చైనాకు ఒక సమస్యకాదని ప్రభుత్వం భావిస్తుంది. భారతదేశం ప్రపంచంలో ఐదో పెద్ద ఆర్థికవ్యవస్థగా ఐదు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగినా ఉపాధి ఉద్యోగ అవకాశాలను విస్తృతపరిచి నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపించలేకపోతే సాధించిన అభివృద్ధి నిష్ప్రయోజనమే. నిరుద్యోగ సమస్యను రాజకీయ అవకాశాలను సృష్టించే సమస్యగా కాకుండా ఉపాధి కల్పన ప్రభుత్వాల బాధ్యతగా భావించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వరంగంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను క్రమం తప్పకుండా భర్తీ చేయడం ఉపాధిని కల్పించే పరిశ్రమలకు ప్రాధాన్యత ప్రోత్సాహకాలు ఇవ్వడం స్వయం ఉపాధి కార్యక్రమాలను చేపట్టడం నైపుణ్యాలను పెంచడం లాంటి చర్యల ద్వారా కొంత మేరకు నిరుద్యోగ సమస్యకి పరిష్కారం చూపించే అవకాశంఉంది. కానీ ప్రభుత్వ ప్రాధాన్యతాక్రమంలో ఉపాధి ఉద్యోగాల కల్పన ప్రధానమైన అంశంగా అజెండగా మారనంతకాలం నిరుద్యోగానికి పరిష్కారం దొరకదు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్ రిపోర్టు ప్రకారం రాబోయే ఐదేళ్లలో 1.4 ఉద్యోగాలకు కోతపడే అవకాశం ఉందని చెబుతున్న నేపథ్యంలో ఆర్థిక మాంద్యం పరిస్థితులు ఏర్పడే ఛాయలు కనిపిస్తున్న సందర్భంలో ఉపాధి కల్పన ప్రభు త్వాలకు కత్తిమీద సాము లాంటిదే. కానీ జాబ్‌లెస్ గ్రోత్ ఈజ్ జాయ్ లెస్ గ్రోత్. కాబట్టి ఉపాధి కల్పన విషయంలో ప్రభుత్వాలు మరింత పటిష్టమైన ప్రణాళికతో ముందుకు రావలసిన అవసరంఉంది.●

# పెరుగుతున్న జనాభాతో వనరులపై ఒత్తిడి!

పసుపులేటి వెంకటేశ్వరరావు

భారతదేశంలో జనాభా పెరుగుతూనే ఉంది. ఈ యేడాది మధ్య నాటికి భారత్ జనాభా 142 కోట్ల 86 లక్షలకు చేరుకోనుందని, ఇది చైనా జనాభా కంటే 29 లక్షలు ఎక్కువగా ఉంటుందని గణాంకాలు చెబుతున్నాయి. పెరుగుతున్న జనాభాతో, దేశ వనరులపై ఒత్తిడి కూడా పెరుగుతుంది. కాబట్టి విధాన రూపకల్పనకు సంబంధించి సవాళ్లు పెరుగుతాయి. ఒత్తిడిని తగ్గించేందుకు గృహ, రవాణా, ఆరోగ్యం, విద్యాసౌకర్యాలకు సంబంధించిన మౌలిక సదుపాయాలను విస్తరించాల్సి ఉంటుంది. పెరుగుతున్న జనాభా కారణంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారిసంఖ్య పెరగవచ్చు. భారతదేశ వృద్ధుల జనాభా 65 ఏళ్లపైబడిన వారు. మొత్తం జనాభాలో కేవలం ఏడుశాతం మాత్రమే ఉన్నారు. వృద్ధులకు ఆరోగ్య సౌకర్యాలు పెద్ద సవాలుగా మారుతాయి. ఐక్యరాజ్యసమితి ఇటీవల విడుదల చేసిన గణాంకాల ప్రకారం, ఈ యేడాది మధ్య నాటికి ప్రపంచంలో చైనా కంటే అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ అవతరించనుంది. సంవత్సరం మధ్యనాటికి, భారతదేశ జనాభా 142 కోట్ల 86 లక్షలకు చేరుకుంటుందని, ఇది చైనా జనాభా కంటే 29 లక్షలు ఎక్కువగా ఉంటుందనిఅంచనా. 2011 సంవత్సరం నుంచి భారతదేశంలో జనాభా గణన జరగలేదు. కాబట్టి ఈ సమయంలో భారతదేశ జనాభా గురించి అధికారిక సమాచారం అందుబాటులో లేదు. కానీ 2020 సంవత్సరంలో నేషనల్ కమిషన్ ఆన్ పాపులేషన్ జనాభా అంచనాలపై ఒక నివేదికను విడుదల చేసింది. 2011, 2036 మధ్య అంటే 25 సంవత్సరాలలో భారతదేశ జనాభా 121 మిలియన్ల నుంచి 152 మిలియన్లకు పెరుగుతుందని పేర్కొంది. దీని ఫలితంగా జనాభా సాంద్రత చదరపు కిలోమీటరుకు 368 నుంచి 463 మందికి పెరుగుతుంది. అయితే భారతదేశంలో మునుపటి కంటే ఎక్కువ మంది ఎక్కువ కాలం జీవిస్తున్నారని, దేశంలో తక్కువ మంది పిల్లలు పుదుతున్నారని, దీని కారణంగా భారతదేశ జనాభా వృద్ధి రేటు తగ్గుతోందని నిపుణులు అంటున్నారు. వృద్ధి రేటు తగ్గినప్పటికీ భారతదేశ జనాభా పెరుగుతూనే ఉంది. అటువంటి పరిస్థితిలో దేశం అనేక సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంది. నానాటికీ పెరుగుతున్న జనాభా కారణంగా ఉత్పన్నమయ్యే అతిపెద్ద సవాలు సహజ వనరులపై పెరుగుతున్న ఒత్తిడి. సహజ వనరులలో భూమి, నీరు, అడవులు, ఖనిజాలు ఉన్నాయి. జనాభా పెరుగుదల కారణంగా ఈ వనరులు అవసరానికి మించి ఉపయోగిస్తున్నారు. ఫలితంగా వ్యవసాయ ఉత్పాదకతతోపాటు నీటికొరత ఏర్పడడమేకాకుండా పర్యావరణం



కూడా దెబ్బతినే ప్రమాదం ఉంది. పెరుగుతున్న జనాభా కారణంగా గృహ, రవాణా, ఆరోగ్యం, విద్యాసౌకర్యాలకు సంబంధించిన మౌలిక సదుపాయాలను విస్తరించాల్సిన అవసరం కూడా పెరుగుతుంది. భారీ జనాభా అవసరాలను తీర్చడం చాలా కష్టమైన పని అవుతుంది. జనాభాలో ఎక్కువమంది ప్రజలు దుర్భరమైన పరిస్థితుల్లో జీవించవలసి వస్తుంది. అధిక జనాభా కారణంగా పనిచేయగల సామర్థ్యం ఉన్నవారు కూడా పెద్ద సంఖ్యలో ఉంటారు. ఇంత మందికి ఉపాధి కల్పించడం పెద్ద సవాల్‌గా మారింది. నేటికీ భారతదేశంలో నిరుద్యోగ సమస్య పెరుగుతోంది. నానాటికీ పెరుగుతున్న జనాభా కారణంగా భవిష్యత్తులో ఈ సమస్య తీవ్రరూపం దాల్చవచ్చని తద్వారా కరువు కాటకాలు ఏర్పడుతాయి. ఉపాధి లేకపోవడం వల్ల ఆర్థిక అసమానత, పేదరికాన్ని పెంచడానికి పనిచేస్తుంది. దీని కారణంగా సామాజిక అశాంతి వ్యాప్తి చెందుతుంది. అధిక జనాభాకు విద్య, నైపుణ్యం కల్పించడం పెద్దసవాలే. ఎందుకంటే విద్యాసంస్థలు కాలక్రమేణా అవసరమైన వ్యక్తుల సంఖ్యకు అవగాహన కల్పించే నైపుణ్యం కల్పించే సామర్థ్యాన్ని కలిగిఉండకపోవచ్చు. దీని కారణంగా విద్యలో నాణ్యత లోపించి మెరుగైన ఉపాధి అవకాశాలు తగ్గిపోతాయి. పేదరికం, అసమానత, పెరుగుతున్న జనాభా కారణంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారి సంఖ్య పెరగవచ్చు. దీనితోపాటు ఆదాయ అసమానతలు కూడా పెరిగే ప్రమాదం ఉంది. పేదరికాన్ని తగ్గించే ప్రయత్నాలను కానీ, పథకాలను కానీ సమాజంలోని అన్ని వర్గాలకు చేరవేయడం కూడా పెద్ద సవాలుగా మారుతుంది. మొత్తం మీద ఇది ప్రజల జీవన ప్రమాణాలలో లోతైన అసమానతలకు దారి తీస్తుంది. వారి ఆరోగ్యం, విద్యను పొందగలుగుతుంది. పర్యావరణ సమస్యలు పెరుగుతాయి. పెరుగుతున్న జనాభా కారణంగా పర్యావరణంపై కూడా ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. పర్యావరణ పరిరక్షణకు అటవీ నిర్మూలన, వాయుకాలుష్యం, నీటి కాలుష్యం ప్రధాన సవాళ్లుగా మారుతాయి. భారతదేశ జనాభా పెరుగుదల రేటు మందగిస్తుంది. అయితే అటువంటి పరిస్థితిలో ప్రజల కోసం సమర్థవంతమైన విధానాలు, ప్రణాళికలను రూపొందించడం, అమలు చేయడం ప్రభుత్వాలకు పెద్ద సవాలు. భారతదేశంలో పెరుగుతున్న జనాభా దృష్ట్యా, వనరులను సమానంగా పంపిణీ చేసేలా, సామాజిక, ఆర్థిక అసమానతలను తొలగించగలిగేలా విధానాలు, ప్రణాళికలను రూపొందించడం ప్రభుత్వాలకు మరింత కష్టమవుతుంది. పెరుగుతున్న జనాభాకుసంబంధించిన ఆందోళన కారణంగా అనేకరకాలసామాజిక సవాళ్లు ఉత్పన్నమవుతాయి. అధిక జనాభా రద్దీని పెంచడమే కాకుండా పట్టణీకరణ పెరిగినప్పటికీ దీని కారణంగా నేరాలు పెరుగుతాయి. శాంతిభద్రతలను నిర్వహించడం కూడా కష్టమవుతుంది. భారతదేశంలో పెరుగుతున్న జనాభాకు సంబంధించి వివిధఆందోళనలు లేవనెత్తుతున్నాయి. ఏదేమైనా ముందస్తు ప్రణాళికలతో ఆయాసవాళ్లను ఎదుర్కొనే దిశగా పలుకీలక నిర్ణయాలను పాలకులు అమలుచేయాల్సిన అవసరం ఎంతైనాఉంది.●

# సింగరేణి గనికార్మిక జీవితాలు చీకటిమయం!

జె. సీతారామయ్య

నేటి సింగరేణి మండలం అనిపిలిచే కారేపల్లి మార్పు బొగ్గుగనుల వల్లనే అనేది స్పష్టం. బ్రిటిష్‌పాలన కాలంలో 1871లో అడవులగుండా భద్రాచలం యాత్రకు పోతున్న ప్రయాణికులు బొగ్గుట్ట సమీపాన విశ్రాంతి కోసం ఆగినప్పుడు వంట చేసుకునేందుకు కట్టెలతో పొయ్యిరాళ్లను పెట్టుకొని వంటచేస్తున్న సమయంలో రాళ్ల మండడాన్ని వారు గమనించారు. ఆ విషయాన్ని విన్న బ్రిటిష్ ప్రభుత్వం ఆ రాళ్లను తెప్పించి సర్వే ఆఫ్ ఇండియా అధికారి డాక్టర్ విలియం కింగ్ పరిశీలన చేసి బొగ్గును కనుగొన్నాడు. నల్లబంగారం దండిగా ఉన్నందుననే ఇల్లందు బొగ్గుట్ట అయింది. 1883లో బొగ్గుట్టలో బొగ్గు తవ్వకానికి భూగర్భ గనులను తెరిచారు. ఆనాడు ఇల్లందులో బొగ్గు తవ్వకం ప్రారంభమై నేటికీ 150 ఏళ్లు కావస్తున్నది. నేడు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, కొమరం భీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాలకు విస్తరించిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ విస్తరించినది. సింగరేణికి జన్మనిచ్చి ఇల్లందు నేడు పాలకులు అనుసరిస్తున్న తప్పుడు విధానాలతో మూసివేస్తే కార్మికులు లేక స్మశానంలో ఉన్నట్లు బోరున విలపిస్తున్నది. ప్రారంభంలో ఇల్లందులో 44 బొగ్గు బావులు తీయడం జరిగింది. 1991 ముందు వరకు కూడా ఇల్లందులో పదిహేను వేలమందికిపైగా బొగ్గుగని కార్మికులు ఆరు బొగ్గుబావులు ఉండేవి. నేడు 500కు మించి కార్మికులు లేరంటే సింగరేణి కన్నతల్లిబొగ్గుట్ట పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. బావుల మూసివేతకు కార్మికులు లేకపోవడానికి ప్రధాన కారణం యాజమాన్యం, ప్రభుత్వాలకు ఉపరితల గనులు (ఓపెన్‌కాస్ట్)లపై ఉన్న మోజువల్లనే జరిగింది. 1991లో పివి నరసింహారావు ప్రభుత్వం నూతన ఆర్థిక విధానాలు, నూతన పారిశ్రామిక విధానాల పేరుతో తెచ్చిన సరళీకరణ విధానాల ఫలితంగా బొగ్గురంగంలో అనవసర యాంత్రీకరణ కొరకు అవసరం లేని ఓపెన్‌కాస్ట్‌లను ప్రవేశపెట్టారు. మనదేశంలో భూగర్భగనులతో చేసే బొగ్గు తవ్వకాన్ని గాలికి వదిలిన ప్రభుత్వాలు 200 మీటర్లపైన ఉండే బొగ్గు తీయగలిగిన ఓపెన్ కాస్ట్‌లను అనుసరిస్తున్నారు. ఓపెన్ కాస్ట్‌లలో అధునాతన యంత్రాలను తెచ్చి తక్కువ మంది కార్మికులను వినియోగించి పంట పొలాలు, పర్యావరణాన్ని దెబ్బతీసి తీవ్రనష్టం చేసే ఓపెన్‌కాస్ట్‌లతో కొంతకాలం బొగ్గు తవ్వకాలు జరిగాయి. నేడు కోయగూడెం ఓపెన్‌కాస్ట్ మొదలుకొని అనేక ఓపెన్ కాస్ట్‌లను ప్రైవేట్ సంస్థలకు ప్రభు



త్వాలు అప్పగించాయి. ఇందులో బొగ్గు తవ్వకంతోపాటు గనిలో ఉన్న అన్ని పనులను కాంట్రాక్టర్ల ద్వారా చేయించి కేవలం సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ అనే బోర్డు మాత్రమే పెట్టి సూపర్వైజర్ చేసేందుకు కొందరు అధికారులను నియమించడం జరుగుతుంది. ఓపెన్‌కాస్ట్‌ల కారణంగా పైపైనున్న బొగ్గును తవ్వి తదుపరి మూసివేయడం జరుగుతుంది. ప్రస్తుత ఓపెన్ కాస్ట్ వల్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 21 ఏరియా, 24 ఏరియా, స్టటిఫిట్ రియా, కొత్త పూసపల్లి, పాత పూసపల్లి, చెరువు కట్ట ఏరియా తదితర అనేక గ్రామాలు ఒసి వల్ల సమాధి చేయబడుతున్నాయి. ఈ గ్రామాలలో నివసిస్తున్న సుమారు 25వేల మంది ప్రజలు నిర్వాసితులు కానున్నారు. అంతేకాకుండా పంటలు పండించే 3,000 ఎకరాల భూములను ఒసితో కోల్పోవడం జరుగుతుంది. ఓపెన్ కాస్ట్‌కు సంబంధించి వేలాది ఎకరాల భూములు కోల్పోయి, ఇండ్లు కోల్పోయి, నిర్వాసితులుగా మారుతున్న రెండు జిల్లాల ప్రజలకు న్యాయం జరిగేది శూన్యం మాత్రమే. నష్టపరిహారం ఇస్తామనే మాటలు దగాకోరు పలుకులు మోసంతో కట్టె నీటి మూటలు మాత్రమే. ఇంతనష్టం జరిగినా ఒసి కొరకు 300 కోట్లు ఖర్చు పెట్టి ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పగించే ఈ ఒసి జీవితకాలం ఐదు సంవత్సరాలు మాత్రమే. ఈ ఓపెన్ కాస్ట్ వల్ల నిర్వాసితులైన ప్రజలకు 20 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నష్టపరిహారం చెల్లించబడలేదు. నష్టపరిహారం కోసం ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరగాల్సివస్తున్నది. సింగరేణిని బతికించుకునేందుకు సింగరేణికి జన్మనిచ్చిన బొగ్గుట్టను కాపాడుకునేందుకు పూనుకోవాలని ఇల్లందు ప్రాంత ప్రజలు, కార్మికులు కోరుకుంటున్నారు. ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం ఇందుకు ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. సింగరేణికి జన్మనిచ్చిన ఇల్లందుకు ద్రోహం తలపెట్టవద్దని, ఇల్లందు ప్రాంతంలో భూతల్లి గర్భంలో దాగి ఉన్న బొగ్గును తవ్వేందుకు ఓపెన్ కాస్ట్‌ల ఆలోచన మాని భూగర్భ గనులు తీసేందుకు సిద్ధం కావల్సిన అవసరం ఉంది. దీని ద్వారా బొగ్గుట్టలో జిల్లాలో తెలంగాణ ప్రాంతంలో నిరుద్యోగ యువతీ యువకులకు సింగరేణిలో ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంటుంది. ఇప్పటికే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగుల జీవితాలతో ఆడుకొంటున్నాయి. ఎన్నికల సందర్భంలో తమ మేనిఫెస్టోలో యేటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోడీ, తెలంగాణలో ఇంటికి ఒక ఉద్యోగం కల్పిస్తామని కెసిఆర్‌లు అనేక సందర్భాల్లో హామీలు ఇచ్చారు. బొగ్గుట్టలో భూగర్భగనులను తవ్వకానికి పూనుకుంటే నిరుద్యోగ సమస్యను కొంత పరిష్కరించిన వారవుతారు. ప్రజాప్రయోజనాలు, దేశ ప్రయోజనాలు, సమాజప్రయోజనాల దృష్ట్యా భూగర్భ గనులవైపు ఆలోచనచేయాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మెరుగు సృజనను భేటీ అవ్వండి

**విజయవాడ, మే 4, ప్రభాత'వార్త' :**
మెషిన్ లెర్నింగ్ విభాగంలో తల్లి, ప్రిన్సిపల్ సైంటిస్ట్‌గా సేవలు అందిస్తున్న సృజనాత్మకమైన మెరుగు, మెషీన్ లెర్నింగ్ విభాగంలో అమెజాన్ ఇంటర్నేషనల్‌లో మెరుగు సృజన తన ఆవిష్కరణల ప్రయాణాన్ని ప్రారంభించారు. బిడ్డను ఒకవైపు పోషించుకుంటూనే తనకంటూ ఒక విజయవంతమైన మార్గాన్ని ఏర్పరచుకున్న వైనంతో విలక్షణ సంస్కృతి, ప్రత్యేక ప్రోగ్రామ్‌లు, ప్రయోజనాలను ప్రోత్సహించే వేలాది మంది ఉద్యోగుల్లో ఈమె ఒకరుగా కాకుండా తెలంగాణలోని చిన్న పట్టణానికి చెందిన సృజన అమెజాన్‌లో శాస్త్రవేత్తగా రూపొందింది.

కంపెనీలో 4ఏళ్లపాటు కొనసాగిన ఆమె ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిస్టమ్‌ల రంగంలో గణనీయమైన కృషి చేసి మోడలింగ్ చేయడం, హెల్త్‌కేర్, ఫార్మసీలో లెర్నింగ్ అప్లికేషన్‌లను అన్వేషించడం వైపు ఆమె దృష్టి సారించారు.

# విజయవాడ వార్త



# అడవి నుంచి గ్రామాల్లోకి పెద్దపులులు!

## -పల్నాడు ప్రాంతంలో కలకలం: అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన



మెయిన్‌లో

పల్నాడు జిల్లాలోపెద్ద పులుల కలకలం చోటుచేసుకుంది. .తాజాగా టైగర్ రిజర్వు ఫారెస్ట్ నుంచి రెండు పులులు బటయకు వచ్చి పల్నాడు జిల్లాలో సంచరిస్తున్నాయని ఇదే విషయాన్ని వినుకొండ ఫారెస్టు రేంజ్ అధికారి సయ్యద్ హుస్సేన్ పేర్కొన్నారు. అడవి నుంచి పారిపోయిన రెండు పెద్దపులులు గ్రామాల్లోకి ప్రవేశించే అవకాశం ఉందని తెలిపారు. టైగర్ రిజర్వుఫారెస్టు నుంచి రెండు పులులు బయటకు వచ్చాయని, అవి దుర్గి మండలంతోపాటు బొల్లాపల్లి, కారంపూడి మండలాల గ్రామాలకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.



# తడిసిన ధాన్యం కొనుగోలుకు చర్యలు

## టెలికాన్ఫరెన్స్‌లో కలెక్టర్లకు సిఎం జగన్ ఆదేశం

గుంటూరు, మే4, ప్రభాతవార్త ప్రతినిధి: అకాల వర్షాల కారణంగా తడిసిపోయిన ధాన్యంకొనుగోలుకు పౌర సరఫరాల శాఖ అధికారులుచర్యలు తీసుకోవాలని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. వర్షాల కారణంగా తడిసిన ధాన్యం ఉన్న రైతుల వద్ద నుంచి వెంటనే ఈ ధాన్యాన్ని తీసుకునేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో అకాల వర్షాలు, తదితర పరిస్థితులపై సిఎం జగన్ గురువారం మధ్యాహ్నం సిఎంఓ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.. హార్వెస్టింగ్ చేసి ఉన్న ధాన్యం ఎక్కడ ఉన్నా, వర్షాల బారి నుంచి వాటిని కాపాడటానికి చేపడుతున్న చర్యలను మరింత ముమ్మరంగా ముందుకు తీసుకెళ్లాలని సిఎం సూచించారు.. కొనుగోలు కేంద్రాలు, ఆర్బీకేలు, రైతులు వద్ద కానీ ఎక్కడ ధాన్యం నిల్వలున్నా వాటిని వెంటనే అందుబాటులోని గోదాములు, ఇతర ప్రభుత్వ భవనాల్లోకి తరలించాలన్నారు. ఎన్యుమరేషన్ ప్రక్రియ కూడ వీలైనంత త్వరగా పూర్తిచేయాలని సిఎం ఆదేశించారు.



# దుర్గ గుడి సూపరింటెండెంట్ లాకర్‌ను తెరిచిన ఎసిబి అధికారులు

### - 177.9 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం
### - 1585 గ్రాముల వెండి వస్తువులను కూడ స్వాధీనం చేసుకున్న వైనం

**విజయవాడ క్రైం, మే 4, ప్రభాతవార్త**



విజయవాడ, దుర్గ గుడిలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న వాసా నగేష్‌పై ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టాడంటూ ఎసిబి అధికారులు కేసు నమోదు చేసి దాడులు చేసిన వైనం పాఠకులకు తెలిసిందే. ఈ దాడుల్లో కుమ్మరిపాలెం లోని లోటస్ లెజెండ్ అపార్ట్‌మెంట్, ప్లాట్ నెంబర్ ఎఫ్-34 లోని నివాసం, తూరు , పశ్చిమ గోదావరి జిల్లాల లోని భీమడోలు, ద్వారకా తిరుమల, నిడదవోలు మరి కొన్ని చోట్ల ఎసిబి అధికారులు తనిఖీలను నిర్వహించారు. ఆయన ఇంటిలో 1,17.91 లక్షల నగదు, 209.10 గ్రాముల బంగారం, ద్వారకా తిరుమలలో జి'4 ఇల్లు, తాడేపల్లి గూడెంలో ఇల్లు, జంగారెడ్డి గూడెంలో



ఇల్లు, నిడదవోలులో ఇంటి ప్లాట్, ఇల్లు, సుజుకి వ్యాగన్-ఆర్ కారు, రెండు యాక్టివా స్కూటర్లను గుర్తించారు. గురువారం అతని భార్య, కుమారుడు, మధ్యవర్తుల సమక్షంలో అతని పేరున ఉన్న యూనియన్ బ్యాంకు లాకర్‌ను తెరిచారు. అందులో 177.9 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు 1585 గ్రాముల వెండి వస్తువులను కూడ ఎసిబి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రాజమండ్రి స్పెషల్ జడ్జి కోర్టులో నగేష్‌ను హాజరుపర్చనున్నట్లు అధికారులు తెలిపారు.

**పటమట సబ్ రిజిస్ట్రార్ అరెస్ట్**

పటమట సబ్ రిజిస్ట్రార్ అజ్జా రాఘవరావుపై నమోదైన ఆదాయానికి మించి ఆస్థుల కేసులో అతనితో పాటు డాక్యుమెంట్ రైటర్లు, సాధారణ ప్రజల నుండి వసూలు చేసి ఎస్ఆర్‌ఓకు అందచేసిన ప్రైవేటు వ్యక్తులైన మట్లి సుబ్బారెడ్డి, వెంపటాపు దుర్గాప్రసాద్, తమ్మిరెడ్డి శివ కిరణ్‌లను అరెస్ట్ చేసిన అధికారులు గురువారం విజయవాడ ఎసిబి కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి వారికి 14 రోజుల పాటు రిమాండును విధించారు. అర్జ రాఘవరావుకు భార్య పేరుతో రావరప్పాడు వద్ద జి ప్లస్ డూప్లెక్స్ ఇల్లు, కుమారుని పేరుతో పులిగడ్డ అవనిగడ్డ వద్ద ఖాళీ స్థలం, కుమారుని పేరుతో అన్నపూర్ణ టవర్స్‌లో ప్లాట్, గుండాల వద్ద కుమారుని పేరుతో రెండు ప్లాట్లు, ఎస్‌బిఐ కాలనీ విజయవాడలో ఒక ప్లాట్ కుమారుని పేరుతో, అవనిగడ్డ వద్ద మరొక ప్లాట్, వోక్స్ వాగన్ పోలో కార్, స్కోడా కార్, రెండు థార్ జీప్‌లు, రెండు ద్విచక్ర వాహనాలు, 1580 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.12లక్షల 71వేల950 నగదు, 18 లక్షల విలువ చేసే గృహోపకరణాలు, 7 లక్షల విలువ గలిగిన ప్రామిసరీ నోట్లు, ఇతర పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు రిమాండ్ రిపోర్టులో పొందుపర్చారు.

# నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో మంత్రి రజనీ తనిఖీ

చిలకలూరిపేట, మే4, ప్రభాతవార్త: నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని గురువారం తనిఖీచేసారు. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడి వైద్య సేవల గురించి అడిగి



తెలుసుకున్నారు. మందులు ఉచితంగా అందిస్తున్నారా అని రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించి వైద్యులు, నర్సుల సేవల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్ధిక శాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాధరెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం జిలానిశ్యామూన్, స్దానిక శాసనసభ్యులు శిల్పా రవిచంద్రారెడ్డి ప్రజాప్రతినిధులు, వైద్య ఆరోగ్యశాఖాదికారులు పాల్గొన్నారు.



నూతనంగా ఏర్పడిన బావుడా చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేస్తున్న చైర్మన్ దేవినేని మల్లిఖార్జునరావు

## రాష్ట్రంలో వైకాపా పారదర్శక పాలన

6

### అందరి సహకారంతో 'బావుడా' అభివృద్ధికి కృషిచేస్తా -చైర్మన్ దేవినేని మల్లిఖార్జునరావు

# 6,7తేదీల్లో టాటా ఐపిఎల్ ఫ్యాన్ పార్క్-2023



గుంటూరు కలెక్టరేట్, మే 4, ప్రభాతవార్త : టాటా ఐపిఎల్ ఫ్యాన్ పార్క్-2023 పేరిట ఈనెల 6,7తేదీల్లో గుంటూరు ఎల్ఈఎమ్ స్కూల్ గ్రౌండ్‌లో బిసిసిఐ స్వయంగా మెగా డిజిటల్ స్క్రీన్‌పై లైవ్ మ్యాచ్‌లు స్క్రీనింగ్ చేయనుందని బిసిసిఐ కో-ఆర్డినేటర్ సుమిత్ తెలిపారు. గురువారం అరండల్‌పేటలోని ఓ హోటల్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సుమిత్ మాట్లాడుతూ ఇండియన్ ప్రీమియర్ లీగ్: అసలైన మజాను ఆస్వాదించాలి అనుకునే గుంటూరు క్రికెట్ ప్రేమికులకు ఇది ఖచ్చితంగా శుభవార్త అని అభిప్రాయపడ్డారు. బిసిసిఐ కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా హోరాహోరి ఐపిఎల్ పోరులోని ఉద్వేగభరిత క్షణాలను స్నేహితులు, బంధుమిత్రులతో కలసి ఉల్లాసంగా ఉత్సాహంగా పంచుకోవాలని ఆయన కోరారు. జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు రమణమూర్తి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 45నగరాల్లో అభిమానుల కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ సభ్యులు అన్నంరాజు సాయిరామ్, తదితరులు పాల్గొన్నారు.

# 7న 'అవగాహన'లో... ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్, మే 4, ప్రభాతవార్త :**
అవగాహన సంస్థ గత ఎనిమిది సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా జరగనున్న 235వ ఆదివారం ఆరోగ్యసభలో కీళ్ళు, కండరాల నొప్పులు, చర్మవ్యాధులు నివారణపై ఇరువురు డాక్టర్లతో సభ నిర్వహించబడుతుంది. మే7 ఆదివారం ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించే ఆరోగ్యసభలో డాక్టర్ ఆర్.ప్రత్యూష, డాక్టర్ కొత్తమాసు సౌమ్య వక్తలుగా పాల్గొంటారని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. ఆరోగ్యాభిలాషులందరూ ఈ కార్య క్రమానికి హాజరు కావాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# 7నుంచి సమస్యలపై 'జనసేన' సమరభేరి

### -- గుంటూరు అర్బన్ జిల్లా అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్

గుంటూరు విద్య, మే 4, ప్రభాతవార్త : వైసీపీ అధికారంలోకి వచ్చిన క్షణం నుంచి నాలుగేళ్ళుగా కొనసాగుతున్న అరాచక, దాష్టీక పరిపాలనతో నరకయాతన పడుతున్న ప్రజలకు అండగా నిలిచేందుకు క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ నెల 7నుంచి ప్రజల్ని నేరుగా కలుసుకునే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు గుంటూరు అర్బన్ జిల్లా అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ తెలిపారు.



గురువారం నగర పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సమస్యలపై జనసేన సమరభేరి ప్రతులను విడుదల చేశారు. నేరేళ్ళ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ళ పాలనలో బటన్ నొక్కే దగ్గరే ఆగిపోయిందని విమర్శించారు. ఒకవైపు లక్షల కోట్లు అప్పుచేస్తున్నా ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించలేని దుస్థితిలో పాలన కొనసాగడం సిగ్గుచేటన్నారు. నగరంలో పట్టుమని 10నిముషాలు వానపడితే నగర ప్రధాన రహదారులన్నీ నదుల్లా మారిపోతున్నాయని ధ్వజమెత్తారు. అండర్ డ్రైనేజీ వ్యవస్థకు ఈ ప్రభుత్వం తిలోదకాలు ఇవ్వడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇక నగరంలో రహదారుల గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది అంటూ ఎద్దేవా చేశారు. మరోవైపు అక్రమ మద్యం, గంజాయి విచ్చలవిడిగా దొరుకుతుండడంతో నగర యువత మత్తుకి బానిసై తమ జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారని నేరేళ్ళ సురేష్ ఆవేదన వ్యక్తంచేశారు. కార్పొరేటర్ యర్రంశెట్టి పద్మావతి మాట్లాడుతూ నగరంలో పాలనంత అస్తవ్యస్తంగా తయారైందని మండిపడ్డారు. నగర శివారు కాలనీల్లో పరిస్థితులు మరింత దారుణంగా ఉన్నాయని కనీసం వాళ్ళని పలకరించే దిక్కులేదని ఆవేదన వ్యక్తంచేశారు. వైసీపీ అసమర్ధ పాలనతో దిక్కుతోచని స్థితిలో ఉన్న ప్రజలకు మేమున్నాం అనే భరోసా ఇచ్చేందుకే ప్రజలతో జనసేన పార్టీనేరుగా కలుసుకునే కార్యక్రమాన్ని చేపట్టిందన పద్మావతి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి, కార్పొరేటర్ దాసరి లక్ష్మీ దుర్గ, నగర ఉపాధ్యక్షుడు చింతా రాజు, ప్రధాన కార్యదర్శి సూరిశెట్టి ఉదయ్, ఆసియా, కళ్ళగంటి త్రిపుర, యాట్ల దుర్గ, పులిగడ్డ నాగేశ్వరరావు, మల్లి, గడ్డం రోశయ్య, పలిగడ్డ గోపి తదితరులు పాల్గొన్నారు.

# సత్యాన్ని అన్వేషించే వారికి గురువే మార్గదర్శకం



**వేమూరు, మే 4, ప్రభాత'వార్త' :**గురు ఆజ్ఞయే శిరోధార్యంగా ధ్యాన యోగ సాంప్రదాయమైన సూఫీ బోధనలతో ఆధ్యాత్మిక ఐశ్వర్యాన్ని మన అందరికి పంచుతూ భగవతత్వాన్ని, ఏకత్వాన్ని మరియు అన్నదానం యొక్క మహా ప్రాశస్త్యాన్ని గగనమాత ప్రేమతత్వం సర్వలోకానికి బోధించిన నిర్మల దయామయుడు అలుపెరుగని అన్నదాత అతావుల్లా బాబా వలి అల్లా (ర.అ) అని జంపని ఎబిఎస్‌టిఎ ఫౌండర్ అతా మొహమ్మద్ నిజాముద్దీన్ నిజామిషా జానీ నిజామి ఖాద్రీ అన్నారు. ఆధ్యాత్మిక గురువైన శ్రీశ్రీ సూఫీ మొహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ అల్ బొగ్దాది బాబా (ర.అ) వారి చరణములకు నిజాంబ, భక్తులు శతకోటి నమస్కారాలు చేశారు. నఖీబుల్ ఔలియా హుజూర్ హజ్రత్ సూఫీ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ వారి ఆశీస్సులతో మహా అన్న ప్రసాదాన్ని కులమత వర్గ విచక్షణ లేకుండా నిజాంబ, కుటుంబ సభ్యులు పాల్గొని భక్తులకు సేవా తత్పరతతో పంపిణీ చేశారు.

# మతం కన్నా.. మానవత్వం మిన్న..

### అతావుల్లా బాబా బోధన ప్రతి ఒక్కరి అనుసరణీయం

**ఎ కొండూరు, మే 4, ప్రభాత'వార్త' :**ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్ షరీఫ్‌లో నఖీబుల్ ఔలియా హజరత్ సూఫీ ఖ్వాజా మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ కులమతాలకతీతంగా వచ్చిన వేలాది మంది భక్తుల మధ్య సాంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా జరిపారు. ఈ సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి భారతదేశం నలుమూలల నుండి బాబా వారి భక్తులు పాల్గొన్నారు.



ఈ పీఠాధిపతి ఖాజా మొహియుద్దీన్ మాట్లాడుతూ అతావుల్లా బాబా ప్రేమతత్వం, సూఫీ ఆచరణ, మానవ సేవే మాదవ సేవ మతంకన్నా మానవత్వం గొప్పదనే బాబా వారి బోధనలు ప్రతి ఒక్కరికి అనుసరణీయమని బాబా వారి మిషన్ పేదలకు అన్నార్తులకు బాధాతప్త హృదయుల క్షుద్బాధ తీర్చడం ద్వారా బాబా వారి ఆత్మ సంతృప్తి అని తద్వారా కులమతాలకతీతంగా పాల్గొనే భక్తులకు సేవ చేయడం వారికి అన్ని విధాల బాబా వారి దీవెనలు ఎల్లవేళలా ఉండే విధంగా దువా చేశారు. ఈ ఉర్సు కార్యక్రమంలో వేలాది మంది బాబా వారి భకుతలు కులమతాలకతీతంగా పురుషులు, మహిళలు, పిల్లలు పాల్గొనగా వారికి మహా అన్నదివ్య సమారాదన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వాస్తు శాస్త్ర నిపుణులు దైవజ్ఞ జాఫర్ షరీఫ్, బొగ్దాది తాజ్ ఖాదర్ బాబు పాల్గొన్నారు.

# సిఆర్డీఏ పరిధిలో లేఅవుట్ల పనులు ముమ్మరం

## -అధికారులకు కలెక్టర్ ఆదేశం

గుంటూరు, మే 4, ప్రభాతవార్త ప్రతినిధి: సిఆర్డీఏ పరిధిలో తుళ్లూరు, మంగళగిరి మండలాల్లోని పేదలందరికీ ఇళ్లపథకం కింద ఇంటిస్థలాల పంపిణీ స్థలాలను అభివృద్ధిచేసి, ఫ్లాట్‌ల మార్కింగ్ ప్రక్రియ పూర్తి చేసి ఇంటి పట్టాల పంపిణీకి మే 15 నాటికి పూర్తయ్యేలా ప్రణాళికప్రకారం సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని విసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జెసి రాజకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మతో కలిసి సిఆర్డీఏ పరిధిలో ఏర్పాటుచేసిన లేవుట్



అభివృద్ధి పనుల పర్యవేక్షణలకు నియమించిన ప్రత్యేక అధికారులు, రెవెన్యూ అధికారులు, ప్రత్యే బృందాల్లోని ఇంజనీరింగ్, సర్వే అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. పెదకాకాని, తుళ్లూరు, మంగళగిరి-తాడేపల్లి నగర పాలకసంస్థ పరిధిలో మంగళగిరి, తాడేపల్లి మండలాల్లోని నవరత్నాలు, పేదలందరికీ ఇళ్ల పథకం లబ్దిదారులు దాదాపు 20 వేల మందికి ఇంటి స్థలాల కేటాయింపుకు సిఆర్డీఏ పరిధిలోని మందడం, కృష్ణాయపాలెం, నవులూరు, నిడమర్రు, ఐనవోలు గ్రామాల్లో పది లేఅవుట్‌లు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈనెల 15లోగా లేఅవుట్‌లలో అభివృద్ధి పనులు, రహదారుల ఏర్పాటు, ఫ్లాట్‌ల మార్కింగ్ చేసి లబ్దిదారులకు పట్టాలు పంపిణీకి సిద్ధంచేయాల్సి ఉందన్నారు. పనులు వేగంగా జరిగేందుకు సౌలభ్యంగా ప్రతి లేఅవుట్‌లో పనుల పర్యవేక్షణకు జిల్లాస్థాయి అధికారిని ప్రత్యేక అధికారిఅ నియమంచి, ఇఇ స్థాయి ఇంజనీరింగ్‌అధికారిని, డిప్యూటీ సర్వేయర్లతో ప్రత్యేకం టీంను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి, ట్రైనీ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు సాయిశ్రీ, మోవిడ వాణి, ఆర్డీఓ ప్రభాకర్‌రెడ్డి, హౌసింగ్ పీడీ సాయినాధకుమార్, డిఆర్డీఏ పీడీ హరిహరనాథ్, సర్వేశాఖ ఎడి రూప్లానాయక్, సిఆర్డీఏ చీఫ్ ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

# పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రణాళికతో ముందడుగు

**గుంటూరు, మే4, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ నేతలు, కార్యకర్తలు పార్టీ గెలుపే ధ్యేయంగా ప్రణాళికతో పనిచేసి ప్రజలకు చేరువకావాలని తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు దిశానిర్దేశం చేశారు..గుంటూరు తూర్పు నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జి మొహమ్మద్ నజీర్ గురువారం తెదేపా అధినేత చంద్రబాబుతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో పార్టీ పరంగా చేయాల్సినకార్యక్రమాలను నిర్దేశించారు.. ప్రజలకు మరింత చేరువయ్యేలా, పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో ఓటర్ల జాబితా పరిశీలన, ప్రజసమస్యలపై , అవినీతి, అక్రమాలపై ఉధృతంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.. ఈసందర్భంగా స్థానిక వైకాపా ఎమ్మెల్యే అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని, కార్పొరేషన్ పాలకవర్గం అక్రమాలకు తావిస్తూ సిటీని అభివృద్ధి చేయలేకపోయారని చంద్రబాబుకు నశీర్ తెలిపారు. వీటిపై తెదేపా ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నామని ఆయన వివరించారు.


बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

బ్యాంక్ ఆఫ్ బరోడా
రీజనల్ ఆఫీసు, విజయవాడ

**బంగారు నగలు వేలము ప్రకటన**

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారులు తమ బంగారు ఆభరణములు తనఖా పై బ్యాంకు బ్రాంచ్‌ల ద్వారా తీసుకొనిన అప్పును తిరిగి చెల్లించమని రిజిస్టర్డు డిమాండ్ నోటీసు తెలియపరచిన దర్మిలా, సదరు అప్పును తీర్చనందున సదరు ఆభరణములు/వస్తువులు అవి "ఉన్నవి ఉన్నట్లుగా" ప్రాతిపదికన, బ్యాంకు నిబంధనల ప్రకారం మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేయబడును. ఈ ప్రకటన ఖర్చు ఖాతాదారుడు భరించవలెను. వేలంలో పాల్గొనదలచిన వారు (RBI నిబంధనలు) బ్యాంకు నిబంధనల ప్రకారం (KYC) ఆధార్/ఓటర్, పాన్ కార్డులతో పాటు **తేది: 20-05-2023, మ॥3.00 గం॥లకు వేలం జరుగు సమయమునకు ఒక గంట ముందుగా** పేరు నమోదు చేసుకొనవలెను. ఏ విధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుటకు గాని, వేలం వాయిదా వేయుటకు గాని, పూర్తిగా రద్దు చేయుటకు గాని బ్యాంకు వారికి సంపూర్ణ అధికారం కలదు. హెచ్చు పాటదారుడు మొత్తం పాట సొమ్మును అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. ఇందలి ఖాతాదారునికి మా బ్యాంకులో మిగతా అప్పులు ఏవైనా ఉన్నచో పై బాకీ పోగా మిగిలిన సొమ్మును ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును.

| వ. నెం | ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు | ఎన్‌పిఏ తేది | బకాయి మొత్తం (రూ.లలో) | బంగారం బరువు (గ్రా.లలో) |
|---|---|---|---|---|---|
| **వేలం తేది & సమయం: 20.05.2023, మ॥ 3 గం॥లకు, వేలం జరుగు ప్రదేశం: ఉప్పలూరు బ్రాంచ్, ఉప్పలూరు, ఫోన్: 95810 98999** | | | | | |
| 1 | 16760600014807 | జుజ్జవరపు రవికుమార్ | 21-11-2022 | 32,000/-+వడ్డీ | 12.00 |
| 2 | 16760600013127 | జె. బెనర్జీ | 28-11-2022 | 25,000/-+వడ్డీ | 10.20 |
| 3 | 16760600012890 | జుజ్జవరపు రవికుమార్ | 21-11-2022 | 36,000/-+వడ్డీ | 15.80 |
| **వేలం తేది & సమయం: 20.05.2023, మ॥ 3 గం॥లకు, వేలం జరుగు ప్రదేశం: వణుకూరు బ్రాంచ్, వణుకూరు, ఫోన్:9167152554** | | | | | |
| 1 | 60590600001998 | కోట కుమార్ వర్ధన్ | 01-03-2023 | 47,000/-+వడ్డీ | 18.00 |

తేది: 04-05-2023 సం/- బ్రాంచ్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ బరోడా

బాపట్ల జిల్లా వార్త
• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల



## మ్యాట్రిమనీ సైట్ల ద్వారా జరిగే మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ

బాపట్లరూరల్,మే 4,ప్రభాతవార్త: మ్యాట్రిమోని సైట్ ల ద్వారా జరిగే మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానికజిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సామావేశంలో ఆయన మాట్లాడుతూ మ్యాట్రిమోని సైట్లో పెట్టే ప్రొఫైల్స్ నమ్మి విదేశీ సంబంధం ,జీవితం స్థిరపడిపోతుందని తొందరపడి నమ్మి మోసపోవద్దన్నారు. ప్రస్తుత కాలంలో ఒకరి అభిరుచుల కు తగ్గట్టుగా భాగస్వామిని ఎంచుకునేందుకు ఇటువంటి సైట్లు వేదికలుగా నిలుస్తున్నాయన్నారు. ఇటువంటి సైట్లలో అనేక మంది మోసపోతున్నారని పూర్తిగా విచారణ చేసి ముందుకు వెళ్లాలన్నారు. ఇలా మోసపోయిన వారిలో ఎక్కువ మంది చదువుకున్న యువతులు,పట్టభద్రులే నివాసముండే వారు కావడం విశేషమన్నారు.



ఆన్లైన్ వివాహ పరిచయ వేదికల్లో పేరు నమోదు చేసుకున్న మహిళలనే లక్ష్యంగా చేసుకుని మ్యాట్రిమోని వెబ్సైట్లలో ఆడపిల్లల తల్లిదండ్రుల బలహీనతలను నేరగాళ్లు తమ పెట్టుబడిగా మార్చుకుంటున్నారన్నారు. విదేశీ సంబంధం అంటూ కొందరు కేటుగాళ్లు నకిలీ ప్రొఫైల్స్ అప్లోడ్ చేసి మెల్లగా పరిచయం చేసుకుని తరువాత వారి వద్దనుంచి డబ్బులు దొంగిలించడం లేదా ఒకరికి తెలియకుండా మరోకరిని వివాహం చేసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా వివాహం అయిన తరువాత కూడా వారి నగదు,వసూలు చేసుకుని పరారవటం జరుగుతుందన్నారు. అందువలన ఇటువంటి సైట్ల ద్వారా తెలిసే విదేశీ సంబందాలను ముందు వెనుక చూడకుండా చేసుకుని మోసపోవద్దన్నారు. అదే విదంగా వివాహం కాకుండా వారితో ఎటువంటి అర్ధిక లావాదేవీలు జరపటం మంచిది కాదన్నారు. పూర్తి స్థాయిలో విచారణ జరపి అన్ని సరైనవేనని నిర్ధారించుకున్నప్పుడే వివాహం చేసుకోవడానికి అంగీకారం తెలిపాలన్నారు. ఎవరైనా ఈ తరహా మోసానికి గురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. లేదా సైబర్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930కు పిర్యాదు చేయాలన్నారు.

## 'అందరికీ అందుబాటులో ఆధార్ సేవలు'



కర్లపాలెం,మే4,ప్రభాతవార్త : మండలంలో ఉన్న అందరికి అందుబాటులలో ఉండే విధంగా అధార్‌కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు కర్లపాలెం సర్పంచ్ నక్కా లలితకుమారి తెలిపారు. కర్లపాలెం సచివాలయంలో గురువారం అధార్ కేంద్రాన్ని అమె ప్రారంబించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ అధార్ కార్డు అప్డేట్ నూతన అధార్ నమోదు వంటి వాటికి సమీపంలో ఉన్న ఈ అధార్ కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అమె వెంట విస్తరణ అదికారి ఎలిషా,పంచాయితి కార్యదర్శి మోడి శ్రీనివాసరావు,రత్నబాబు,తదితరులు పాల్గొన్నారు.

## సందేశాత్మకంగా ఆహ్వాన నాటిక పోటీలు

### - పురప్రజలను ఆలోచింపచేస్తున్న నాటికలు

**పొన్నూరు,మే 4,ప్రభాతవార్త:** పొన్నూరు కళాపరిషత్ ఆధ్వర్యంలో 22వ ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి ఆహ్వాన నాటిక పోటీలు స్వర్ణపురి పట్టణ, పరిసర ప్రాంత ప్రజలను ఆలోచింపచేయడంతో పాటు అలరిస్తున్నాయి. నాటికల ద్వారా నటకులు ఇచ్చే సందేశాత్మకమైన సన్నివేశాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకొంటున్నాయి. గురువారం రాత్రి శ్రీ సాయి ఆర్ట్స్ కొలకలూరి వారి ప్రేమతో నాన్న, శర్వాణి గ్రామీణ సాంస్కృతిక సేవా సంఘం, బొరివంక, శ్రీకాకుళం వారి కొత్త పరిమళం నాటికలు విశేషంగా ఆకట్టుకున్నాయి. మూడో ప్రపంచ యుద్ధ భయంతో ప్రజలు క్షణ క్షణం వణుకుతూ, నరకయాతన పడుతూ బతుకీడుస్తున్న కాలం ఇతి వృత్తంతో సాగిన ఈ నాటికి క్షణ క్షణం ఆహుతులను విశేషంగా ఆలోచింపచేసింది. కాలం ఒక పక్క మంచు కొండలా పేరుకుపోతుంటే, మరో పక్క మనుష్యులు మానవత్వాన్ని మరచిపోయి, జాతి, మత విద్వేషాలను రెచ్చగొడుతూంటే వాటి మధ్య నలిగిపోయిన సరిహద్దు జీవిత గాథే కొత్త పరిమళం నాటకం ఉద్దేశం. మనుష్యులంతా మంచివాళ్ళేనని, కాలమాన పరిస్థితులే మంచివి కావని చెప్తూ సాగిందీ నాటిక. పగ, ప్రతీకారం, ద్వేషం మనుష్యులకైనా, దేశానికైనా ఎంత మాత్రము మంచిది కాదని చెప్తూ మంచి సందేశాన్ని ఇచ్చింది. సౌందర్యం అనే కొత్త పరిమళంతో హద్దులు, సరిహద్దులు లేని అందమైన ప్రపంచాన్ని భావితరాలకు అందించేందుకు రచయిత కాండ్రేగుల శ్రీనివాసరావు చేసిన ప్రయత్నం సఫలమవ్వాలని కోరుకుందాం. మనకు ఎన్ని చట్టాలు ఉన్నా, న్యాయస్థానాలు వున్నా ఎక్కడో దగ్గర స్త్రీకి అన్యాయం జరుగుతూనే ఉంది. జీవితంలో అపజయాలను ఎదుర్కొని విజయం సాధించే దిశగా ఎలా వెళ్ళాలో తెలిపే ఇతి వృత్తంతో ప్రేమతో నాన్నకు అనే నాటికి సాగింది. మధ్యతరగతి, సగటు మనిషి ఉద్యోగం చేసుకొంటూ, నిజాయితీపరుడుగా ఉంటూ కాపురాన్ని సాగిస్తూంటాడు. తన కూతురుకు ఓ వ్యక్తితో వివాహం చేస్తాడు. అతను వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కొన్నాళ్ళకు వ్యాపారంలో నష్టం రావడం, ఇతర సమస్యలు వెంటాడుతుండడంతో అందుకు కారణం భార్యే అని నిందలు మోపుతూ చిత్రహింసలకు గురిచేస్తాడు. ఈ విషయం కూతరు తల్లితో చెప్తే సర్దుకుపోవాలని నచ్చచెప్తూ ఉంటుంది. చివరికి చిత్రహింసలను భరించలేక తండ్రితో చెప్తుంది. తండ్రి కూడా చివరికి ఏ భార్య అయినా తన భర్త అడుగుజాడల్లోనే నడవాలని కూతురికి హితబోధ చేస్తాడు. కళాపరిషత్ అధ్యక్షుడు ఎస్.ఆంజనేయులునాయుడు, కార్యనిర్వాహక అధ్యక్షుడు ఆకుల సాంబశివరావుల నేతృత్వంలో సభ్యులు ఏర్పాట్లు చేశారు.

## భారతీయ సంస్కృతికి అద్దం పట్టేవి కళలు

### - ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు,మే 4,ప్రభాతవార్త:** భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టేవి కళలని, అలాంటి కళలను బ్రతికించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. పొన్నూరు కళాపరిషత్ ఆధ్వర్యంలో నిడుబ్రోలు జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని డాక్టర్ నన్నపనేని జ్ఞానేంద్రనాథ్ కళా వేదిపై జరుగుతున్న ఆహ్వాన నాటిక పోటీల ప్రారంబోత్సవంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇప్పటికీ నాటికలు సజీవంగా ఉన్నాయంటే కళాపరిషత్‌ల వల్లేనన్నారు.



కళలను, కళాకారులను గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నాటికల ద్వారా సమాజానికి గొప్ప సందేశం అందించడం జరుగుతుందన్నారు. తెలుగు సాహిత్యంలో అనేక ప్రక్రియలు ఉన్నాయని, వాటిలో నాటిక, నాటకాలకు అత్యధిక ప్రాధాన్యత ఉందన్నారు. ఈ పోటీల నిర్వహణ ఎంతో వ్యవయంతో కూడుకొన్నదైనా కళారంగాన్ని బ్రతికించాలనే ఆలోచన వున్న వారి వల్లే సాధ్యమవుతుందన్నారు. నేటి ఆధునిక సమాజంలో నాటకిల పట్ల ఆసక్తి తగ్గుతుందని, భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చేందుకు నాడు నాటికల ద్వారా సమాజంలో చైతన్యం తెచ్చారన్నారు. విద్యార్థి స్థాయి నుంచి నాటికల పట్ల అవగాహన, ఆసక్తి కలిగించే విధంగా చేయాల్సిన అవసరం ఉందన్నారు. సందేశాన్నిచ్చే నాటికలను జన సమ్మర్ధం అధికంగా ఉన్న ప్రాంతాలలో నిర్వహిస్తే బాగుంటుందన్నారు. పొన్నూరు కళాపరిషత్ ప్రతి ఏటా నాటికల పోటీలను నిర్వహిస్తూ రాష్ట్రంలోనే పేరు ప్రఖ్యాతులు పొందడం పొన్నూరుకు గర్వకారణమన్నారు. అనంతరం భరతనాట్యం ప్రదర్శనలో ప్రతిభ కనబరచిన చిన్నారికి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అద్యక్షురాలు భవనం పద్మలీల, వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, కళాపరిషత్ అధ్యక్షుడు ఆంజనేయులునాయుడు, కార్యనిర్వాహక అధ్యక్షుడు ఆకుల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## మాక్ ఎంసెట్ ద్వారా అవగాహన పెరుగుతుంది

### - గొట్టిపాటి మస్తాన్ చౌదరి

**పొన్నూరు,మే 4,ప్రభాతవార్త:** ఇంటర్మీడియెట్ విద్యార్థులు ఎంసెట్ మాక్ టెస్ట్ వ్రాయడం వల్ల ఎంసెట్ పరీక్షపై అవగాహన పెరుగుతుందని చేబ్రోలు ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రెసిడెంట్ గొట్టిపాటి మస్తాన్ చౌదరి చెప్పారు.గురువారం చేబ్రోలు ఇంజనీరింగ్ కళాశాలలో పొన్నూరుకు చెందిన వివేక జూనియర్ కళావాల విద్యార్థులు 92మందికి ఎంసెట్ మాక్ టెస్ట్ నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మస్తాన్ చౌదరి మాట్లాడుతూ మాక్ టెస్ట్ వ్రాయడం వల్ల విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం పెరుగుతుందన్నారు. ఇచ్చిన సమయంలోపు ఎక్కువ ప్రశ్నలకు సమాధానం



చేయగలిగే స్థాయి పెరుగుతుందని తద్వారా మంచి ర్యాంకు సాధించవచ్చన్నారు. ఎంసెట్ పరీక్ష వ్రాసే సమయంలో విద్యార్థుల్లో తడబాటు, ఆందోళన మాక్ టెస్ట్ వల్ల తగ్గుతాయన్నారు. సిఎస్ఈ హెచ్ఒడి ఉన్నవ దినేష్‌బాబు ఎంసెట్ పరీక్ష గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల డైరెక్టర్ మాలెపాటి శ్రీనివాస్, అధ్యాపకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీఆర్డీఏ పరిధిలో ఇళ్ల పథకం ప్లాట్ల అభివృద్ధి పనులు 15వ తేదీ లోపు పూర్తిచేయాలి

తాడేపల్లి, మే 4, ప్రభాతవార్త : సీఆర్డీఏ పరిధిలో తుళ్ళూరు,మంగళగిరి మండలాల్లోని పేదలకు నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళ పథకం క్రింద ఇంటి స్థలాలకు సంబంధించి ప్లాట్ల అభివృద్ధి పనులు ఈనెల 15వ తేదీ లోపు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి,సంయుక్త కలెక్టర్ రాజకుమారితో కలసి సీఆర్డీఏ పరిధిలోని నవులూరు,కృష్ణాయపాలెం,నిడమర్రు గ్రామ పరిధిలో ఏర్పాటుచేస్తున్న లే అవుట్ల స్థల పరిశీలన చేశారు.లే అవుట్లలో ఇంకా కొంత మేర చేయాల్సిన జంగిల్ క్లీయరెన్స్ పనులు రెండు రోజుల్లో పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.లే అవుట్లలో ప్లాట్ మార్కింగ్,సరిహద్దు రాళ్ళు ఏర్పాటు, అంతర్గత రోడ్లు,మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారుల కు సూచించారు.లే అవుట్ల పరిశీలనా కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, యంటీఎంసీ కమీషనర్ శారద,అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్లు సాయిశ్రీ,మోవిడి వాణి,ద్వామా ప్రాజెక్టు డైరెక్టర్ యుగంధర్ కుమార్,మంగళగిరి తహసీల్దార్ రామ్‌ప్రసాద్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వైకాపా పారదర్శక పాలన

### అందరి సహకారంతో 'బావుడా' అభివృద్ధికి కృషిచేస్తా

### -ఛైర్మన్ దేవినేని మల్లిఖార్జునరావు

బాపట్ల.మే 4,ప్రభాతవార్త : రాష్ట్రంలో అన్ని రంగాల ప్రజలకు అమోదయోగ్యమైన పాలన,పారదర్శక పాలనను అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందని బావుడా నూతన ఛైర్మన్ దేవినేని మల్లిఖార్జునరావు తెలిపారు.స్థానికజిల్లా కలెక్టర్ కార్యాలయం అవరణంలో నూతనంగా ఏర్పాటు చేసిన బావుడా కార్యాలయంలో నూతనంగా ఛైర్మన్ బాధ్యతనలు దేవినేని మల్లికార్జునరావు గురువారం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్నినిర్వహించారు.తొలుత కార్యక్రమాన్ని మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి అధ్యక్షతన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు.ఈ సందర్భంగా బావుడా ఛైర్మన్ మల్లికార్జునరావు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన బావుడాకు తనను ఛైర్మన్‌గా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రివైస్ జగన్‌కు ధన్యావాధాలు తెలియజేస్తున్నానన్నారు. బావుడా ను అందరి సహాకారంతో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు. నూతన బాపట్ల జిల్లా లో టూరిజం అభివృద్ధి,నిజాంపట్నంలో రూ.500కోట్లతో ఒడరేవు పనులు జరుగుతున్నాయన్నారు. చీరాల నుంచి రేపల్లె వరకు ప్రధాన రహదారి ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తామన్నారు. రాష్ట్రంలో పేదల సంక్షేమం కోసం నిరంతరం అలోచించి వారి అభివృద్ధికి విద్య,వైద్యం ఉచితంగా అందించిన నాయకుడు రాజశేఖర్‌రెడ్డిఅ ని అన్నారు. వైఎస్ జగన్ తనపాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని 99 శాతం నేరవేర్చారన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి ఇవ్వని హామీలను,పదకాలను అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన అని అన్నారు. మరో 25 సంవత్సరాలు వైఎస్ జగనే ముఖ్యమంత్రిగా ఉంటే రాష్ట్రం అభివృద్ధి,సంక్షేమంలో ముందుకు వెలుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో జిల్లాలోని ఆరు నియోజకవర్గాల లో వైసిపి శాసన సభ్యులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజల పై ఉందన్నారు. సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన బావుడాకు పేరు తెచ్చేందుకు తన పూర్తి సహాకారాలు అందిస్తానన్నారు. సిఎం బాపట్ల జిల్లాలోని ఆరు నియోజకవర్గాలు అభివృద్ధి చెందాలనే ఉద్ధేశ్యంతోనే బావుడాను ఏర్పాటు చేశారన్నారు.రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూ అన్ని సహాజ వనరులు పుష్కలంగా ఉన్న జిల్లా బాపట్ల జిల్లా అని అన్నారు. పరిపాలన వికేంద్రికరణ చేయడానికి సిఎం జగన్ ప్రతి పార్లమెంట్‌ను ఒక జిల్లాగా ఏర్పాటు చేశారన్నారు. సంక్షేమం,అభివృద్ధి రెండు ప్రధాన అజెండాలుగా సిఎం ముందుకు వెలుతున్నారన్నారు. నూతనంగా ఏర ్పడిన జిల్లాలో ఇప్పటికి వసతులు లేవన్నారు. సిఎం అలోచన విధానాలకు అనుగుణంగా ప్రతి నాయకులు పనిచేయాలన్నారు. రాష్ట్రంలో ఆర్ధికంగా సహకరించకపోయినా ఇచ్చిన హామీను నేరవేర్చిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. బాపట్ల శాసన సభ్యులు కోనా రఘుపతి మాట్లాడుతూ జిల్లాకు అనుగుణంగా ముందుచూపుతో బాపట్లను అన్ని రకాలుగా అభివృద్ది చేయడం జరిగిందన్నారు. నూతనంగా ఏర్పడిన బావుడా వలన బాపట్ల జిల్లా మరింతగా అభివృద్ది చెందుతుందన్నారు.దేవినేని మల్లికార్జునరావుకు తన పూర్తి సహాయ సహాకారాలుఅ ందిస్తామన్నారు. అనంతరం నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన దేవినేని మల్లికార్జునరావును బాపట్ల శాసన సభ్యులు కోనా రఘుపతి,జిల్లా పార్టీ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు మెపిదేవి వెంకటరమణ,ఎమ్మెల్సీ పోతుల సునీత,మంత్రి మేరుగ నాగార్జున,కరణం బలరామకృష్ణమూర్తి,బాచిన చెంచు గరటయ్య,కరణం వెంకటేష్ లు పుష్పగుచ్ఛాలతో అభినందించారు.ఈ కార్యక్రమంలో బావుడా వైస్ ఛైర్మన్,బాపట్ల మున్సిపల్ కమీషనన్ బానుప్రతాప్,జిల్లా యువజన విభాగం అధ్యక్షులు మేరుగ చందననాగ్,యువ నాయకులు మోపిదేవి రాజా,కృష్ణచైతన్య, తదితరులు పాల్గొన్నారు.



నూతన బావుడా ఛైర్మన్‌గా బాధ్యతలు చెపట్టిన మల్లిఖార్జునరావును అభినందిస్తున్న,శాసన సభ్యులుకోనా,రాజ్యసభ సభ్యులు మోపిదేవి,మంత్రి మేరుగ,ఎమ్మెల్సీ సునీత,



హాజరైన అభిమానులు,నాయకులు,కార్యకర్తలు

## 13న జాతీయ లోక్ అదాలత్



**పొన్నూరు,మే 4,ప్రభాతవార్త:** ఏపి రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 13వ తేదీన మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని మండల న్యాయ సేవాధికార సంస్త ఛైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.సత్యకుమారి తెలిపారు. స్థానిక కోర్టు ఆవరణలో నిర్వహించే అదాలత్ కార్యక్రమంలో రాజీపడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ తగాదాల కేసులు, ప్రిలిటిగేషన్ కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు. కక్షిదారులు వ్యయప్రయాసలకు లోనుకాకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో ప్రత్యక్షంగా హాజరు కావచ్చని చెప్పారు. మరిన్ని వివరాలకు వాట్సాప్ నెం:9492662537ను సంప్రదించాలని కోరారు.

## వ్యవసాయంపై మాట్లాడే అర్హత టిడిపికి లేదు

### - జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య

**పొన్నూరు,మే 4,ప్రభాతవార్త:** వ్యవసాయం దండగ అని చెప్పిన టిడిపి నాయకులకు వ్యవసాయంపై మాట్లాడే అర్హత లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య అన్నారు. మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఐలాండ్ సెంటర్‌లో వ్యవసాయ గిట్టుబాటు ధరలపై ధర్నా నిర్వహించడం సిగ్గు చేటన్నారు. అమరావతి ప్రాంతంలో మూడు పంటలు పండే 35వేల ఎకరాల భూమిని రాజధాని పేరిట లాక్కొన్న టిడిపి నాయకులు ఇప్పుడు రైతులపై కపట ప్రేమను చూపుతూ, ముసలి కన్నీరు కార్చడం ఏంటని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు పేదలను, రైతులను పట్టించుకోని టిడిపి నాయకులు ఇప్పుడు వారిపట్ల చూపుతున్న ప్రేమ ఎలాంటిదో అందరికీ అర్ధమవుతుందన్నారు. టిడిపి నాయకులు ఇదేమి ఖర్మ అనే కార్యక్రమంతో ప్రజల వద్దకు వెళుతుంటే ప్రజలు అసహించుకొంటున్నారన్నారు. రాజధాని ప్రాంతంలో జగన్మోహనరెడ్డి దళితులకు ఇళ్ళ పట్టాలు ఇస్తుంటే ఇన్ బ్యాలెన్స్ తప్పుతుందని దళితుల పట్ల అవహేళనగా మాట్లాడిన చంద్రబాబునాయుడు రేపు అధికారంలోకి రావడానికి దళితులను ఏ విధంగా ఓట్లు అడుగుతారన్నారు. చంద్రబాబునాయుడు అధికారంలో ఉండగా రాజధాని భూములపై చేసిన అక్రమాలపై సిట్ విచారణకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగిందని ఎవరు దోషులో తేలుతుందన్నారు. తప్పు చేసినవారు శిక్ష అనుభవించక తప్పదన్నారు. 2014లో ఇచ్చిన మేనిపెస్టోను అమలు చేశామా..?లేదా..?అనేది ఒకసారి చంద్రబాబు ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. 2019లో ఇచ్చిన మేనిపెస్టోను తు.చ తప్పకుండా అమలు చేసిన ఘనత జగన్మోహనరెడ్డిదన్నారు. రాష్ట్ర ప్రజానీకం మొత్తం మాట తప్పని, మడమ తిప్పని జగన్మోహనరెడ్డి వైపే ఉన్నారన్నారు.



## ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలి

### - ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు,మే 4,ప్రభాతవార్త:** ప్రతి కుటుంబం ఆర్ధికంగా ఎదగాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. మండల పరిధిలోని జడవల్లి గ్రామంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరిగి ఆయా కుటుంబాలకు జరిగిన లబ్దిని వివరించారు. గత ప్రభుత్వాలు పేదల అభివృద్ధిపై శ్రద్ధ పెట్టలేదన్నారు. జగన్మోహనరెడ్డి ప్రజా సంకల్పయాత్రలో ప్రజల సమస్యలను తెలుసుకొని 90శాతం పేదలకు న్యాయం జరిగే విధంగా నవరత్నాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. దీని ద్వారా ఎంతో మందికి లబ్ది చేకూరిందన్నారు. అర్హులెవరైనా ఉంటే వారికి కూడా పథకాలను



అందించాలనే ఉద్దేశంతోనే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి సచివాలయానికి రూ.20లక్షలు కేటాయించి, ఆయా సచివాలయాల పరిధిలో చేపట్టాల్సిన పనులకు వినియోగించే విధంగా ప్రణాళిక రూపొందించి ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వాల పాలనకు, జగన్మోహనరెడ్డి పాలనకు వ్యత్యాసాన్ని గమనించాలని, జగన్మోహనరెడ్డికి మీ అండదండలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ కిలారి వెంకట రోశయ్య, మైనార్టీ కమీషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా, అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము), అమిరినేని సాంబశివరావు, బొద్దులూరి రంగారావు, కొల్లేరు శ్రీనివాసరావు, దేవరకొండ గోపి, పిల్లి మాణిక్యరావు, మాజీ సర్పంచి పిల్లి కోటేశ్వరరావు, గుమ్మడి మరియదాసు, కర్లపూడి భూషణం, జి.శ్రీనివాసరావు, తాడికొండ శ్రీనివాసరావు, కర్లపూడి ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలి: వంగా సాంబిరెడ్డి

కొల్లిపర,మే 4 ప్రభాతవార్త: పంటలు నష్టపోయిన రైతుల వివరాలను నమోదు చేసి దెబ్బతిన్న పంటలను ప్రభుత్వం కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.గురువారం మండల కేంద్రం కొల్లిపర తహశీల్ధార్ కార్యాలయంలో టీడీపీ నాయకులతో కలసి డిప్యూటి తహశీల్ధార్ బాలకృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేసారు.ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మొక్కజొన్న రూ.2 వేలు,పసుపును రూ.10 వేలుకు కొనుగోలు చేస్తుందన్నారు.మొక్కజొన్న,జొన్న,పసుపు పంటలు నీట మునగటంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని..కాబట్టి తెలంగాణ మాదిరిగా మన రాష్ట్రంలో కొనుగోలు చేయాలన్నారు.టార్పాలిన్ పట్టాలను ఉచితంగా ఇచ్చి రైతులను ఆదుకోవాలన్నారు.కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి,టీడీపీ నేతలు గుదిబండి గోవర్ధనరెడ్డి,కంచర్ల అమృతరాజు,బొంతు చంద్రిక,షేక్ రఫీ,విస్సారపు శ్రీను,కోటా మార్కండేయులు,ఆరిమండ వెంకటరెడ్డి.చింతల రాజశేఖర్,జొన్నల నాగిరెడ్డి,యల్లమాటి కిషోర్,షేక్ హేసాన్,వల్లభాపురపు బసవయ్య తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాల గురించి పేదలకు అవగాహన కలిగించాలి

కొల్లిపర,మే 4 ప్రభాతవార్త: ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి సచివాలయ సిబ్బంది పేద ప్రజలకు అవగాహన కలిగించాలని ఎంపిడిఓ శ్రీనివాసులు అన్నారు.గురువారం మండల పరిధిలోని వల్లభాపురం సచివాలయం సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ సచివాలయానికి వచ్చిన ప్రతి ధరఖాస్తును పరిశీలించాలన్నారు.తహశీల్ధార్ నాంచారయ్య మాట్లాడుతూ జగనన్నకాలనీల్లో గృహ నిర్మాణాలను వేగవంతం చేయించాలన్నారు.సమావేశంలో ఉపసర్పంచ్ అవుతు పోతిరెడ్డి,హౌసింగ్ ఏఈ సుబ్బారావు,వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.



## గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలి: మండల వైద్యాధికారి లక్ష్మీసుధ

కొల్లిపర,మే 4 ప్రభాతవార్త: గర్భిణీస్త్రీలు పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలని మండల వైద్యాధికారి లక్ష్మీసుధ అన్నారు.గురువారం మండల పరిధిలోని దంతలూరు గ్రామం అంగన్‌వాడీ కేంద్రంలో డాక్టర్ వైఎస్సార్ కుటుంబ వైద్య విధానం కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారులు గర్భిణీస్త్రీలకు ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా లక్ష్మీసుధ మాట్లాడుతూ గర్భిణీస్త్రీలు ఆరోగ్య సూత్రాలను తప్పనిసరిగా పాటించాలన్నారు.కార్యక్రమంలో ఆరోగ్యవిస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి,హెల్త్ విజిటర్ ఆశీర్వాదమ్మ,వైద్యసిబ్బంది,అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

**పొన్నూరు,మే 4,ప్రభాతవార్త:** ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ముందుకు సాగాలని ఎంపిపి భవనం పద్మలీల గ్రామ సంఘాల అసిస్టెంట్స్‌కు సూచించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం లోకోస్ యాప్‌పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భవనం పద్మలీల మాట్లాడుతూ ఈ ఆధునిక యుగంలో పేపర్‌లెస్ ఉత్తర ప్రత్యుత్తరాలు, కార్యాలయాలకు సంబంధించిన ఫైల్స్ అన్ని నడుస్తున్న తరుణంలో గ్రామ సంఘాల అసిస్టెంట్స్ కూడా ఆయా సంఘాలకు సంబంధించిన సభ్యుల పూర్తి వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలన్నీ నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి చేరుతున్న సందర్భంలో వారి యొక్క వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. ఎపిఎం అత్తలూరి గోపి మాట్లాడుతూ ఇకపై దేశ వ్యాప్తంగా ఒకే యాప్‌లో మహిళా సంఘాల సభ్యుల లావాదేవీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి విఓఎ సంఘం సభ్యుల వివరాలు, సంఘ వివరాలు పారదర్శకంగా నమోదు చేయాలన్నారు. గతంలో ఒక్కక్కరు ఒక్కో యాప్‌లో డేటాలను నమోదు చేయడం ఉండేదన, ఇక మీదట అందరికీ ఒకే యాప్‌ను కేటాయించడం జరిగిందన్నారు. నాలుగు రోజులపాటు శిక్షణ పొందిన అనంతరం అసిస్టెంట్‌లు ఫీల్డ్ లెవల్‌లో వివరాలను నమోదు చేసేందుకు వెళ్ళాలన్నారు. పొదుపు సంఘాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న ఆర్ధిక రుణాలపై పారదర్శకంగా ఉండేవిధంగా లోకోస్ యాప్ అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు విజయలక్ష్మి పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# భాస్కరరావుకు పలువురు ఘననివాళి



చిలకలూరిపేట, మే4, ప్రభాతవార్త: సూరవరపుపల్లి గ్రామంలో గురువారం ఇటీవల మృతిచెందిన బందారుపల్లి భాస్కరరావు పెద్దకర్మను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు, కృష్ణ,గుంటూరు,ఎన్టీఆర్ జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్, చీరాల నియోజకవర్గ శాసనసభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తిలు పాల్గొని భాస్కరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

# అల్లూరి జయహే: 100కు చేరిన స్మారక ఉపన్యాసాలు

చిలకలూరిపేట,మే4,ప్రభాతవార్త: అల్లూరి సీతారామరాజు, నేతాజీ సుభాష్‌చంద్రబోస్‌లు జన్మించి 125 సంవత్సరాలు పూర్తిఅయిన సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలొడ్డిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ రెండు తెలుగు రాష్ట్రాలలో 125 విద్యాసంస్థలలో అల్లూరి జయహే 125 ప్రసంగాలు పూర్తి చేయాలన్న తలంపుతో సిఆర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్, చరిత్రోపన్యాసకులు తోటకూర వెంకటనారాయణ సంకల్పించారు.



వేలాది మంది విద్యార్థులతో మమేకమైన ఈ అధ్యాపకుడికి విశ్రాంతి లేదు. ఉద్యోగ విరమణ ఎన్నడు అడ్డుకాలేదు. ఉద్యోగంలో ఉన్నప్పుడు ఎంత శ్రద్ధగా పాఠాలు భోదించాడో పదవీ విరమణ చేసిన తరువాత కూడా అంతకంటే శ్రద్ధగా మరింత ఇష్టంగా భారత స్వాతంత్రోద్యమ చరిత్రను వివరిస్తున్నారు. ఈ పాఠాలు పరీక్షల కోసం కాదు. పరిపూర్ణ జీవితం కోసం, స్వాతంత్ర్యం విలువలను విద్యార్థులకు తెలియచెప్పడం కోసం, చరిత్ర అధ్యాపకునిగా పనిచేసి పదవీ విరమణ చేసి 13 సంవత్సరాలు పూర్తయింది. అయినప్పటికి విశ్రాంతి తీసుకోకుండా స్వాతంత్ర్యయోధుల స్మరణే అంటూ అల్లూరి జయహే కార్య క్రమాన్ని రోటరి జిల్లా 3150 సహకారంతో మొదలుపెట్టారు. చిలకలూరిపేట రోటరిక్లబ్‌కు అధ్యక్షుడిగా పనిచేసిన తోటకూర వెంకటనారాయణ ఇప్పటివరకు 100 విద్యాసంస్థలలో 100 అల్లూరి జయహే కార్యక్రమాలను నిర్వహించారు. 2022 ఆగస్టు 22 నాటికి అల్లూరి సీతారామరాజు చి ంతపల్లి పోలీస్‌స్టేషన్‌పై దాడిచేసి 100 సంవత్సరాలు పూర్తిఅయ్యాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని అదేరోజు అల్లూరి జయహే కార్యక్రమాన్ని సీతారామరాజు పూర్వికుల గ్రామమైన బొప్పూడి గ్రామంలో ప్రారంభించారు. 100వ కార్యక్రమాన్ని ఇటీవల గుంటూరు నగరంలోని కమ్మజనసేవాసమితి బాలికల వసతి గృహంలో 1500 మంది విద్యార్థుల సమక్షంలో అద్భుతంగా నిర్వహించారు. వెంకట నారాయణ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఉత్తేజపూరితంగా వివరిస్తున్నప్పుడు విద్యార్థులనుండి, ఉపాధ్యాయులనుండి అనూహ్యమైన స్పందన లభించింది. 8,9,10 ఇంటర్, డిగ్రి, ఇంజనీరింగ్, ఫార్మశి కళాశాలలో ఈ ప్రసంగాలను వెంకటనారాయణ చేశారు. ఇప్పటివరకు గుంటూరు, ప్రకాశం, పల్నాడు, బాపట్ల జిల్లాలలో పలు ప్రాంతాలలో 72 రోజులపాటు 2,781 కిలోమీటర్లు ప్రయాణించి షుమారు 19వేల మంది విద్యార్థులకు అల్లూరి జయహే చరిత్రను వివరించారు. మిగిలిన 25 కార్యక్రమాలను తెలంగాణా రాష్ట్రంలోని ఖమ్మం, వరంగల్, లక్సెట్టిపేట, హైదరాబాద్ తదితర ప్రాంతాలలో నిర్వహించే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. ఈ కార్యక్రమాలకు ప్రోత్సాహన్ని ఇస్తున్న రోటరి 3150 జిల్లా గవర్నర్ తాళ్ల రాజశేఖరరెడ్డి, చిలకలూరిపేట రోటరిక్లబ్ సభ్యులకు కృతజ్ఞాభివందనాలు తెలియచేశారు.

# 'టిడ్కో' లబ్దిదారులకు సదుపాయాలు కల్పించండి : చైర్మన్ షేక్ రఫాని



చిలకలూరిపేట, మే4, ప్రభాతవార్త: పట్టణంలోని పేదలకు 52 ఎకరాలలో నిర్మించిన టిడ్కో గృహల లబ్దిదారులకు కావలసిన సదుపాయాలు కల్పించాలని మెప్మా అధికారులను మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అదేశించారు. గురువారం సాయంత్రం మున్సిపల్ కౌన్సిల్ హాలులో టిడ్కో గృహలు, జగనన్న కాలనీకి సంబందించి మెప్మా సిఓలు, ఆర్‌పిలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ సిహెచ్ గోవిందరావు, మెప్మా సిఎంఎం మాలతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ జగనన్న కాలనీలోని ఇళ్లకి సంబందించి లబ్దిదారులకు బ్యాంకులలో అకౌంట్లు ఓపెన్ చేయించి ఇండ్ల నిర్మాణానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మెప్మా సిబ్బందిన ఆదేశించారు. వీటికి సంబందించి ఏదైనా సమాచారం కావాలంటే తనను కలవాలని కమీషనర్ తెలిపారు.

# బ్రహ్మంగారి ఆలయ నిర్మాణానికి మునిసిపల్ చైర్మన్ శంకుస్థాపన



చిలకలూరిపేట,మే4,ప్రభాతవార్త: పట్టణంలోని గడియారస్థంభం సెంటర్‌వద్ద గురువారం బ్రహ్మంగారి గుడి నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్‌తో పాటు వైసిపి నాయకులు ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విఘ్నేశ్వర ఆలయంలో హుండీ చోరీ: సుమారు రూ 60వేలు అపహరణ

నాదెండ్ల, మే4, ప్రభాతవార్త: నాదెండ్ల గ్రామ పరిదిలో ఉన్న శ్రీ నందికుంట విఘ్నేశ్వర ఆలయంలో గురువారం తెల్లవారుఝామున గుర్తు తెలియని వ్యక్తులు ఆలయం గేటు తాళాలు పగులగొట్టి లోపలకు ప్రవేశించారు. అనంతరం హుండీని పగులగొట్టి దానిలో ఉన్న షుమారు రూ60వేల నగదును దోచుకొని వెళ్లారని నాదెండ్ల పోలీస్ స్టేషన్‌లో దేవాదాయ శాఖ ఈఓ తులసీదాస్ గురువారం పిర్యాదు చేశారు.



# లండన్‌లో డిగ్రీ అందుకున్న డాక్టర్ మధులతకు సత్కారం



చిలకలూరిపేటటౌన్, మే4, ప్రభాతవార్త: పట్టణానికి చెందిన ప్రముఖ మానసిక వైద్యురాలు ప్రతిష్టాత్మకమైన రాయల్‌కాలేజ్ ఆప్ గైనకాలజి లండన్‌నందు ఇటీవల ఆర్‌సిఓజి డిగ్రీని అందుకొని స్వదేశానికి తిరిగివచ్చిన డాక్టర్ వై మధులతను వైఎంసిఎ ఆధ్వర్యంలో గురువారం సంస్ధ నాయకులు చుక్కా విన్సెంట్‌పాల్, కె రామ్మోహన్‌రావులు సత్కరించారు.

# నేడు బొప్పూడి బాజీబాబా ఉరుసు

చిలకలూరిపేట,మే4,ప్రభాతవార్త: మండలంలోని బొప్పూడి గ్రామంలో వేంచేసియున్న హాజరత్ సయ్యద్ బాజీబాబా 40వ ఉరుసు మహోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహిస్తున్నట్లు దర్గా ముజావర్ బాల సైదాబాబు, అభివృద్ధి కమిటి సభ్యులు బాజీ షహీద్ బ్యాటరివర్క్స్ షేక్ ఖాజాలు తెలిపారు. శుక్రవారం వేకువజామునుంచే ఉరుసు ఉత్సవాలు ప్రారంభమ వుతాయన్నారు. ఈ ఉరుసు చూడటానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందుల లేకుండా అన్ని ఎర్పాట్లు చేసినట్లు వారు వివరించారు. దూర ప్రాంతాలనుండి వచ్చే భక్తులకోసం అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఎర్పాటు చేసినట్లు వారు వివరించారు. శుక్రవారం రాత్రి బొప్పూడి గ్రామంనుంచి బాబావారి గంధం బయలుదేరి గ్రామంలోని ప్రధాన వీధులలో ఊరేగింపు ఉంటుందన్నారు. దర్గా వద్ద ఖురాన్‌బోధన, నమాజ్ తదితర ఆధ్యాత్మిక కార్య క్రమాలతో భక్తులు జాగారం చేస్తారన్నారు. శనివారం తెల్లవారుజామున గంధం దర్గాకు చేరుకుంటుందని ముజావర్‌ల ఆధ్వర్యంలో బాబావారికి దీపారాధన నిర్వహిస్తామన్నారు. అనంతరం గంధం, ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేయనున్నట్లు వారు తెలిపారు.



# పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పర్యటన

**నరసరావుపేట టౌన్, మే 4 ప్రభాతవార్త :** పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం పర్యటించారు. స్ధానిక 24వార్డులోకొలువై ఉన్న ప్రసన్నాంజనేయ స్వామి ఆలయాన్ని ఈ సందర్భంగా ఆయన సందర్శించారు. ఆలయ 5వ వార్షికోత్సవం నిర్వహిస్తున్న కమిటి సభ్యులకు, స్ధానిక పెద్దలకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి అభినందనాలు తెలిపారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు తొలుత ఆలయ అర్చకులు, కమిటి సభ్యులు ఘనంగా స్వాగతం తెలిపారు. ఆంజనేయస్వామి అశీస్సులతో నియోజకవర్గంలోని ప్రజలకు సుఖ, సంతోషాలు ఎల్లవేళాల ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అకాంక్షించారు. కార్యక్రమంలో ఆయనవెంట ఎంపిపి మూరబోయిన శ్రీనివాసరావు, పూనూరి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ

**నరసరావుపేట టౌన్, మే 4 ప్రభాతవార్త :** ఎస్‌ఎస్‌అండ్‌ఎన్ కళాశాలలో గురువారం పేద, ప్రతిభ ఉన్న విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణి కార్య్రకమం నిర్వహించారు. కళాశాలకు చెందిన 1986089 బిఎస్‌సి (ఎంపిసి) పూర్వ విద్యార్ధి పుట్టా శ్రీనివాసరావు ఈ కార్యక్రమానికి తనవంతు సహాయం చేసారు. కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయకుమార్, నాగసరపు సుబ్బారాయగుప్తాముఖ్య అతిథిలుగా పాల్గొని విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణి చేసారు. ఈ ఏడాది బిఎస్‌సిలో ఫైనల్ ఇయర్ ప్రథమ, ద్వితీయ, తృతీయస్ధానంలో అత్యధిక మార్కులు సాధించిన చిన్న పెద్దన్న, పి ఆంజనేయులు, ఐ నాగమణిలకు నగదు అవార్డులు అందించారు. పూర్వ విద్యార్ధులను కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయకుమార్, నాగసరపు సుబ్బారాయగుప్తాలు అభినందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్ధులు ఏఏ మధు కుమార్, ఎస్ ప్రసాద్, సిహెచ్ రమణ, ఎం శివ రామకృష్ణ, సీతరామయ్యలతో పాటు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# భావన విద్యార్థులకు అత్యధిక మార్కులు

**నరసరావుపేట టౌన్, మే 4 ప్రభాతవార్త :** పట్టణంలోని భావన ఐఐటీ–నీట్ అకాడమి కళాశాల విద్యార్ధులు సీనియర్ ఇంటర్ పరీక్ష ఫలితాలలోఅత్యధిక మార్కులు సాధించారు. వివరాలను కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గొంటు రామచంద్రారెడ్డి, డైరెక్టర్ మైనీడి శ్రీనివాసరావు, సిహెచ్ పుల్లారావు, చేకూరి కోటేశ్వరరావులు తెలిపారు. తమ విద్యా సంస్ధలో 1000మార్కులకు అత్యధికంగా 986 మార్కులను కుంచపుశ్రీలక్ష్మి, 984 మార్కులు కొత్త కావ్యలు, 983మార్కులు టి ఝాన్సీలక్ష్మి, పి తనిష్క, 982ను కె అఖిల, 979 మార్కులను కొల్లి వసంతి, ఏలూరి అశ్రిత్‌లు సాధించరని తెలిపారు. 977 మార్కులు కె కృష్ణవేణి,975 మార్కులు తోట రామసుబ్బులు, 974 మార్కులు గంగుల అనూష,973 మార్కులు పేరం రాజశ్రీ, 971 మార్కులు కంటు లావణ్య, 970 మార్కులను యస్ రాధా, కె జయశ్రీలు సాధించారు. వారిని ప్రిన్సిపాల్ గొంటు రామచంద్రారెడ్డితో పాటు డైరెక్టర్‌లు మైనీడి శ్రీనివాసరావు, సిహెచ్ పుల్లారావు, చేకూరి కోటేశ్వరరావులు అభినందించారు. ఐఐటీ,నీట్ పరీక్షలలో తమ విద్యార్ధులు అత్యధిక ర్యాంక్‌లు, సీట్లు సాధిస్తున్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు. తమ విద్యా సంస్ధ విజయాలకుసహకారం అందిస్తున్న విద్యార్ధులకు తమను ప్రోత్సాహం అందిస్తున్న తల్లి దండ్రులకు కృతఘ్నతాలను ఈ సందర్భంగా వారు తెలిపారు.



# నియోజకవర్గంలో డాక్టర్ అరవిందబాబు పర్యటన

**నరసరావుపేట టౌన్, మే 4 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో గురువారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు పర్యటించారు. స్ధానిక ప్రశాంతి నగర్‌లోని ఆంజనేయస్వామి ఐదో వార్షికోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ కమిటి సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం ఆయన మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురిసి రైతులతో పాటు సమాజంలో అన్ని వర్గాల వారు సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.



**మృతుని కుటుంబానికి డాక్టర్ అరవిందబాబు పరామర్శ...**

మండలంలోని అల్లూరివారిపాలెం గ్రామంలో మృతి చెందిన జేమ్స్ కుటుంబసభ్యులను గురువారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్‌చదలవాడ అరవిందబాబు పరామర్శించారు. కుటుంబసభ్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. హత్యాకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేసారు. పోలీస్ అధికారులు తక్షణమే స్పందించి జేమ్స్‌కు రక్షణ కల్పించి ఉంటే ఈ సంఘటన జరిగేది కాదని అన్నారు. వారికుటుంబానికి అండగా నిలుస్తుమని ఈ సందర్భంగా డాక్టర్ అరవిందబాబు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాలలో రైతుల పరిస్దితి దయనీయంగా ఉంది

**నకరికల్లు, మే 4 ప్రభాతవార్త :** గ్రామాలలో రైతుల పరిస్దిత దయనీయంగా ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాదర్శి కనుమూరి బాజిచౌదరి, జిల్లా ఉపాధ్యాక్షులు నాగోతు శౌరయ్యలు అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో వారి నాయకత్వంలో టిడిపి నాయకులు పంట పొలాలను పరిశీలించారు. స్ధానిక రైతులతో వారు మాట్లాడారు. పంటల నష్టలను అడిగి తెలుసుకున్నారు. వారికి ధైర్యం చెప్పి రైతులతరుపున ప్రభుత్వం పై నష్ట పరిహారం వచ్చేందుకు పోరాటం చేస్తామని తెలిపారు. అనంతరం నాయకులు శౌరయ్య, బాజీ చౌదరి మాట్లాడారు. మండలంలోని కండ్లకుంట, తురకపాలెం, దేచవరం తదితర గ్రామాల్లో పంట నష్టం వర్షాల వలన అధికంగా ఉందన్నారు. ప్రభుత్వం వారిని అదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పెట్టిన పెట్టుబడులు రైతులకు వచ్చే పరిస్దితి లేదని తెలిపారు. రైతు భరోసా కేంద్రాలు, వ్యవసాయా శాఖ అధికారులు, వైకాపా మం త్రులకు కనీసం పంట నష్టలను తెలుసుకునే తీరిక లేకుండా పోయిందన్నారు. రైతుల సమస్యలు,నష్టలను అంచనా వేసేందుకు సైతం ప్రభుత్వం చొరవ చూపక పోవటం అన్యాయమని, వారిని అదుకోకుంటే రైతులతో కలిసి ఆందోళన చేస్తామని నాయకులు నాగోతు శౌరయ్య, బాజి చౌదరిలు హెచ్చరించారు.



# మెడి అసిస్ట్ సంస్ధలో 43మంది కృష్ణవేణి డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగాలు

**నరసరావుపేట, మే 4 ప్రభాతవార్త :**

మెడి అసిస్ట్ సంస్ధలో 43మంది కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్ధులు ఉద్యోగులు సాధించారు. వివరాలనుకళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. తమ కళాశాలలో మెడి అసిస్ట్ ప్రతినిధులు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలకు120మంది విద్యార్ధులు హాజరు కావటం జరిగిందన్నారు. వారలో 43మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయని తెలిపారు. ఎంపికైన విద్యార్ధులకు వార్షిక వేతనం రూ.2.24 లక్షలు ఉంటుందని తెలిపారు. డిగ్రీ అనంతరం విద్యార్ధులు ఉద్యోగాలలో చేరాటం జరుగుతుందన్నారు. విద్యార్ధులను కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, డైరెక్టర్ నాసరయ్య, అధ్యాపకులు అభినందించారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య.

ఈపూరు,మే4,ప్రభాతవార్త: అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని నల్గొండతండాలో గురువారం చోటు చేసుకుంది. బంధువులు పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన రైతు రమేష్‌నాయక్‌కు అప్పులు అధికమవడంతో భార్యతో మనస్పర్ధలు ఏర్పడి పుట్టింటికి వెళ్లింది. అప్పుల బాధ, భార్య వదిలి వెళ్లిందనే మనోవేధనకు గురై రమేష్‌నాయక్ (33) అగ్నిగుండాల సమీపంలోని నాగార్జునసాగర్ ప్రధాన కుడి కాలువ డీప్‌కట్‌లో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి ముగ్గురు పిల్లలు కలరు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఈపూరు ఎస్ఐ వెంకట్రావు తెలిపారు.

# వేసవి సంగీత శిక్షణా తరగతులు ప్రారంభం

**వినుకొండ,మే4,ప్రభాతవార్త:** స్థానిక కొత్తపేటలోని ప్రతిభ గాన కళా శిక్షణా కేంద్రం నందు ఈ నెల 6వ తేది నుంచి సంగీత శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు పి. రాజు ఒక ప్రకటనలో తెలిపారు. 7 సంవత్సరాలు దాటిన ఔత్సాహికులు ఎవరైనా తరగతులకు హాజరు కావచ్చన్నారు. పూర్తి వివరాలకు సెల్: 9676259830 సంప్రదించాలని కోరారు.

# ఘనంగా లక్ష్మీనరసింహస్వామి జయంత్యుత్సవం

**ఈపూరు,మే4,ప్రభాతవార్త:** మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జీ.వీ ఆంజనేయులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి కోరుకున్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు రావర్ల జగ్గారావు, హనుమయ్య, నరసింహారావు, వెంకట్రావు, శ్రీనివాసరావు, కోటయ్య, నరసయ్య, కృష్ణయ్య, గోవిందరాజులు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



**వినుకొండ.:** స్థానిక కొండమెట్ల వద్ద వేంచేసి ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి జయంతి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. 108 మహిళలు 108 పోయేలతో పొంగల్ తయారు చేసి స్వామివారికి అర్పించారు. పాల్గొన్న భక్తులకు స్వామివారి ప్రసాదం, అన్నదానం అందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు మాల్యాద్రి, నరసింహారావు, నరేంద్ర, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం

యడ్లపాడు, మే 4, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఉన్నవ గ్రామంలో వెలసిన శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం 6వ తేది శనివారం నిర్వహించటం జరుగుతుందని అలయ నిర్వాహకులు బింజు బుల్లెయ్య,శివనాగేంద్రమ్మ తెలిపారు. ఈ సందర్భంగా వారు వివరిస్తూ 5వ తేది శుక్రవారం సాయంత్రం స్వామివారి గ్రామోత్సవం నిర్వహించటం జరుగుతుందని, 6వ తేది ఉదయం పది గంటలకు స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహించటం జరుగుతుందని, అనంతరం అన్న సంతర్పణ కార్యక్రమం ప్రారంభమవుతుందని, కావున భక్తులు స్వామివారి కళ్యాణోత్సవాలలో పాల్గొన్ని స్వామివారి తీర్ధప్రసాదాలను స్వీకరించాలని కోరుతున్నామని తెలిపారు.



# జనసైనికుడికి ఆర్థికసాయం



యడ్లపాడు, మే 4, ప్రభాతవార్త : మండల పరిధిలోని కొండవీడు గ్రామానికి చెందిన యనగందుల శివరామకృష్ణ అనే జన సైనికుడు అప్పుల బాధతో అత్మహత్య యత్నం ప్రయత్నం చేయటం జరిగింది. విషయం తెలుసుకున్న ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి తోట రాజ రమేష్ వారి కుటుంబ సుభ్యులను పరామర్శించి చిలకలూరిపేట జనసేన పార్టీ తరపున అతనికి 15వేల అర్ధిక సహాయాన్ని గురువారం అందజేయటం జరిగింది. ఈ సందర్భంగా అయన వివరిస్తూ రానున్న కాలంలో వారికి చిలకలూరిపేట జనసేన పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు షేక్ మునీర్ హజన్, యడ్లపాడు మండల ప్రధాన కార్యదర్శి పాపన హనుమంతరావు, ఎనగందుల వీరాంజి, నాని, సీతయ్య, స్టీల్ అంజి, సూర్య, సాయి, వెంకటేష్, కరిముల్లా తదితర మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో నిరుద్యోగానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**-టిడిపి జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు**

**నరసరావుపేట, మే 4 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో యువతకు ఉపాధి లేకపోవటానికి, నిరుద్యోగం పెరగాటానికి వైకాపా ప్రభుత్వం పూర్తి బాధ్యతవహించాలని టిడిపి జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు అన్నారు. గురువారం స్ధానిక జిల్లా పార్టీ కార్యాలయంలో నియెజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్‌చదలవాడ అరవిందబాబు పార్టీ నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టిడిపి హాయంలో 6లక్షల ఉద్యోగాలు ఇవ్వటంజరిగిందన్నారు. ఉద్యోగం లేకపోతే వారికి నిరుద్యోగభృతి ఇచ్చామని గుర్తు చేసారు. ఉపాధి లేక పోవటంతో మత్తు పదార్ధలకు, వ్యసానాలకు యువత అలవాటు పడుతున్నారని తెలిపారు. దేశంలో అత్యధికంగా గంజాయి వంటివి ఏపి నుండి సరఫరా అవుతున్నాయని నివేదికలు రావటం జరిగిందన్నారు. టిడిపి హాయంలో 35శాతం నిరుద్యోగం ఉంటే నేడు అది 70శాతం మించి పోయిందన్నారు. అదే విధంగా అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించి అదుకోవాలని టిడిపి జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు డిమాండ్ చేసారు. డాక్టర్ అరవిందబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో అధికార పార్టీ హత్యా రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. అలవాల, అల్లూరివారిపాలెం, వరవకట్టలలో జరిగిన హత్యాలు వెనుక అధికారపార్టీ హస్తం ఉందన్నారు. అదే విధంగా ఇసుక, మద్యం, గంజాయి, మట్టి అక్రమాలు పెరిగాయనివిమర్శించారు. రానున్న ఎన్నికలలో ఖచ్చితంగా ప్రజలు బుద్ధి చెప్పుతారని ఈ సందర్భంగా డాక్టర్ అరవిందబాబు అన్నారు. సమావేశంలో పార్టీనాయకులు కొట్టా కిరణ్, జగ్గారావు, గొట్టిపాటి జనార్ధన్‌బాబు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ప్రత్యేక పూజలు

**నరసరావుపేట, మే 4 ప్రభాతవార్త :**

ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జంగమహేశ్వరపురంలోని భూసమేత యాదాద్రి నరసింహస్వామి ప్రతిష్ట కార్యక్రమలో ఆయన పాల్గొన్నారు. ఆలయ కమిటి సభ్యులు తొలుత ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. నరసింహస్వామి ఆలయంతో పాటు మదేలయ స్వామి, రాముల వారి దేవాలయాలను ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఈ సందర్భంగా స్వామి వారి శేషవస్త్రాలు, తీర్ధప్రసాదాలు అందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ స్వామి వారి అశీస్సులతో ప్రజలు అందరూ పాడి పంటలు, సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు దేవుని దయతో సియం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమం అందిస్తున్నారని, ఆయనకు ప్రజలు తోడుగా ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరుకున్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు ఉన్నారు.



# ఆటపాటలతో వ్యాయామం..



చిన్నారుల ఎదుగుదలకు పోషకాహారం మాత్రమే కాదు.. ఆటపాటలతో వ్యాయామం కూడా ముఖ్యం మరి ఆ వ్యాయామాలను చేయించాలంటే పెద్ద వాళ్లు.. పిల్లలతో కలిసి అడుగేసి ఉత్సాహాన్ని నింపాల్సిందేనని సూచిస్తున్నారు నిపుణులు.

శారీరక సామర్థ్యంపై పిల్లలకు అవగాహన కలిగించడం సులువు కాదు. అందుకే.. డ్యాన్స్‌లా చేయిస్తే ఆసక్తిగా ముందు కొస్తారు. అది వ్యాయామంగా మారి వారి కండరాలు బలోపేతమవుతాయి. ఆన్‌లైన్‌లో డ్యాన్స్ తరహాలో పలు వ్యాయామ తరగతులు నిర్వహిస్తున్నారు. పెద్దలు కూడా వారితో అడుగు కదిపితే, పిల్లల్లోనూ ఉత్సాహం పెరుగుతుంది. దాంతో ఇద్దరికీ శారీరక, మానసికారోగ్యం. ఆరద్యంగా పిల్లలను వ్యాయామం చేయమని.. పెద్దవాళ్లు టివి ఎదుటో, ఫోన్లతోనో కూర్చోకూడదు. ఆరోగ్యకరమైన అలవాట్లను చిన్నారులు పెద్దవాళ్ల నుంచే నేర్చుకుంటారు. కుటుంబసభ్యులంతా కలిస్తే ఆ ఉత్సాహమే వేరు. ప్రతి ఆటా, డ్యాన్స్‌లోనూ పిల్లలనే నాయకత్వం వహించమంటే చాలు. ఇక వెనుకడుగు వేయరు. కొత్తగా .. ఆటపాటలతో మొదలైన వ్యాయామాలు నెమ్మదిగా కొత్త విషయాలవైపు మరలేలా పిల్లలను ఉత్సాహపరచాలి. సైకిల్ తొక్కడం లేదా ఈత, టెన్నిస్, ఫుట్‌బాల్ వంటివి నేర్చుకునేలా ప్రోత్సహించాలి. ఇవి వారిలో శ్రద్ధను పెంచుతాయి. ఆటల్లో చిన్నచిన్న పోటీలు పెట్టి బహుమతులను అందించాలి. వీటిల్లో పెద్దవాళ్లు కూడా పాల్గొంటే అందరికీ ఆరోగ్యం, సంతోషం. బంధాలూ బలపడతాయి. ❑

# పిల్లల కథల ఎటిఎం !




పఠనం ఒక మానసిక వైద్యం లాంటిది. అందుకే కాస్త ఒత్తిడిగా అనిపించినప్పుడు మనకు నచ్చిన పుస్తకం చదివి రిలాక్సవుతుంటాం. అయితే మామూలుగానే అయినా, సబ్జెక్టుల్లో భాగంగానే అయినా.. ఓ పెద్ద పుస్తకం చదవడానికి పిల్లలు నీరసించిపోతారు. విషయమంతా సరళంగా, చిన్న కథ రూపంలో ఉంటే ఎంత బాగుంటుందో అనుకునే వారూ ఎక్కువే! సరిగ్గా ఇలాంటి ఆలోచనే చేశారు. హైదరాబాద్‌కు చెందిన అపర్ణా విశ్వనాథమ్. ఈ క్రమంలోనే తన టీమ్‌తో కలిసి 'స్టోరీ బాక్స్' (లైబ్రరీ సొల్యూషన్స్) ను రూపొందించారామె. కథలు, గేయాలు, ఆసక్తికర విశేషాలు, పూజిల్స్.. ఇలా సమాచారమంతా చిన్న బాక్స్‌లో పొందుపరిచి.. మనకు కావాల్సింది ఎంచుకోగానే క్షణాల్లో ప్రింట్ వచ్చేలా చిన్నారుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నారు. పిల్లల్లో పఠనాసక్తిని, అదే సమయంలో విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించే లక్ష్యంతోనే దీన్ని రూపొందించామంటోన్న అపర్ణ. తన 'స్టోరీ బాక్స్' ప్రయాణాన్ని తెలుసుకుందాం..

నేను పుట్టి పెరిగిందంతా హైదరాబాద్‌లోనే! ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ చేశాము. ఆపై 'ఐఐఎం-కలకత్తా'లో 'ఫైనాన్స్-ఎకనామిక్స్' విభాగాల్లో గ్రాడ్యుయేషన్ పూర్తిచేశా. చదువు పూర్తయ్యాక 'ఫిలిప్స్ ఇండియా', 'ఇక్రా'.. వంటి సంస్థల్లో సుమారు 10 ఏళ్ల పాటు పనిచేశా. ఆపై కొన్నేల్లపాటు పలు సోషల్ ఎంటర్‌ప్రైజెస్‌కు కన్సలెంట్స్‌గా విధులు నిర్వర్తించా.

**ఎన్జీవోతో మొదలుపెట్టి....** కొన్నేళ్ల తర్వాత విద్యారంగంలోకి అడుగుపెట్టిన నేను. 2016లో నా స్నేహితులతో కలిసి 'బుక్‌మార్క్ ట్రస్ట్' పేరుతో ఓ సైన్స్ సెంటర్‌ను ఏర్పాటుచేశా. పిల్లలకు సైన్స్ మోడల్స్‌ను పరిచయం చేసి.. వాటి ద్వారా ప్రయోగాత్మకంగా ఈ సబ్జెక్టును నేర్పించడమే దీని వెనకున్న ముఖ్యోద్దేశం. సైన్స్ మోడల్స్‌తో మొదలుపెట్టి విండ్స్ స్కల్ప్చర్స్ కూడా డిజైన్ చేశాం. ఏరో డైనమిక్ ఫోర్సెస్ ఉపయోగించి తయారుచేసిన ఈ విండ్స్ స్కల్ప్చర్స్‌తో పిల్లలు సరదాగా అడుకుంటూనే.. సైన్స్‌ని సులభంగా నేర్చుకోగలుగుతారు. మరోవైపు ఇవి ఆ ప్రదేశానికి అందాన్నీ జోడించగలుగుతాయి. ప్రస్తుతం హైదరాబాద్ కర్నూలు, ముంబయిల్లో పలు చోట్ల ఇవి అందుబాటులో ఉన్నాయి.

**సవాళ్లకు సవాలుగా..** ఇలా ఎన్జీవో విధుల్లో నిమగ్నమై ఉన్నప్పుడే.. పుస్తక పఠనం విషయంలో పిల్లలు ఎదుర్కొంటున్న పలు సమస్యల్ని గుర్తించగలిగా.



చాలామంది పిల్లలకు స్కూళ్లలో గ్రంథాలయాలు అందు బాటులో లేవు. ఒకవేళ ఉన్నా అన్ని రకాల పుస్తకాలు అందులో దొరక్కపోవచ్చు. అందరూ వాటిని కొనలేకపోవచ్చు. కొందామనుకున్నా ఏది కొనాలో తెలియని పరిస్థితి. దీనికి తోడు చిన్నారులకు పెద్ద పెద్ద గ్రంథాల్లాంటి పుస్తకాలు చూస్తే భయం, బోరింగ్! ఇలా ఇవన్నీ వారిని పఠనంపై అసక్తి కొరవడేలా చేస్తున్నాయని నాకు అర్థమైంది. ఇలా కాకుండా.. రోజుకో చిన్న కథ చొప్పున వారితో చదివిస్తే.. కొన్నాళ్లకు పఠనం అలవాటవుతుంది. ఆపై పెద్ద పుస్తకాలు చదవడానికీ పిల్లలు వెనకడుగు వేయరనిపించింది. పైగా పఠనం వల్ల విద్య, సామాజికంగా, కెరీర్ పరంగా వివిధ అంశాల గురించి అవగాహన పెరగడమే కాదు. తమ చుట్టూ జరిగే ప్రతి విషయాన్నీ సులభంగా అర్థం చేసుకునే నేర్పు పిల్లల్లో పెరుగుతుంది. సరిగ్గా ఈ ఆలోచనలతో ఉన్నప్పుడే ఫ్రాన్స్‌లో ఉన్న 'స్టోరీ మెషీన్' గురించి ఓ ఆర్టికల్ చదివాను. ఐడియా నచ్చింది. ఈ ఆలోచనకు మరింత పదును పెట్టగా వచ్చిన అంతిమ ఫలతమే ఈ 'సోరీ బాక్స్'. 2020లో దీనికి అంకురార్పణ చేశాం.

**బటన్ నొక్కితే కథ సిద్ధం...** చూడ్డానికి చిన్న పెట్టెలా ఉండే దీన్ని సమాచార/సాహిత్య ఎటిఎంగా చెప్పుకోవచ్చు. ఇందులో కొన్ని ఆప్షన్లుంటాయి. కథ/గేయం, బుక్స్ ఇన్ పార్ట్స్, ఫ్యాక్ట్స్, పజిల్స్ అనే నాలుగు ఆప్షన్లుంటాయి. డిఫికల్టీ లెవెల్ ప్రకారం గ్రేడ్ చేసుకున్నాక ఎంచుకున్న ఆప్షన్లుంటాయి. డిఫికల్టీ ప్రకారం గ్రేడ్ చేసుకున్నాక ఎంచుకున్న ఆప్షన్‌ను బట్టి క్షణాల్లో ప్రింట్ వచ్చేస్తుంది. ఇక ఇందులోని ప్రతి ఆప్షన్‌ని పిల్లల సబ్జెక్టులకు అనుసంధానం చేస్తూ కంటెంట్‌ని రూపొందిస్తున్నాం. అంతేకాదు.. ప్రింట్ కోసం ఉపయోగించే పేపర్ దగ్గర్నుంచి ప్రింటర్ దాకా.. పర్యావరణ హితంగా ఉండేలా జాగ్రత్తపడుతున్నాం. మా 'సోర్టరీ బాక్స్'తో మీకు కావాలినుకున్నా సమాచారాన్ని/ సాహిత్యాన్ని ఏ భారతీయ భాషలోనైనా క్షణాల్లో ప్రింట్ తీసుకోవచ్చు. ఇక నెలరోజులకోసారి రిమెట్ ద్వారా ఆయా చోట్ల ఉన్న స్టోరీ బాక్సుల్ని అప్‌డేట్ చేస్తాం. ❑

# లాంగ్ జర్నీలో జుట్టు జాగ్రత్తలు

రయ్‌మంటూ బైక్ మీద రోడ్డు ట్రిప్ వెళ్లడం, ఎక్కువ దూరం ప్రయాణించడం థ్రిల్లింగ్‌గా ఉంటుంది. అయితే అన్ని ప్రాంతాల్లో ఒకే వాతావరణం ఉండదు. ఎక్కువ సమయం తడి, పొడి గాలులు, ఎండకు ఎక్స్‌పోజ్ అవడం వల్ల చర్మం, కేశాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. కాబట్టి బైక్‌పై



లాంగ్ జర్నీకి వెళ్లేవారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటంటే...

**చర్మం రక్షణం..** ▸ ఎండలు పెరుగుతున్న సమయం ఇది. ఎక్కువ సమయం ఎండలో ప్రయాణించడం వల్ల చర్మం మీద దద్దుర్లు ఏర్పడడం, చర్మ కణజాలం దెబ్బతినడం, చర్మం రంగు మారడం వంటివి సాధారణం. అలాంటప్పుడు బయటకు వెళ్లే ముందు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోవడం వల్ల ఎండ ప్రభావం నుంచి చర్మాన్ని కాపాడుకోవచ్చు. ▸ ప్రయాణ దూరం ఎక్కువ ఉన్నప్పుడు చర్మం నీటిని కోల్పోతుంది. అలా జరగకుండా క్లీన్సర్ వాడాలి. తరువాత హైడ్రేటింగ్ మాయిశ్చరైజర్ రాసుకోవాలి. నీళ్లు ఎక్కువ తాగాలి. దాంతో చర్మం తాజాగా, ఆరోగ్యంగా మారుతుంది. ▸రోడ్డు మీద దుమ్ముచర్మ రంధ్రాల్లో చేరడంవల్ల అవి మూసుకుపోయి మొటిమలు ఏర్పడతాయి. జిడ్డు చర్మం ఉన్నవారిలో ఈ సమస్య మరీ ఎక్కువ. అప్పుడు వెట్ వైపర్స్ వెంట ఉంటే ఏ ఇబ్బంది లేకుండా సాగిపోవచ్చు. వీటితో తుడుచుకుంటే చర్మం పొడిగా, గరుకుగా మారదు. ▸ ప్రయాణ సమయంలో చర్మానికి గాలి తగిలేలా ఉండే దుస్తులకు ప్రాధాన్యం ఇవ్వాలి. హెవీ మేకప్ మానుకోవాలి. దాంతో చర్మం తొందరగా అలసిపోయినట్టు కనపించదు. అలానే మేకప్ కిట్‌లో లిప్‌బామ్ ఉండేలా చూసుకోవాలి.

**కేశ సంరక్షణ ..** ▸ బైక్ మీద ప్రయాణించే సమయంలో జుట్టును లూజుగా వదిలేయడం అంత మంచిది కాదు. తడి, పొడి గాలుల వల్ల కురులు చిక్కుపడి దెబ్బతినే అవకాశం ఉంది అందుకే వెంట్రుకలను చక్కగా జడలేదా కొప్పు వేసుకోవాలి. ▸ సూర్యరశ్మి కారణంగా వెంట్రుకలు దెబ్బతినకుండా హైడ్రేటింగ్ సీరమ్ రాసుకోవాలి. ఇది కేశాలకు వేడ తగలనీయదు. కురులను బలంగా మారుస్తుంది. గమ్యం చేరిన తరువాత షాంపూతో తలస్నానం చేయాలి. కండీషనర్ చేసు కోవాలి. ఈ జాగ్రత్తలు తీసుకుంటే ప్రయాణాన్ని ఆస్వాదిస్తూ గమ్యం చేరుకోవచ్చు. ❑

# బాబుకు పనులు నేర్పాలి..

ఈ రోజుల్లో అమ్మాయిలు ఈ పని చేయాలి, అబ్బాయిల ఆ పని మాత్రమే చేయాలి అంటే కుదరదు అంటున్నారు మానసిక నిపుణులు. చిన్నప్పటి నుంచి వివక్ష లేకుండా పిల్లల్ని పెంచాలని సూచిస్తున్నారు. అబ్బాయిలకీ ఇంటి పనులు నేర్పాల్సిన అవసరం ఉందంటున్నారు.

**జీవితంలో భాగం..** ఇంటి పని జీవితంలో ఓ భాగం చదువుకున్నప్పుడు, ఉద్యోగం చేస్తున్నప్పుడు లేదా వివాహమైన తర్వాతా ప్రతి పనీ తెలిసి ఉంటేనే సునాయాసంగా జీవితంలో ముందుకు వెళ్లగలుగుతారు. ఉద్యోగం ఎంత ముఖ్యమో.. ఆహారం కూడా అంతే ముఖ్యం. అటువంటప్పుడు వంట నేర్చుకోవడంలో తప్పు లేదు. ప్రతి పనినీ తెలుసుకుని ఉంటే ఎవరిపైనా ఆధారపడాల్సిన పనిలేదు. అలా జరగాలంటే చిన్నప్పటి నుంచిమగపిల్లలకూ ఇంటి పని నేర్పితేనే భవిష్యత్తులో రాణిస్తారు.

**. అమ్మను చూసి..** ఇంట్లో అమ్మ మాత్రమే పని చేస్తూ, నాన్న ఖాళీగా కూర్చుంటే ఆ ప్రభావం పిల్లలపై పడుతుంది. అందుకే తల్లిదండ్రులు పనిని పంచుకుంటూ, పిల్లలకూ చిన్నచిన్న పనులు నేర్పాలి. పాత్రలు కడగడం, కూరగాయలు కోయడం, ఇంటిని శుభ్రం చేయడం వంటి పనులన్నీ బాల్యం నుంచే నేర్పించాలి. అలసటగా అనిపించకుండా ఆడుతూ పాడుతూ చేయగలిగే చిన్న చిన్న పనులు అప్పగిస్తే చాలు. పిల్లలు బాధ్యత తెలుసు కుంటారు. పని అంతా ఒక్కరే కాకుండా ఎందుటివారు కూడా పంచుకోవాలనే ఆలోచన వారిలో బాల్యం నుంచే మొదలవుతుంది.



**శుభ్రత..** బాల్యం నుంచి ఎవరి గదిని వారే శుభ్రం చేసుకోవడం పిల్లలకు అలవాటు చేస్తే చాలు. పరిశుభ్రతపై అవగాహనే కాకుండా, ఎవరి పని వారు చేసుకోవడంలో ఎంత సంతోషం దాగి ఉందో తెలుసుకుంటారు. అమ్మకు సాయం చేయడం శిక్షణగా మారుతుంది. ఇతరుకలు చేయూతనందించడం, తోబుట్టువు లేదా భార్య కష్టపడుతుంటే సాయం చేయడం వంటివన్నీ చిన్నప్పుడు అమ్మ నుంచి నేర్చుకుంటేనే వీలవుతాయి. ఇదొక క్రమశిక్షణగా కాకుండా రోజూవారీ పనుల్లాగే నేర్పితేనే పిల్లలకూ

# చర్మం పొట్టులా రాలకుండా..

పొడిచర్మం ఉన్న కొందరిలో చలి కాలంలో ముక్కు చుట్టూ, పెదాలకు ఇరు వైపులా, బుగ్గలు, నుదురుపై చర్మం పొరలు పొరలుగా రాలి చూడ్డానికి ఇబ్బందిగా కనిపిస్తుంది. ఈ సమస్యకు పరిష్కారం ఏంటో చూడండి..

రసాయనరహిత ఉత్పత్తులు.. ఈ కాలంలో రసాయన, అధిక గాఢత ఉండే సబ్బులు, వాష్‌ల జోలికి వెళ్లొద్దు. వీటివల్ల సమస్య అధికమవుతుంది. సల్ఫేట్ లేని, పారాబెన్ రహిత ఉత్పత్తులను ఎంచుకోవాలి. ఇవి గాఢత తక్కువగా ఉండి చర్మానికి కావాల్సిన తేమను అందిస్తాయి.

**బాదం, విటమిన్-ఇ తప్పనిసరి..** ఈ రెండింటినీ ఈ కాలంలో ఉపయోగించడం వల్ల చర్మానికి మేలు జరుగుతుంది. వీటితో చర్మానికి మర్దనా చేయడం వల్ల కావాల్సిన తేమ లభించి ఆరోగ్యంగా, తాజాగా ఉంటుంది. **మృత కణాలు..** వారానికి ఒకటి రెండుసార్లు మైల్డ్ స్క్రబ్‌తో మృత కణాలను తొలగించాలి.

మాయిశ్చరైజర్ మరవొద్దు.. మాయిశ్చరైజర్, సన్‌స్క్రీన్ వాడకం తప్పనిసరి. ఈ రెండూ చర్మాన్ని రక్షిస్తాయి. వీటన్నింటినీ పాటిస్తే చలికాలంలో చర్మం పొరలుగా రాలే సమస్య ఉత్పన్నం కాదు. ❑




# నరుడే నారాయణుడు



**84 లక్షల జీవుల్లో** కేవలం మనిషికి మాత్రమే తన స్పందనను నోటి ద్వారా తెలుయపర్చ గలడు. మూగజీవాలు ఎంతో వేదనకు గురయినా అవి వాటి బాధను నోటితో వ్యక్తపరచలేవు. అలాగే సుభాన్నయినా, సంతోషాన్నయినా అవి ఆటలో వ్యక్తీకరించలేవు. కానీ మనిషి మాత్రమే తన బాధనుకానీ, సంతోషాన్ని కానీ మాటతో తన మాటలతో ఇతరులకు చెప్పగలుగతాయి. బయటకు వ్యక్తీకరించి, ఆలోచించి తనకు యిష్టం కల్గించేదా లేదా తన బాధను మాత్రమే మిగిల్చేది అయితే ఆ విషయాన్ని తననుంచి దూరం చేసుకోగలడు. ఇంత వివేచన ఉన్న జన్మ మాత్రం సర్వప్రాణికోటలో మనుష్యజన్మాకే ఉండి. కనుక తన వివేచనతో తన ఆలోచనలతో ఉన్నతుడుగా ఎదగ దానికి ప్రయత్నం చేస్తే నరుడు నారాయణుడు కాగలుగుతాడని ఎన్నో పురాణాలు చెప్పన్నాయి. నారాయణుడు అనే భగవంతుడు ఎక్కడోలేడని, ప్రతిమనిషిలోను చైతన్యరూపం లో కన్పిస్తూ ఉంటాడని అందుకే మరోమనిషికి సహాయం చేయడమంటే మానవసేవ చేస్తేనే అది మాధవసేవగా మారుతుందని అంటారు. మానవసేవ అంటే కేవలంతోటి మనుష్యులకే కాదు తోటి ప్రాణులందరికి సేవచేయడం అనేది ముఖ్యం. ఈ సేవద్వారానే మనిషికి ఆనందం వస్తుంది. ఇది నిర్వచించలేని ఆనందం. ఇంద్రియాలవల్ల ఇచ్చే ఆనం దం కేవలం అప్తకాలమే ఉంటుంది. కానీ ఇతర ప్రాణులకు సేవ చేసినప్పుడు వచ్చే ఆనందం గురు వచ్చినప్పుడల్లా మనస్సును ఆహ్లాదపరుస్తుంది. కనుక శాశ్వతమయిన ఆనందాన్ని మనిషి కోరుకోవాలికానీ తాత్కాలిక సంతోషాలకు సమయాన్ని వెచ్చించ కూడదు. జీవితం అన్నాక సుఖాన్ని ఆహ్వానించిన వారిమవుతాం. దుఃఖం వచ్చినపుడు కూడా కుంగిపోకుండా దేనివల్ల ఈ దుఃఖం సంప్రాప్తమైందో ఆలోచించి ఆ దుఃఖకర మయిన సంఘటనకు కారణమేమిటో కనుక్కొని తిరిగి ఆ సంఘటన పునరావృతం కాకుండా చూసుకుంటే దుఃఖం కల్గించే బాధను కూడా దూరం చేసుకోవచ్చు. ఇక్కడ ఆనందం లేక సంతోషం నాకు కావాలనుకో వడం కూడా పొరపాటనిపిస్తుంది. మనిషి ఒంటరి జీవి కాదు. కనుక సంతోషం కూడా నలుగురికి అందాలను కోవాలి. నలుగురూ సంతోషిస్తున్నప్పుడు మాత్రమే ఏ మనిషియినా తన యొక్క సంతోషాన్ని వెలువరించగల్గుతాడు. అందరూ దుఃఖితులై ఉన్నప్పుడు తనలో అపారమయిన ఆనందం కలిగినా దాన్ని వ్యక్తీకరిం చేందుకు పరిస్థితులు సహకరించవు. పైగా ఒకవేళ ఆ సమయంలో ఆనందాని వ్యక్త పరిచినా నలుగురు అవహేళన చేస్తారు. కనుక సంతోషమనేది మనకు మాత్రమే రావాలి అనుకోకూడదు. నల్గురూ ఆనందం కావచ్చు. ఇక్కడ కూడా నలుగు బాగుం డాలన్న సత్యాన్ని బోధిస్తుంది కాలం కనుక తోటి ప్రాణికి సేవచేసి దానిద్వార సంతోషం పొందగలిగితే దాన్ని మించిన ఆనందం, సంతోషం మరొకటి ఉండవు అని చెప్పవచ్చు. ❑





# మునగలో ఔషధ గుణాలు..

దక్షిణాదిన అన్ని వర్గాల వారికి అత్యంత ప్రియమైన మునక్కాయలు దేశీ సూపర్ ఫుడ్ అన్న విషయం మీకు తెలుసా, కేవలం రుచి కోసం మీరు వీటిని ఫేవరెట్ ఫుడ్‌గా తిన్నప్పటికీ మునగలో ఉన్న ఔషధగుణాలు, పోషకాల గురించి మీకు తెలిస్తే ఆశ్చర్యపోతారు. ఆఖరికి రోజూ కాసిన్ని మునగ ఆకులు నూరి చిన్న ఉండలా చేసుకుని తిన్నా చాలా మీకు పలు రోగాల నుంచి ఉపశమన కచ్చితంగా లభిస్తుందని ఇటు వైద్యులు పోషకాహార నిపునులు చెబుతున్నారు. మీరు సంప్రదాయ మెడిసిన్, ఆల్టర్నేటివ్ **మెడిసిన్ ప్రియులైతే..** ఆయుర్వేద ప్రకారం కూడా మునక్కాయలు చాలా మంచివి. మునగ ఆకుతోకూడ, పప్పు చేసుకున్నా, మునగ చెట్టు పువ్వుతో ఫ్రై లేదా కర్రీ చేసుకున్నా చాలా మంచిది. కొందరూ రోజూ మునగను తమ మెనూలో చేర్చుకునేం దుకు మునగ ఆకులు ఎండు బెట్ట, నువ్వుల పొడిలా మునగ ఆకు పొడి చేసుకుని తింటారు. మునక్కాయల కూర, సాంబారు, చారు, మిక్స్ వెజిటబుల్ సాంబార్, పికిల్.. ఇలా ఏదైనా లొట్టలేసుకుని లాగించేస్తాం. ఇక దీన్ని నాన్‌వెజ్‌లో కలిపి పండుకోవటం మరోపాపులర్‌డిష్.


**బ్లడ్ ప్యూరి ఫయర్..** ఎండకాలంలో ఎక్కువగా ఇవి లభిస్తాయి. మునగ కాయలు, ఆకులు, పూలు అన్నీ ఆరోగ్య కరమే.. మార్చ్- ఏప్రిల్‌లో వీటిని తప్ప కుండా తినాలని చెబుతారు. ఇటీవల కాలంలో ఏడాది పొడవునా డ్రమ్ స్టిక్ మార్కెట్లో లభిస్తు న్నాయి. ఐరన్ పుష్కలం గా ఉన్న మునగాకు,కాయలు అనీమిక్ వారికి చాలా మంది చేస్తుంది. ఇందులోని విటమిన్స్, మినరల్స్ బ్లడ్ గ్లూకోజ్‌ను నియంత్రిం చేలా పనిచేస్తుంది కనుక డయాబెటిక్స్ ఉన్న వారికి ఇవి చాలా మంచిది. మంచి బ్లడ్‌ప్యూరిఫ యర్‌గా పనిచేసే మునగ యాక్నేవంటి చర్మ సమస్యలకు చెక్ పెడుతుంది. రక్తాన్ని శుద్ధి చేస్తుంది కనుక పింపుల్స్ మీ జోలికి రావు.

**చికెన్ పాక్స్‌కు విరుగుడు ..** విటమిన్ బి, విటమిన్ ఎ, ఫోలిక్ యాసిడ్ ఇతర పోషకాలు పుష్కలంగా ఉన్నాయి కనుక ఇవి తింటే మీ చర్మం కాంతివంతంగా ఉన్నాయి కనుక ఇవి తింటే మీ చర్మం కాంతివంతంగా, చక్కని పట్టులాంటి కురులు మీకు సొంతమవుతాయి. మునగలో ఉన్న ఔషధ గుణాలు చికెన్ పాక్స్‌కు విరుగుడుగా సమర్థవంతంగా పని చేస్తాయి. చికెన్ పాక్స్‌ను తట్టుకునే రోగనిరోధక శక్తి కూడా మీకు మునగతో వస్తుంది. ఈ సూపర్ పవర్ఫుల్ వెజిటబుల్‌ను రెగ్యులర్‌గా తింటే బ్లడ్ ప్రెజర్ లెవెల్‌ను నియంత్రించి, గుండె జబ్బులకు మిమ్మల్ని దూరంగా ఉంచుతుంది. ఎముకలు దృడంగా ఉంచేలా డ్రమ్ స్టిక్ పనిచేస్తాయి.

**ఆస్తమాకు చెక్....** ఎందుకంటే ఇందులో క్యాల్షియం, ఐరన్ సమృద్ధిగా ఉంటాయి. సంతానోత్పత్తికి కూడా మునక్కాయ, మునగ ఆకులు చక్కగా పనిచేస్తాయి. మునగ ఆకుల కూరను ఉత్తరాది రాష్ట్రాల్లో పండుకోవటానికి ప్రత్యేక కారణం ఉంది. ఇది ఆస్తమాకు చక్కగా పనిచేస్తుంది. ❑

# ఈ వయసులో మతిమరుపా ?

**ప్రతీది మర్చిపోవడం,** అయోమయం, దేనిమీదా దృష్టి పెట్టలేకపోవడం, దిగులుతో ఇబ్బంది పడటం.. ఈ పరిస్థితినే 'బ్రెయిన్‌ఫాగ్' అంటారు. స్త్రీలలో మెనోపాజ్ సమయంలో ఎక్కువగా ఎదురయ్యే ఈ సమస్య కెరియర్‌కీ సవాల్‌గా మారుతుందంటోంది మెల్‌బోర్న్‌లోని మెనాస్ విశ్వవిద్యాలయ అధ్యయనం. ఇందులో ఇంకా అనేక ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. నెలసరులు పూర్తిగా ఆగిపోయిన దశలో దాదాపు సగం మంది జ్ఞాపకశక్తి సమస్యలతో బాధపడుతున్నారట. చాలామందికి ఎదుటివ్యక్తి పేరు కూడా చప్పున స్ఫురణకు రా సతమతమవుతూంటారట. ఈ సమస్యలు పని వాతావరణంలో



ఉత్పాదకతని దెబ్బతీయడంతోపాటు ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయేలా చేస్తాయట. అండాశయాలు విడుదల చేసే ఒక రకం హార్మోన్ విడుదల ఆగిపోయి అది మెదడుపై ప్రభావం చూపించడమే ఈ పరిస్థితికి కారణం అంటున్నారు అధ్యయనవేత్తలు. దీన్నుంచి ఉపశమనానికి.. ముందు నుంచే రోజూ ధ్యానం చేయడం, అనవసర మందుల వాడకాన్ని తగ్గించుకోవడం మార్గాలని సూచిస్తున్నారు. ❑

# నదిలో కూలిన హెలికాప్టర్

**శ్రీనగర్, మే 4:** జమ్మూకశ్మీర్‌లో గురువారం ఉదయం హెలికాప్టర్ ప్రమాదం జరిగింది. ఆర్మీ ఎఎల్‌హెచ్ ధ్రువ్ హెలికాప్టర్ జమ్మూకశ్మీర్‌లోని కిష్త్వార్ ప్రాంతంలో కూలిపోయింది. హిల్ జిల్లా మార్వా ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో పైలట్, కో-పైలట్ గాయపడ్డారు. ఒకరు స్వల్పంగా గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నామని ఆర్మీ అధికారులు తెలిపారు. ప్రమాదం జరిగినప్పుడు హెలికాప్టర్‌లో ముగ్గురు ఉన్నట్లు అధికారులు ముందుగా



తెలిపారు. "ఉదయం 11:15 గంటలకు, ఆర్మీ ఏవియేషన్ ఎఎల్‌హెచ్ ధృవ్ హెలికాప్టర్ కార్యాచరణ మిషన్‌లో భాగంగా జెఅండ్‌కె కిష్త్వార్ ప్రాంతంలోని మారువా నది ఒడ్డున ముందుజాగ్రత్తగా ల్యాండింగ్ చేసే క్రమంలో ఈ ప్రమాదం జరిగింది" అని భారత సైన్యం తెలిపింది. తక్షణ సహాయక చర్యలు ప్రారంభించామని అధికారులు తెలిపారు. ఆర్మీ రెస్క్యూ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టాయని వివరించారు. హెలికాప్టర్‌లో ఇద్దరు పైలట్లు, ఒక సాంకేతిక నిపుణుడు ఉన్నారు. గాయపడిన ముగ్గురు సిబ్బందిని ఉధంపూర్ కమాండ్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై విచారణకు ఆదేశించాం. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది అని భారత సైన్య అధికారులు తెలిపారు. ఈ మార్చి ప్రారంభంలో అరుణాచల్ ప్రదేశ్‌లోని మండల కొండల ప్రాంతంలో ఇండియన్ ఆర్మీ ఏవియేషన్ చీతా హెలికాప్టర్ కూలిపోవడంతో ఇద్దరు పైలట్లు మరణించారు. ప్రమాదం జరిగిన తర్వాత ఇండియన్ ఆర్మీ, సశాస్త్ర సీమాబల్, పోలీసులు సెర్చ్ ఆపరేషన్ నిర్వ హించారు. అధికారుల ప్రకారం ఆర్మీకి చెందిన చిలా హెలికాప్టర్ ట్రాఫిక్ కంట్రోలర్‌తో సంబంధాన్ని కోల్పోయి ప్రమాదం జరిగింది.

## పెన్షన్ డబ్బు కోసం రెండేళ్లుగా ఫ్రీజర్‌లో మృతదేహం

**బ్రిస్‌బాండ్, మే 4:** ఓ వ్యక్తి పెన్షన్ డబ్బు కోసం 71 యేళ్ల వృద్ధుడి మృతదేహాన్ని రెండేళ్లపాటు ఫ్రీజర్ దాచాడు. బర్మింగ్‌హామ్‌లో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. బర్మింగ్‌హామ్ డౌన్‌టౌన్ క్లీవ్‌ల్యాండ్ టవర్ సమీపంలో డామియన్ జాన్సన్ (52), జాన్ వైన్‌రైట్(71) ఓ ప్లాట్‌లో నివసిస్తుంటారు. వైన్‌రైట్ 2018 సెప్టెంబరులో మరణించాడు. అయితే డామియన్ జాన్సన్ ఈ విషయాన్ని బయటకి చెప్పకుండా జాన్సన్ మృతదేహాన్ని ఇంట్లోనే దాచాడు. దాదాపు రెండేళ్లపాటు ఫ్రీజర్‌లో ఉంచాడు. ఈ లోపు వైన్‌రైట్‌కు వచ్చిన పెన్షన్ డబ్బును వ్యక్తిగత సరదాలకు వినియోగించుకున్నాడు. అంతేకాకుండా వైన్‌రైట్ కార్డులను కూడా ఉపయోగించేవాడు అని స్థానిక పోలీసులు తెలిపారు. 2020లో పోలీసులు వైన్‌రైట్ మృతదేహాన్ని కనుగొని జాన్సన్‌పై కేసు నమోదు చేశారు. నిందితుడి ఖాతా వివరాలపై పోలీసులు ఆరా తీయగా ఈ నిజాలు బట్టబయలయ్యాయి. గతంలో వైన్‌రైట్‌తో కలిసి జాన్సన్ ఒక జాయింట్ ఖాతా తెరిచాడు. వృద్ధుడికి వచ్చే పెన్షన్ డబ్బు అదే ఖాతాలో పడుతుండేది. వీటిని వినియోగించుకునేందుకు మృతుణ్ణి ఫ్రీజర్‌లో ఉంచినట్లు పోలీసుల ఎదుట జాన్సన్ అంగీకరించాడు. దీంతో అతనిని స్థానిక కోర్టులో హాజరు పర్చగా, ఖాతాను వినియోగి తంచుకునేందుకు జాన్సన్ అర్హుడని భావించిన కోర్టు, అతనికి బెయిల్ మంజూరు చేసింది. అయితే ఈ మొత్తం వ్యవహారంలో వృద్ధుడు ఎలా మరణించాడనేది బయట పడేలేదు. తదుపరి విచారణ కోసం న్యాయ మూర్తి కేసును నవంబరు 7కు వాయిదా వేశారు.

## బజరంగ్ దళ్‌ను బ్యాన్ చేయడం అసాధ్యం: వీరప్పమొయిలీ

**బెంగళూరు, మే 4:** విశ్వహిందూ పరిషత్ యువ విభాగం బజరంగ్ దళ్, కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల తరుణంలో వార్తల్లో నిలిచింది. తాము అధికారంలోకి వస్తే గనుక బజరంగ్ దళ్‌ను, పిఎఫ్ఐను నిషేధిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది కాంగ్రెస్. అయితే ఈ ప్రకటన చేసిన రెండు రోజులకే కాంగ్రెస్



స్వరం మార్చింది. అలాంటి ప్రతిపాదన ఆచరణకు వీలుపడదంటూ ఆ పార్టీ సీనియర్ నేత వీరప్ప మొయిలీ ప్రకటించారు. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి వీరప్ప మొయిలీ గురువారం ఉడిపిలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా బజరంగ్ దళ్ నిషేధంపై ఆయన స్పందించారు. పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాతో పాటు బజరంగ్ దళ్ గురించి మా మేనిఫెస్టోలో ప్రస్తావించాం. ఇది అన్ని రాడికల్ గ్రూప్‌లకు వర్తిస్తుందని చెప్పాం. కానీ అలా నిషేధించడం ఒక రాష్ట్ర ప్రభుత్వంతో సాధ్యపడదని ఆయన పేర్కొన్నారు. కాబట్టి, కర్ణాటక ప్రభుత్వం బజరంగ్ దళ్‌ను బ్యాన్ చేయబోదని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంపై కర్ణాటక బిజెపి చీఫ్ డికె శివకుమార్ మీడియానుద్దేశించి మరింత స్పష్టత ఇస్తారు. చివరికు సుప్రీంకోర్టు కూడా విద్వేష రాజకీయాలకు ముగింపు ఉండాలని తన తీర్పులో అభిప్రాయపడింది. కాబట్టి అలాంటి ప్రతిపాదనేం మేం చేయట్లేదు. కాంగ్రెస్ నేతగా ఈ విషయాన్నే మీకు స్పష్టం చేయదల్చుకున్నా అని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, కాంగ్రెస్ విడుదల చేసిన మేనిఫెస్టోలో నిషేధం గురించి స్పష్టమైన వివరణ ఉంది. మైనారిటీన కమ్యూనిటీలతో పాటు ప్రజలందరి మధ్య శత్రుత్వాన్ని, విద్వేషాలను రగిలించే గ్రూపులను నిషేధించి తీరతామని పేర్కొంది. ఆ లిసన్టలో బజరంగ్ దళ్, పిఎఫ్ఐ కూడా ఉన్నాయి. దీంతో కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఈ అంశంపై బిజెపిపై భగ్గుమంది. ప్రధాని నరేంద్ర మోడీ సహా నేతలంతా కాంగ్రెస్‌పై మండిపడ్డారు.

# సుప్రీంలో కనిమొళికి ఊరట

**న్యూఢిల్లీ, మే 4:** డిఎంకె నేత కనిమొళి కరునానిధికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. ఎంపీగా ఆమె ఎన్నికను సవాల్ చేస్తూ మద్రాస్ హైకోర్టులో దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఆమె ఎన్నిక సమర్థనీయమేనని తీర్పు ఇచ్చింది. 2019 ఎన్నికల సమయంలో తూతుక్కుడి నియోజకవర్గం నుంచి పోటీ చేశారు కనిమొళి. అయితే ఆమె ఎన్నికను సవాల్ చేస్తూ సనాతన కుమార్ అనే ఓటర్ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించాడు. నామినేషన్ సమయంలో ఎలక్షన్ అఫిడవిట్‌లో కుటుంబసభ్యుల ఆస్తుల వివరాలను సరిగా పొందుపర్చలేదని, మరీ ముఖ్యంగా భర్త పాన్ నంబర్ ను జత చేయలేదని అభ్యంతరం వ్యక్తం చేశాడు. అయితే



తన భర్త సింగపూర్ పౌరుడని, ఆయనకు పాన్ నంబర్ ఉండదని ఆమో కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తనకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను కొట్టేయాలని ఆమె అభ్యర్థించారు. కానీ, మద్రాస్ హైకోర్టు అందుకు నిరాకరించింది. ఈ తరుణంలో ఆమె సుప్రీంను ఆశ్రయించారు. అయితే మద్రాస్‌హైకోర్టు ఆదేశాలపై సర్వోన్నత న్యాయస్థానం 2020, జనవరిలో స్టే విధించింది. గురువారం ఆ పిటిషన్ విచారణకు రాగా, ఎలక్షన్‌కు సంబంధించి పిటిషన్‌ను కొట్టేస్తూ, మద్రాస్ హైకోర్టు ఆదేశాలను పరిశీలించాలన్న కనిమొళి అభ్యర్థనను స్వీకరిస్తున్నట్లు జస్టిస్ అజయ్ రాస్తోగి, జస్టిస్ బేలా త్రివేది నేతృత్వంలోని బెంచ్ పేర్కొంది.

# రెజ్లర్ల ఆందోళనకు స్వాతి మలివాల్ సంఘీభావం

## డిసిపి ఆదేశంతోనే చైర్‌పర్సన్‌కు అనుమతి

## రాత్రివేళలో పోలీసులు రెజ్లర్ల మధ్య ఘర్షణ, ముగ్గురికి గాయాలు

**న్యూఢిల్లీ, మే 4:** ఢిల్లీలో జంతర్‌మంతర్‌వద్ద నిరవధిక దీక్షలుచేస్తున్న మహిళా రెజ్లర్లను ఢిల్లీమహిళా హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ స్వాతిమలివాల్ కలిసి చర్చలు జరిపారు. వారి ఆందోళనకు పూర్తి మద్దతు పలికారు. ఒకదశలో పోలీసులు, రెజ్లర్ల మధ్య తీవ్ర వాగ్యుద్ధం జరిగింది. ఈ సంఘటనలో ఇద్దరు రెజ్లర్లు కూడా గాయపడ్డారు. అంతకుముందు స్వాతిమలివాల్ మాట్లాడుతూ తనను రెజ్లర్లను కలిసేందుకు ముందు పోలీసులు అంగీకరించలేదని ఆగ్రహం వ్యక్తంచేసారు. ఇందుకు సంబంధించి ఆమె ట్విట్టర్ వీడియో విడుదలచేస్తూ తాను రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నానని, తనను రెజ్లర్లను కలిసేందుకు విధిగా అనుమతించాలని పట్టుబట్టారు. అందుకు స్పందనగా ఢిల్లీ డిసిపి చైర్‌పర్సన్‌ను బారికేడ్లవద్ద ఒక అధికారి ఆపివేసారని, ఆమెను వెంటనే లోనికి వెళ్లేందుకు అనుమతి ఆదేశించామన్నారు. ప్రస్తుతం ఆమె నిరసన ప్రాంతంలోనే ఉన్నారని జంతర్‌మంతర్‌లో వ్యక్తులను



దీక్షాపరులను కలిసేందుకు అనుమతించడంలేదని వెల్లడించారు. తాను నిరసన దీక్షలో ఉన్న రెజ్లర్లతోనే ఉన్నానని, కొందరు పోలీసులు గతరాత్రి మహిళా అథ్లెట్లతో అసభ్యంగా ప్రవర్తించారని, వారిపై దాడికి దిగారని ఆమె పేర్కొన్నారు. ఫిర్యాదులు తీసుకున్నతర్వాత చర్యలకు ఆదేశిస్తామని చెప్పారు. బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్ లైంగికవేధింపులపై చర్యలు తీసుకోవాలని గతనెల 24వ తేదీనుంచి నిరసన దీక్షచేస్తున్న సంగతి తెలిసిందే. యుపిలోని బిజెపి ఎంపి కూడా అయిన బ్రిజ్‌భూషణ్‌పై కావాలనే చర్యలు తీసుకోవడంలేదని రెజ్లర్లు మండిపడ్డారు. గత రాత్రిపోలీసులు శిబిరంలోకి ప్రవేశించి నిరసన కారులపై బలప్రయోగానికి దిగారు. ఇద్దరు రెజ్లర్లు రాహుల్ యాదవ్, దుష్యంత్ ఫోగట్‌లకు గాయాలయ్యాయి. అవార్డు విజేత వినేష్‌ఫోగట్ కూడా తలకు బలమైన గాయాలు తగిలినట్లు వెల్లడించింది. బుధవారం రాత్రి పోలీసులు రాజ్యసభ ఎంపి దీపేందర్‌సింగ్ హూడా, స్వాతి మలివాల్‌లను అడ్డగించి శిబిరంలోకి అనుమతించలేదు. దీనితో ఆమె చేసిన తీవ్రస్థాయి ట్వీట్‌కు డిసిపి స్పందించి వెంటనే ఆదేశాలు జారీచేసారు.

# యుపిలో గ్యాంగ్ స్టర్ అనిల్ దుజానా ఎన్‌కౌంటర్

**లక్నో, మే 4:** ఉత్తర్‌ప్రదేశ్‌లో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. కరడుగట్టిన గ్యాంగ్‌స్టర్ అనిల్‌దుజానాను యుపిలోని ఎస్‌టిఎఫ్ పోలీసులు ఎన్‌కౌంటర్ చేశారు. మీరట్‌లో గురువారం ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. పశ్చిమ యుపికి చెందిన అనిల్ దుజానాపై 18 హత్యలు, పలు దోపిడీలు, భూకబ్జాలు తదితర నేరాలకు పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. అతనిపై 62 కేసులు నమోదయ్యాయి. బులంద్‌షహర్ పోలీసులు రూ.25 వేలు, నోయిడా పోలీసులు రూ.50 వేల రివార్డు ప్రకటించారు. ఓ హత్య కేసులో ఇటీవలే జైలు నుంచి విడుదలైన అతడు సాక్షులను బెదిరించినట్లు సమాచారం. దాంతో, అతడిని అరెస్ట్ చేయడానికి పోలీసులు వెళ్లగా..ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఉమేశ్‌పాల్ హత్య కేసులో ఇటీవలే గ్యాంగ్‌స్టర్, మాజీ ఎంపి అతీక్ అహ్మద్ కుమారుడు అసద్, మరో నిందితుడు గుల్హామ్‌లు పోలీసుల ఎన్‌కౌంటర్‌లో హతమైన విషయం తెలిసిందే. ఆ తర్వాత జరిగిన



మరో ఘటనలో అతీక్ అహ్మద్, అతడి సోదరుడు అష్రఫ్‌లను పోలీసుల సమక్షంలోనే ముగ్గురు వ్యక్తులు కాల్చి చంపారు. యోగి ఆదిత్యనాథ్ హయాంలో 2017 మార్చి 20 నుంచి యుపిలో ఇప్పటివరకు 184మంది క్రిమినల్స్‌ను పోలీసులు హతమార్చారు. ఎదురుకాల్పుల ఘటనల్లో 13మంది పోలీసులు కూడా చనిపోయారు.

# ఉగ్రవాదం, రష్యా ఉక్రెయిన్ యుద్ధం కీలక అజెండా

**న్యూఢిల్లీ, మే 4:** ఆర్థికపరస్పర సహకారం, దేశీయ కరెన్సీలను ట్రేడింగ్‌లో పరస్పరం మార్పిడికి అనుకూలించేవిధంగా ఒప్పందాలు వంటి అంశాలు షాంఘై సహకార సంస్థ సమావేశాల్లో కీలక అజెండాగా మారుతోంది. గోవాలోని బెనాలిమ్‌లో శుక్రవారం జరిగే విదేశాంగ మంత్రుల సమావేశం ఇందుకు వేదిక అవుతోంది. ఉక్రెయిన్‌యుద్ధం, రష్యాపై విధించిన ఆంక్షలు వంటి వాటిపై కూడా మధ్య ఆసియా దేశాల ప్రతినిదులు చర్చలు జరపాలనినిర్ణయించారు. ఎనిమిది మంది సభ్యులున్న రష్యా,చైనా, భారత్, పాకిస్థాన్, కజకిస్తాన్, కిర్గిజ్‌స్థాన్, తజికిస్తాన్, ఉజ్బెకిస్తాన్ దేశాల విదేశాంగ మంత్రులు ఈ సమావేశానికి హాజరవుతున్నారు. కీలక అంశాలతోపాటు చైనా ప్రపంచ దేశాల్లో అనుసరిస్తున్న విస్తరణ ధోరణులపైనా చర్చలుజరగనున్నాయి. చైనా విదేశాంగమంత్రి క్విన్‌గాంగ్, రష్యా సెర్గి లావ్రోవ్, పాకిస్తాన్ బిలావల్‌భుట్టోజర్దారి, భారత విదేశాంగమంత్రి జైశంకర్ ఇతర దేశాల మంత్రులు ఈసమావేశంలోపాల్గొంటారు. ఆఫ్ఘనిస్తాన్ తాలిబన్ల పాలనలో నెలకొన్న అనిశ్చితి, వివిధ వర్గాల ఆందోళనలపైనా సమావేశంలో చర్చిస్తారు. ప్రాంతీయ భద్రతా పరిస్థితులపైనా విదేశాంగ మంత్రులు ఈ సమావేశంలోప్రస్తావిస్తారని అంచనా. అయితే మొదటిసారి భారత్‌కు వస్తున్న పాక్ విదేశాంగ మంత్రి బిలావల్‌భుట్టో భారత్ విదేశాంగమంత్రుల మధ్య ద్వైపాక్షిక భేటీ ఉంటుందా లేదా అన్నది చూడాల్సి ఉంది. ఎస్‌సిఒ దేశాల్లో చైనా రష్యా దేశాలే ఇపుడు కీలకంగా వ్యవహరిస్తుంటే ఇపుడు భారత్‌సైతం ఈ కూటమికి కీలకంగా వ్యవహరిస్తోంది. నాటోకు ప్రత్యామ్నాయంగా ఎస్‌సిఒను రూపుదిద్దేదిశగా రష్యా,చైనాలు వ్యవహరిస్తున్నాయన్న విమర్శలు కూడా ఈ సదస్సులోప్రస్తావనకు రావచ్చు.అంతేకాకుండా భారత్ నాలుగుదేశా లక్వాడ్‌కూటమిలో కూడా సభ్యదేశంగ ఆఉంది. అమెరికా,జపాన్, ఆస్ట్రేలియా దేశాలతోపాటు భారత్‌కూడా సభ్యదేశం. వాణిజ్యం, పెట్టుబడులు, కనెక్టివిటీ అంశాలే ఈ చర్చల్లో కీలకంగా రానున్నాయి. అలాగే ఉగ్రవాదంపై ఎదురవుతున్న సవాళ్లు, ఉక్రెయిన్ రష్యా యుద్ధం అంశాలనుకూడా ఈ సదస్సులో ప్రధాన అజెండాగా ఉన్నాయని తెలుస్తోంది. షాంఘై సహకారసంస్థను 2001లో రష్యా,చైనా, కిర్గిజ్ రిపబ్లిక్, కజకిస్తాన్, తజికిస్తాన్, ఉజ్బెకిస్తాన్ దేశాల కూటమిగా ఆవిర్భవించింది. భారత్, పాకిస్థాన్ దేశాలను 2017లో శాశ్వత సభ్యదేశాలుగా చేర్చుకున్నాయి. 2005లో ఎస్‌సిఒకు భారత్ పరిశీలక దేశంగా వ్యవహరించింది. భద్రతాపరమైన అంశాలపరంగా ఎస్‌సిఒలో కొనసాగుతూ కీలక పరస్పర సహకారం పొందాలని భారత్‌నిర్ణయించింద.ఇ ప్రాంతీయ ఉగ్రవాద వ్యతిరేక వ్యవస్థ (ర్యాట్స్)ను మరింత విస్తృత స్థాయిలో సేవలు తీసుకోవడంద్వారా ఉగ్రవాద సవాళ్లను ఎదుర్కోనాలని భారత్ భావిస్తోంది.

## ఇడి బాస్‌కు మూడుసార్లు పొడిగింపుపై సుప్రీం చురకలు!

**న్యూఢిల్లీ, మే 4:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న సంజయ్‌కుమార్‌మిశ్రాకు మూడుసార్లు పదవీకాలం పొడిగింపుపై సుప్రీం చురకలువేసింది. 2021లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ పోస్టుకు ఒక్కసారి మాత్రమే అదికూడా స్వల్పకాలానికి మాత్రమే పొడిగింపుఉ ఒండాలని, సూపరాన్యుయేషన్ వయసుకు చేరిన తర్వాత మాత్రమే ఉండాలని, ఆ తర్వాత ఎలాంటి పొడిగింపులు మిశ్రాకు ఇవ్వకూడాదని తీర్పు చెప్పింది. ఇపుడు మిశ్రాకు మూడు సార్లు పదవీకాలం పొడిగించడం ఏమిటి? డైరెక్టరేట్‌లో మిశ్రా తప్ప మరెవ్వరూ సమర్థులైన అధికారులు లేరా? ఒకే ఒక్క వ్యక్తిని పదవిలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగించాలా అంటూ సుప్రీం మండిపడింది. మీరిచ్చిన వివరాలప్రకారం ఇడిలో మిశ్రా మినహా మరెవర్వరూ సమర్థులు లేరన్నట్లు తెలుస్తోంది. 2023 తర్వాత ఈపోస్టు ఏమవుతుంది. ఆతడు ఎప్పుడు రిటైర్ అవుతారని జస్టిస్ బిఆర్‌గవాయి, విక్రమ్‌నాథ్, సంజయ్ కరోల్‌లతో కూడిన సుప్రీంబెంచ్ కేంద్రానికి చురకలువేసింది. కేంద్రం తరపున వాదనలు వినిపించిన తుషార్‌మెహతాను ఈ వివరాలివ్వాలని ఆదేశిం చింది. పరిపాలనాపరమైన కారణాలవల్ల మిశ్రాకు పొడి గించాల్సి వచ్చిం దని, ఫైనాన్షి యల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ భారత్‌కు ఇచ్చిన ర్యాంకుల కారణంగా ఆయన పదవీకాలం పొడిగింపు అని వార్యం అయిందన్నారు. ఎవ్వరూ కూడా అతీతులు కాదని, అవసరమైన సమయాల్లో కొంతకాలం పొడిగింపు అవసరం అవుతుందని తుషార్‌మెహతా బెంచ్‌కు నివేదించారు. అయితే ఈపిటిషన్ దాఖలుచేసిన వారి స్థానికతపైన తుషార్ మెహతా ప్రశ్నించారు. ప్రజాప్రయోజన వ్యాజ్యాల పిటిషనర్లు మనీలాండరింగ్ చట్టానికి సవరణలు తీసుకురావడం, ఇడి బాస్‌కు పొడిగింపు ఇవ్వడంపై ప్రశ్నించడానికి వారికున్న అర్హతలను కూడా ప్రశ్నించారు. వివిధ పార్టీల సీనియర్‌నాయకులు ఇపుడు ఇడి నిఘాలో ఉన్నందున కొందరు రాజకీయ వ్యక్తులు దాఖలుచేసిన ఈపిటిషన్ చెల్లనేరదని ఆయన వాదించారు. ఈ అంశాలకు సంబంధించి వారికి ఎలాంటిప్రమేయం లేదని కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ నేతలు ఈ పిటిషన్‌ను దాఖలుచేసినట్లు తెలిపారు. అయితే మెహతా వాదనలను బెంచ్ తిరస్కరించింది. ఒక వ్యక్తి రాజకీయ పార్టీ సభ్యులు అయినంతమాత్రాన ఆయన్ను పిటిషన్ దాఖలు చేయనీయ కూడదా, కోర్టును ఆశ్రయించ డానికి ఆయన్ని అడ్డగించాలా అని బెంచ ప్రశ్నించింది. ప్రజాప్రయోజనం అనేది ప్రజల ప్రయోజనార్థమే ఉండాలని ప్రైవేటు వ్యక్తుల శ్రేయస్సుకోసం కాదని వాదించారు. తదుపరి వాదనలను ఈనెల 8వ తేదీకి వాయిదావేస్తున్నట్లు కోర్టుబెంచ్ స్పష్టంచేసింది.

## బారాముల్లాలో ఇద్దరు మిలిటెంట్ల హతం

**శ్రీనగర్,మే 4:** జమ్ముకాశ్మీర్‌లోని బారాముల్లా ప్రాంతంలో భద్రతా దళాలుమిలిటెంట్లకు మధ్య జరిగిన కాల్పుల్లో ఇద్దరు మిలిటెంట్లను దళాలు మట్టుబెట్టాయి. జమ్ముకాశ్మీర్‌పోలీసులు, భారత సైన్యం, పారామిలిటరీ దళాలు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో మిలిటెంట్లు హతమయినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఇద్దరు మిలిటెంట్లు ఉగ్రసైన్యంలో కొత్తగా నియమితులయినవారని వెల్లడించారు. బారాముల్లాజిల్లాలోని క్రీరీప్రాంతంలోని వనిగామ్ గ్రామంలో మిలిటెంట్లు నక్కినట్లు సమాచారం అందడంతోముందు ఆప్రాంతం అంతా కూడా తమ అదుపులోకి తీసుకుని గాలింపుచేపట్టారు. సెక్యూరిటీని తప్పించుకునేందుకు మిలిటెంట్లు వారిపై కాల్పులుజరిపారు. ఇందుకుప్రతిగా వారిని అదుపులోనికి తీసుకునే క్రమంలో పోలీసులు జరిపిన కాల్పుల్లో ఇద్దరు మిలిటెంట్లు చనిపోయినట్లు జమ్ముకాశ్మీర్ ఉన్నతాధికారులు తెలిపారు. సంఘటన ప్రాంతంనుంచి పేలుడు సామగ్రి, ఎకె 45 తుపాకి, ఇతర ఆయుధాలను స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. చనిపోయిన ఇద్దరు మిలిటెంట్లుకూడా లష్కరే తాయిబాకు పనిచేస్తున్నారని, షాకిర్ మజిద్‌నజర్, హనన్ అహ్మద్‌షాలుగా వారిని గుర్తించారు. వీరిద్దరూ కూడా షోపియన్ జిల్లాకు చెందినవారని తేలింది. ఇద్దరూ కూడా ఈ ఏడాది మార్చినెలలోనే ఉగ్రవాదసంస్థ సభ్యులుగా చేరినట్లు గుర్తించారు. అంతకుముందురోజు కూడా ఇద్దరు మిలిటెంట్లను వాస్తవాధీనరేఖవద్ద కుప్వారలో అంతంచేసారు. తరచూ జరుగుతున్న ఎన్‌కౌంటర్లతో జమ్ముకాశ్మీం ప్రాంతంలో మిలిటెంట్ కార్యకలాపాలు తగ్గుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఎప్పటికప్పుడు పటిష్టమైన గస్తీ, గాలింపు చేపట్టడంతో మిలిటెంట్లను సాధ్యమైనంతగా కట్టడిచేస్తున్నట్లు ప్రకటించాయి.

Ref: No.C1/625/2017, date: 21 -04-2023

స్పెషల్ కలెక్టర్ ( భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

**ఫారం నెం. VI (ఎ)**

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 19, సబ్ రూల్ (1) ననుసరించి)

**ప్రాథమిక ప్రకటన**

ఈ దిగువనుదహరించిన షెడ్యూల్ దాఖలు భూములను ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండల తాడువై గ్రామం నందు ప్రజా ప్రయోజనమునకై అనగా చింతలపూడి ఎత్తిపోతల పథకం కొరకు నిర్మాణము కొరకు భూమి కావలయునని స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013 వ సంవత్సరము, 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారము పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) నిబంధనమనుసరించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఇందుములమూలంగా నోటీసు జారి చేయబడినది.

చింతలపూడి ఎత్తిపోతల పథకంకు సంబంధించి అధ్యయనం చేయబడినది. ఈ భూసేకరణ వలన నిర్వాసితులైన కుటుంబాలు ఏమియు లేవు.

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా వారు పైన పేర్కొనిన చట్టంలో సెక్షన్ -12 క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించి ప్రత్యేక ఉపకలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-2, ఏలూరు వార్కి, వారి సిబ్బందికి మరియు పనివారలకు ఆ భూముల భూసేకరణ కై పై సెక్షన్ క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు అధికారము ఇవ్వబడింది.

పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేది నుంచి ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం / ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్ -II, ఏలూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం/ కొనుగోలు (క్రయ విక్రయములు ) లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయడమైనది.

పై చట్టంలో సెక్షన్ 15 ననుసరించి భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములు/ఆక్షేపణలు ఉన్న యెడల సంబంధించిన వ్యక్తి /వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం /ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్ -2, ఏలూరు వారి ఎదుట అభ్యర్ధనలు దాఖలు చేసుకొనవచ్చును.

**షెడ్యూలు**

మండలం: జంగారెడ్డిగూడెం | గ్రామం : తాడువై

| క్రమ సంఖ్య | సర్వే నెం సబ్ డివిజన్ నెం | భూసేకరణకు సేకరించిన విస్తీర్ణం ఎకరాలు | భూస్వభావం | యజమాని/పట్టదారుని పేరు లేదా అనుభవదారుని పేరు | దిక్కులు వివరములు: ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | భూమి పై ఉన్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 43/1B1 | 0.20 | గయ్యాలు | చవలం ముత్యాలు తండ్రి గంగులు | R.S.No.40 | 43/1B2 | 43/2B1 | 43/1A | ఖాళీ భూమి |
| 3 | 44/3B1 | 0.11 | గయ్యాలు | పల్నాటి రామారావు | 44/1B | 44/3B2 | R.S.No.43 | 44/2B | సాగుభూమి |
| | మొత్తం | 0.31 | | | | | | | |

సం//- పి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref: No.C1/614/2017, date: 30 -04-2023

స్పెషల్ కలెక్టర్ ( భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

**ఫారం నెం. VI (ఎ)**

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 19, సబ్ రూల్ (1) ననుసరించి)

**ప్రాథమిక ప్రకటన**

ఈ దిగువనుదహరించిన షెడ్యూల్ దాఖలు భూములను ఏలూరు జిల్లా చింతలపూడి మండలం చింతలపూడి గ్రామం నందు ప్రజా ప్రయోజనమునకై అనగా చింతలపూడి ఎత్తిపోతల పథకం కొరకు నిర్మాణము కొరకు భూమి కావలయునని స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013 వ సంవత్సరము, 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారము పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) నిబంధనమనుసరించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఇందుములమూలంగా నోటీసు జారి చేయబడినది.

చింతలపూడి ఎత్తిపోతల పథకంకు సంబంధించి అధ్యయనం చేయబడినది. ఈ భూసేకరణ వలన నిర్వాసితులైన కుటుంబాలు ఏమియు లేవు.

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా వారు పైన పేర్కొనిన చట్టంలో సెక్షన్ -12 క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించి ప్రత్యేక ఉపకలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-2, ఏలూరు వార్కి, వారి సిబ్బందికి మరియు పనివారలకు ఆ భూముల భూసేకరణ కై పై సెక్షన్ క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు అధికారము ఇవ్వబడింది.

పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేది నుంచి ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం / ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్ -II, ఏలూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం/ కొనుగోలు (క్రయ విక్రయములు ) లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయడమైనది.

పై చట్టంలో సెక్షన్ 15 ననుసరించి భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములు/ఆక్షేపణలు ఉన్న యెడల సంబంధించిన వ్యక్తి /వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం /ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్ -2, ఏలూరు వారి ఎదుట అభ్యర్ధనలు దాఖలు చేసుకొనవచ్చును.

**షెడ్యూలు**

మండలం: చింతలపూడి | గ్రామం : చింతలపూడి

| క్రమ సంఖ్య | సర్వే నెం సబ్ డివిజన్ నెం | భూసేకరణకు సేకరించిన విస్తీర్ణం ఎకరాలు | భూస్వభావం | యజమాని/పట్టదారుని పేరు లేదా అనుభవదారుని పేరు | దిక్కులు వివరములు: ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | భూమి పై ఉన్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 542/1B | 2.07 | AWD | అన్ కల్టివేటెడ్ ల్యాండ్ (AWD) / గోకవరపు సుధారాణి | 542/7B, 8A, 530 | 542/1C, 8B | 541 | 542/1A,7A | సాగుభూమి |
| 2 | 542/7B | 0.21 | AWD | పల్లె సుందరమ్మ (AWD) / చల్లమాల కాంతమ్మ | 530 | 542/1B | 540/1B,1A | 540/7A | సాగుభూమి |
| 3 | 542/8A | 0.09 | గయ్యాలు | పల్లె సుందరమ్మ గయ్యాలు | 530 | 542/8B | 542/1C,1B | 542/1B | |
| | | మొత్తం | | 2.37 | | | | | |

సం//- పి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref: No.C1/392 /2017, date: 30 -04-2023

స్పెషల్ కలెక్టర్ ( భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

**ఫారం నెం. VI (ఎ)**

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 19, సబ్ రూల్ (1) ననుసరించి)

**ప్రాథమిక ప్రకటన**

ఈ దిగువనుదహరించిన షెడ్యూల్ దాఖలు భూములను ఏలూరు జిల్లా చింతలపూడి మండల ఎర్రగుంటపల్లి గ్రామం నందు ప్రజా ప్రయోజనమునకై అనగా చింతలపూడి ఎత్తిపోతల పథకం కొరకు నిర్మాణము కొరకు భూమి కావలయునని స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013 వ సంవత్సరము, 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారము పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) నిబంధనమనుసరించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఇందుములమూలంగా నోటీసు జారి చేయబడినది.

చింతలపూడి ఎత్తిపోతల పథకంకు సంబంధించి అధ్యయనం చేయబడినది. ఈ భూసేకరణ వలన నిర్వాసితులైన కుటుంబాలు ఏమియు లేవు.

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా వారు పైన పేర్కొనిన చట్టంలో సెక్షన్ -12 క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించి ప్రత్యేక ఉపకలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-2, ఏలూరు వార్కి, వారి సిబ్బందికి మరియు పనివారలకు ఆ భూముల భూసేకరణ కై పై సెక్షన్ క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు అధికారము ఇవ్వబడింది.

పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేది నుంచి ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం / ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్ -II, ఏలూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం/ కొనుగోలు (క్రయ విక్రయములు ) లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయడమైనది.

పై చట్టంలో సెక్షన్ 15 ననుసరించి భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములు/ఆక్షేపణలు ఉన్న యెడల సంబంధించిన వ్యక్తి /వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం /ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్ -2, ఏలూరు వారి ఎదుట అభ్యర్ధనలు దాఖలు చేసుకొనవచ్చును.

**షెడ్యూలు**

మండలం: చింతలపూడి | గ్రామం : ఎర్రగుంటపల్లి

| క్రమ సంఖ్య | సర్వే నెం సబ్ డివిజన్ నెం | భూసేకరణకు సేకరించిన విస్తీర్ణం ఎకరాలు | భూస్వభావం | యజమాని/పట్టదారుని పేరు లేదా అనుభవదారుని పేరు | దిక్కులు వివరములు: ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | భూమి పై ఉన్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 169/1B1 | 0.05 | గయ్యాలు | సాదరబోయిన వరలక్ష్మి | 169/1A | 169/2B1 | 169/1B2 | 168 | మొక్కజొన్న, పైప్ లైన్ |
| 2 | 255/1B | 0.12 | గయ్యాలు | కుప్పల చెన్నయ్య | 255/1A | 255/3A2 | 255/3B | 255/5 | మొక్కజొన్న, పైప్ లైన్ |
| 3 | 255/11B | 0.11 | గయ్యాలు | సాదరబోయిన శ్రీనివాసరావు | 255/11A | 168 | 168 | 168 | మొక్కజొన్న, పైప్ లైన్ |
| 4 | 492/1B | 0.06 | గయ్యాలు | కటారి చెన్నయ్య | 492/1A | 492/15B | 492/3 | Village No.22 Gudipadu [illegible] | వరి, పైప్ లైన్ |
| 5 | 492/2B | 0.09 | గయ్యాలు | గోలి వెంకట రెడ్డి, శాంతమ్మ | 492/15A | 492/16B | 492/3 | 492/1B | వరి, పైప్ లైన్ |
| 6 | 492/15B | 0.22 | గయ్యాలు | పోతునూరి వెంకటేశ్వరరావు | 492/2A | 257 | 492/3 | 492/16A | వరి, పైప్ లైన్ |
| 7 | 492/16B | 0.18 | గయ్యాలు | గోలి వెంకట రెడ్డి, శాంత రెడ్డి | 492/16A | 492/2B | 492/3 | 492/15B | వరి, పైప్ లైన్ |
| 8 | 492/12A | 0.07 | గయ్యాలు | కుప్పల చెన్నమ్మ | 492/3 | 492/3A | 492/12B | Village No.22 Gudipadu [illegible] | వరి, పైప్ లైన్ |
| 9 | 492/13A | 0.13 | గయ్యాలు | కుప్పల చెన్నమ్మ | 492/3 | 492/14A | 492/13B | 492/12A | వరి, పైప్ లైన్ |
| 10 | 492/14A | 0.04 | గయ్యాలు | గొంటు వెంకయ్య | 492/3 | 493 | 492/14B | 492/13B | వరి, పైప్ లైన్ |
| | | మొత్తం | | 1.07 | | | | | |

సం//- పి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

# నాలుగవ రోజు పోటీలోనూ పట్టు వీడని క్రీడాకారులు

**తిరుపతి (క్రీడ), మే 4, ప్రభాతవార్త:** నాలుగవ రోజు పోటీలోనూ పట్టువీడకుండా క్రీడాకారులు విజయం సాధించారు. ఖోఖో పురుషుల విభాగంలో గంటూరు పై విశాఖ పట్నం విజయం సాధించింది. కృష్ణ పై విజయనగరం విజయం



సాధించింది. అనంతపురం పై ప్రకాశం విజయం సాధించింది. చిత్తూరు పై ఈస్ట్ గోదావరి విజయం సాధించింది. రన్నింగ్ రేస్ మహిళల విభాగంలో విశాఖపట్నం 25 పాయింట్లుతో మొదటి స్థానం సాధించింది. అనంతపురం 13 పాయింట్లుతో మొదటి స్థానం సాధించింది. కర్నూల్ 12 పాయింట్లుతో మూడో స్థానం సాధించింది. రన్నింగ్ రేస్ పురుషుల విభాగంలో విజయనగరం 21 పాయింట్ల కైవసం చేసుకుని మొదటి స్థానంలో నిలిచింది. విశాఖపట్నం 14 పాయింట్ల కైవసం చేసుకుని రెండో స్థానంలో నిలిచింది. వెస్ట్ గోదావరి 12 పాయింట్లు కైవసం చేసుకుని మూడో స్థానంలో నిలిచింది. వెయిట్ లిఫ్టింగ్ మహిళా విభాగంలో వెస్ట్ గోదావరి 14 పాయింట్లు మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. శ్రీకాకుళం 14 పాయింట్లు రెండవ స్థానంలో నిలిచింది. గుంటూరు 11 పాయింట్లతో మూడవ స్థానంలో నిలిచింది. వెయిట్ లిఫ్టింగ్ పురుషుల విభాగంలో వెస్ట్ గోదావరి 14 పాయింట్లు మొదటి స్థానంలో నిలిచింది. కర్నూల్ 19 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. ఈస్ట్ గోదావరి 15 మూడో స్థానంలో నిలిచింది. పురుషుల టీం చాంపియన్‌షిప్ బ్యాట్మెంటన్ పురుషుల విభాగం వెస్ట్ గోదావరి మొదటి స్థానం సాధించింది. కడప రెండవ స్థానం సాధించింది. కృష్ణ మూడవ స్థానాన్ని సాధించింది. మహిళల టీం చాంపియన్‌షిప్ బ్యాట్మెంటన్ మహిళల విభాగంలో గెలిచిన జిల్లాలు వెస్ట్ గోదావరి మొదటి స్థానం, కృష్ణ రెండవ స్థానం, కడప మూడవ స్థానాన్ని సాధించిందని సెట్విన్ సిఈవో డా. వి. మురళీకృష్ణ పర్యవేక్షణలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై. ప్రవీణ్, కర్నూల్ జాయింట్ సెక్రెటరీ ఆర్. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణామూర్తికి విశేషపూజలు

# భక్తి శ్రద్ధలతో మోకరిల్లిన భక్తులు

**శ్రీకాళహస్తి,మే 4 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం షోడశాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న గురుదక్షిణామూర్తికి హారతులిస్తున్న దృశ్యం

గురువు దక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తుల సందడి సంబరాలు చోటు చేసుకున్నాయి. స్వామికి రక రకాల ద్రవ్యాలను సమర్పించారు. ప్రధానార్చకులు కరుణాకర్ గురుకల్ సారథ్యంలోపూజలు నిర్వహించగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సేవల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. వచ్చిన భక్తులకు సపరిచర్యలు అందించారు. చదువుల రేడుకు చందనాలంకారం: చదువుల గురువు గురు దక్షిణామూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్య పూజలు,అభిషేకాలకు అలరారు తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ంచారు. ఆలయంలో పరీక్షల కారణంగా భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు. క్షేత్రపాలకునికి షోడషా భిషేకాలు: శ్రీకాళహస్తీశ్వ రాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణా మూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయం భువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గి స్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు.ఉదయం ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు,పెరుగు, పంచామృతం, చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో,స్వర్ణాభరణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.

ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఒ లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, ఎపిఆర్ఓ నాగభూషణం నాయక్, శ్రీనివాసరాజు స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు. పూజలు,అభిషేకాలను ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారథ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

# రైల్వే ట్రాక్‌పై సెల్‌ఫోన్ మాట్లాడుతూ రైలు ఢీకొనటంతో కార్మికుడు మృతి

**జగ్గయ్యపేట, మే 4, ప్రభాతవార్త :** నిర్లక్ష్యంగా రైల్వే ట్రాక్‌పై సెల్‌ఫోన్ మాట్లాడుతున్న వ్యవసాయ కార్మికుడు మురుగన్ (35)ను రైలు ఢీకొనటంతో మృతి చెందాడు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణశివారులోని కె అగ్రహారం పోవు మార్గంలో రైల్వే బ్రిడ్జి ప్రాంతంలోని పద్మావతినగర్‌లో గురువారం సాయంత్రం ఈప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తమిళనాడు రాష్ట్రానికి చెందిన నలుగురు వరికోత మిషన్ కార్మికులు రైల్వే ట్రాక్ ఎక్కి ఫోన్‌లో మాట్లాడుతున్నారు. వీరి ఫోన్ సంభాషణల్లో మునిగిపోయి గూడ్స్ రైలు వస్తున్న విషయాన్ని గమనించకపోవటంతో ప్రమాదం జరిగింది. నలుగురిలో ముగ్గురు పక్కకు తప్పుకోగా మురుగన్‌ను రైలు ఢీ కొట్టింది. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. జగ్గయ్యపేట పట్టణ ఎస్ఐ సంఘటన ప్రాంతానికి వెళ్ళి పరిశీలించి రైల్వే పోలీసులకు సమాచారం అందజేశారు.

# వర్షపునీటితో నిండిన వెలిగొండ ప్రాజెక్టు సొరంగాలు

## - కొట్టుకుపోయిన లోకో రైలు పట్టాలు

## - నీళ్లు తోడేందుకు అధికారులు చర్యలు

పెద్దదోర్నాల, మే4, ప్రభాతవార్త: గత రెండు రోజులుగా అటవీ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలతో పెద్దదోర్నాల మండలం కొత్తూరు వద్ద శ్రీ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు కాలువలు వర్షపు నీటితో నిండిపోయాయి. దీంతో రెండవో



టన్నల్ (రెండో సొరంగం) సుమారు 18 అడుగులు మేర వర్షం నీరు చేరి నీటితో మునిగిపోగా మొదటి సొరంగం పాక్షికంగా నిండింది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు అడవిలో నుంచి వర్షపు నీరు వెలిగొండ కాలువల్లో చేరింది. నీటి ఉధృతికి సొరంగంలోనికి లోకో రైల్ పట్టాలు కొట్టుకుపోయాయి. యంత్రాలు పూర్తిగా తడిచిపోయాయి. పనిముట్లు వస్తువులు నీటిలో మునిగిపోయాయి. కార్మికుల వస్తువులు కూడా నీటిలో మునిగిపోయాయి. దీంతో అధికారులు అప్రమత్తమై సొరంగాలలో చేరిన నీటిని యంత్రాలతో బయటికి తోడేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఏదిఏమైనప్పటికి భారీ వర్షాలు కురిసి శ్రీశైలం ప్రాజెక్టు డ్యాంకు వరద నీరు చేరిందంటే వెలిగొండ ప్రాజెక్టు హెడ్ రెగ్యులేటర్ వైపుకు వరద నీరు మల్లుతుంది. అయితే అక్కడ ఏమైనా లీకేజీలు ఉంటే శ్రీశైలం డ్యాంకు వరద నీరు చేకముందే హెడ్ రెగ్యులేటర్ వద్ద ఏమైనా లీకులు ఉంటే ముందస్తుగా భద్రతా చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత ప్రజలు అధికారులు కోరుతున్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకునే చందంగా లేకుండా పొంచి ఉన్న ప్రమాదాన్ని గుర్తు ఎరిగి భద్రతా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు సూచిస్తున్నారు.

# దుర్గ గుడి సూపరింటెండెంట్ లాకర్ నుండి 177.9 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్న ఎసిబి అధికారులు

## - 1585 గ్రాముల వెండి వస్తువులను కూడ స్వాధీనం చేసుకున్న వైనం

## - రాజమండ్రి ఎసిబి స్పెషల్ జడ్జి కోర్టులో హాజరుపరుస్తామన్న అధికారులు

**విజయవాడ క్రైం,మే 4,ప్రభాతవార్త:** విజయవాడ,దుర్గ గుడిలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న వాసా నగేష్‌పై ఆదాయానికి మించి ఆస్థులు కూడబెట్టాడంటూ ఎసిబి అధికారులు కేసు నమోదు చేసి దాడులు చేసిన వైనం పాఠకులకు తెలిసిందే. ఈ దాడుల్లో కుమ్మరిపాలెం లోని లోటస్ లెజెండ్ అపార్ట్‌మెంట్,ప్లాట్ నెంబర్ ఎఫ్-34 లోని నివాసం,తూరు ,పశ్చిమ గోదావరి జిల్లాల లోని భీమడోలు,ద్వారకా తిరుమల,నిడదవోలు మరి కొన్ని చోట్ల ఎసిబి అధికారులు తనిఖీలను నిర్వహించారు. ఆయన ఇంటిలో 1,17.91 లక్షల నగదు,209.10 గ్రాముల బంగారం,ద్వారకా తిరుమలలో జి'4 ఇల్లు,తాడేపల్లి గూడెంలో ఇల్లు,జంగారెడ్డి గూడెంలో ఇల్లు,నిడదవోలులో ఇంటి ప్లాట్,ఇల్లు,సుజుకి వ్యాగన్-ఆర్ కారు,రెండు యాక్టివా స్కూటర్లను గుర్తించారు. గురువారం అతని భార్య,కుమారుడు,మధ్యవర్తుల సమక్షంలో అతని పేరున ఉన్న యూనియన్ బ్యాంకు లాకర్‌ను తెరిచారు. అందులో 177.9 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు 1585 గ్రాముల వెండి వస్తువులను కూడ ఎసిబి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రాజమండ్రి స్పెషల్ జడ్జి కోర్టులో నగేష్‌ను హాజరుపర్చనున్నట్లు అధికారులు తెలిపారు. సబ్ రిజిస్ట్రార్ అరెస్ట్. పటమట సబ్ రిజిస్ట్రార్ అజ్జా రాఘవరావుపై నమోదైన ఆదాయానికి మించి ఆస్థుల కేసులో అతనితో పాటు డాక్యుమెంట్ రైటర్లు,సాధారణ ప్రజల నుండి వసూలు చేసి ఎస్ఆర్ఓకు అందచేసిన ప్రైవేటు వ్యక్తులైన మట్లి సుబ్బారెడ్డి,వెంపటాపు దుర్గాప్రసాద్,తమ్మిరెడ్డి శివ కిరణ్‌లను అరెస్ట్ చేసిన అధికారులు గురువారం విజయవాడ ఎసిబి కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి వారికి 14 రోజుల పాటు రిమాండును విధించారు.



అర్జ రాఘవరావుకు భార్య పేరుతో రావరప్పాడు వద్ద జి ప్లస్ డూప్లెక్స్ ఇల్లు,కుమారుని పేరుతో పులిగడ్డ అవనిగడ్డ వద్ద ఖాళీ స్థలం,కుమారుని పేరుతో అన్నపూర్ణ టవర్స్‌లో ప్లాట్,గుండాల వద్ద కుమారుని పేరుతో రెండు ప్లాట్లు,ఎస్‌బిఐ కాలనీ విజయవాడలో ఒక ప్లాట్ కుమారుని పేరుతో,అవనిగడ్డ వద్ద మరొక ప్లాట్,వోక్స్ వాగన్ పోలో కార్,స్కోడా కార్,రెండు థార్ జీప్‌లు,రెండు ద్విచక్ర వాహనాలు,1580 గ్రాముల బంగారు ఆభరణాలు,రూ.12లక్షల71వేల950 నగదు,18 లక్షల విలువ చేసే గృహోపకరణాలు,7 లక్షల విలువ గలిగిన ప్రామిసరీ నోట్లు,ఇతర పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు రిమాండ్ రిపోర్టులో పొందుపర్చారు.

# రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్‌గా పల్లె రవికుమార్‌గౌడ్



**హైదరాబాద్, మే 4 ప్రభాతవార్త:** రాష్ట్ర గీతా కార్మిక సహకార ఆర్థిక సంస్థ కార్పొరేషన్ తొలి చైర్మన్‌గా సీనియర్ జర్నలిస్టు పల్లె రవికుమార్ గౌడ్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.ఈ పదవిలో పల్లె రవికుమార్ రెండేండ్ల పాటు కొనసాగనున్నారు.నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం, బొడంగిపర్తి గ్రామానికి చెందిన పల్లె రవికుమార్ జర్నలిస్టుగా వివిధ దినపత్రికలలో సుదీర్ఘకాలం పనిచేశారు.ఆయన భార్య పల్లె కల్యాణి ప్రస్తుతం చండూరు ఎంపిపిగా కొనసాగుతున్నారు.కమ్యూనిస్టు కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన పల్లె రవికుమార్‌గౌడ్ విద్యార్థి దశలోనే మునుగోడు సెగ్మెంట్లో ఫ్లోరైడ్ సమస్య, నిరుద్యోగం, ఉద్యోగాల కల్పనతో పాటు అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించారు.తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఏర్పాటులో కీలకంగా ఉన్న రవికుమార్‌గౌడ్ జర్నలిస్టులను, వివిధ పార్టీల నేతలను ఏకం చేసి పోరుబాట పట్టించారు.ఈ సందర్భంగా పల్లె రవి కుమార్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తన పాత్రను గుర్తించి తనకు కార్పొరేషన్ పదవిని ఇచ్చిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలుగు రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయంపై బిఆర్ఎస్ పోరుబాట

## - రానున్న ఎన్నికల్లో ఎపిలోని అన్నీ స్థానాల్లో బిఆర్ఎస్ పోటీ

## - ఢిల్లీలో ఎపి బిఆర్ఎస్ చీఫ్ డాక్టర్ తోట చంద్రశేఖర్

**గుంటూరు కలెక్టరేట్, మే 4, ప్రభాతవార్త :** మతతత్వ బిజేపిని దేశంలో అడ్డుకునే సత్తా భారత రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు కె.చంద్రశేఖర్‌రావుకు మాత్రమే ఉందని ఆ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్ పేర్కొన్నారు.గురువారం ఢిల్లీలో జరిగిన బిఆర్ఎస్ భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ తోట తెలంగాణా సిఎం కేసిఆర్‌కు దుశ్శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా తోట మాట్లాడుతూ ఢిల్లీలో తెలుగువారికి సగర్వ వేదికగా బిఆర్ఎస్ భవన్ నిలుస్తుందని ఆకాంక్షించారు.ఓవైపు కేసిఆర్ అభివృద్ధి విధానాలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుండగా మరోవైపు బిజేపి నాయకత్వం మతాల మధ్య చిచ్చు రాజేసి ప్రజల మధ్య వైషమ్యాలు ఉసిగొల్పుతుందని ఎద్దేవ చేశారు.దక్షిణాది రాష్ట్రాల్లోనే కేసిఆర్ నాయకత్వానికి ప్రజల నుండి అపూర్వ ఆదరణ లభిస్తుందని కొనియాడారు.దేశ రాజధానిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలకోసం బిఆర్ఎస్ భవన్‌ను అతి తక్కువ కాలంలోనే నిర్మించి కేసిఆర్ రికార్డు సృష్టించారన్నారు.ఇరు తెలుగు రాష్ట్రాల్లో బిఆర్ఎస్‌కు ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందనడానికి బిఆర్ఎస్ లోకి వేలాదిమంది చేరికలే నిదర్శనంగా నిలుస్తాయని స్పష్టంచేశారు.రాబోయే ఎన్నికల్లో ఏపిలో 25లోక్‌సభ,175అసెంబ్లీ స్థానాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు పోటీచేస్తారని ప్రకటించారు.విభజన హామీలు రాబట్టుకునే సత్తా ఒక్క బిఆర్ఎస్‌కి మాత్రమే ఉందని అభిప్రాయపడ్డారు.రానున్న కాలంలో జాతీయ రాజకీయాల్లో తెలుగు వారికి సముచిత స్థానం దక్కుతుందని ఆకాంక్షించారు.బిఆర్ఎస్ భవన్ ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి కేటి రామారావుతో పాటు పలువురు తెలంగాణా మంత్రులతో డాక్టర్ తోట చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

# ఎస్వీఅన్నప్రసాదానికి రూ.10లక్షలు విరాళం

**తిరుమల,మే 4 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్నప్రసాద ట్రస్ట్‌కు తిరుమలలోని ఆస్థానమండపంకు చెందిన దుకాణాదారులు 10లక్షలు రూపాయలు విరాళాల చెక్కును అందజేశారు .2014 వ సంవత్సరం వరకు మెట్లోత్సవం సందర్భంగా మొదటిఘాట్‌లో 7వమైలు ఆంజనేయస్వామి ఆలయం వద్ద భక్తులకు అన్నదానం నిర్వహిస్తూ వచ్చారు. 2014 నుంచి అన్నదానకార్యక్రమాన్ని టిటిడి నిలిపవేసింది. ఆ మొత్తాన్ని గురువారం అన్నప్రసాదానికి 10లక్షలు రూపాయలు విరాళంగా దుకాణాదారులు రఘు,మునికృష్ణా తదితరులు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు.



# వైభవంగా నృసింహజయంతి అభిషేకాలు

**తిరుమల,మే 4ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం వైభవంగా నృసింహస్వామి జయంతి వేడుకలు జరిగాయి. ప్రతి ఏటా వైశాఖమాసంలో నిర్వహిస్తారు. తిరుమలఆలయం మొదటిప్రాకారంలో గర్భాలయానికి ఈశాన్యంవైపు మండపంలో పడమరగా యోగ నరసింహస్వామి ఉప ఆలయం ఉంది. యోగముద్రలో ఉన్న ఈ విగ్రహాన్ని శాస్త్రప్రకారం రూపొందించారు. స్వామివారికి నాలుగుచేతులుంటాయి. పైచేతుల్లో శంఖుచక్రాలు, క్రింది చేతులతో ధ్యాననిష్టను సూచిస్తాయి.



ఇక్కడ స్వామివారు సగంభాగం మానవరూపంలో, మరో సగభాగం శ్రీవారి అవతారమైన సింహం రూపంలో ఉంటారు. ఉదయం విశేష అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం వసంతమండపంలో నరసింహస్వామి స్వామి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ శ్రీహరి ,అర్చకులు పాల్గొన్నారు.

## నాలుగేళ్ల చిన్నారిపై 'హత్యాచారం' కేసులో

# దోషికి క్షమాభిక్ష నిరాకరించిన రాష్ట్రపతి

**న్యూఢిల్లీ, మే 4:** మహారాష్ట్రలో నాలుగేళ్ల చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడి హత్యగావించిన కేసులో దోషికి క్షమాభిక్ష పెట్టేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిరాకరించారు. 2008 నాటి ఈ కేసులో దోషి వసంతసంపత్ దుపారే దాఖలు చేసిన క్షమాభిక్ష పిటిషన్‌ను ఆమె తిరస్కరించారు. ఈ విషయాన్ని రాష్ట్రపతి కార్యాలయం గురు వారం వెల్లడించింది. ఈ యేడాది మార్చి 28న దుపారే క్షమాభిక్ష పిటిషన్‌ను కేంద్ర హోంశాఖ.. రాష్ట్రపతి కార్యాలయానికి సిఫా రసు చేసింది. ఈ పిటిషన్‌ను ఏప్రిల్ 10న రాష్ట్రపతి ముర్ము తిరస్కరించారని రాష్ట్రపతి సెక్రటేరియట్ తెలిపింది.



**కేసు వివరాలు..**

2008లో మహారాష్ట్రలో ఓ నాలుగేళ్ల బాలికపై వసంతసంపత్ దుపారే(అప్పటికి అతని వయసు 46 యేళ్లు) అత్యాచారం జరిపి, అనంతరం హత్యగావించాడు. చిన్నారి పొరుగింట్లో ఉండే దుపారే..తినుబండారాల ఆశ చూపి ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం ఆ బాలికను బండరాళ్లతో మోది హత్య చేశాడు. చిన్నారి తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు దుపారేను అరెస్ట్ చేశారు. దీనిపై విచారణ జరిపిన ట్రయల్ కోర్టు దుపారేను దోషిగా తేల్చి మరణశిక్ష విధించింది. ఆ శిక్షను బాంబే హైకోర్టు సమర్థించింది. ఈ తీర్పుపై దుపారే 2014లో సుప్రీంకోర్టుకు వెళ్లాడు. అక్కడ కూడా ఊరట లభించలేదు. మరణశిక్షను సుప్రీంకోర్టు సమర్థించింది. దాంతో, ఆ తీర్పును పున:సమీక్షించాలని కోరుతూ 2016లో మరో పిటిషన్ వేశాడు. ఆ రివ్యూ పిటిషన్‌ను సుప్రీంకోర్టు 2017లో కొట్టివేసింది. అతడు చేసింది అత్యంత హేయమైన నేరమని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. దాంతో, అతడు రాష్ట్రపతిని క్షమాభిక్ష కోరగా తిరస్కరించారు.

# ప్రజాసంఘాలు, పార్టీల ఆందోళనతో ఉద్రిక్తత




ప్రసంగిస్తున్న టిజెఎస్‌చీఫ్ ప్రొఫెసర్ కోదండరామ్

## ప్రొఫెసర్ కోదండరామ్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళీ సహా పలువురి అరెస్టు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 4, ప్రభాతవార్త:** రైతుల పంటలకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రజాసంఘాల నేతలు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి వినతిపత్రం ఇవ్వడానికి బయలుదేరిన రైతు సంఘాల నేతల ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్యవిజ్ఞానకేంద్రంలో రైతు స్వరాజ్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలు, పంటనష్టాలు, పంటల బీమా అవసరం అనే అంశంపై వివిధ రాజకీయ పార్టీలతో పాటు రైతు సంఘాల ప్రతినిధులతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించింది. సమావేశంలో తీసుకున్న నిర్ణయా లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఉద్దేశంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలవాలని నిర్ణయించింది. ఆ నిర్ణయం మేరకు తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్, సోషల్ డెమోక్రటిక్ ఫోరం కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే ఎం.కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళీ, రైతు స్వరాజ్యవేదిక నేతలు రవి కన్నెగంటి, విస్సా కిరణ్, టివివి అధ్యక్షుడు అంబటి నాగయ్య, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నేత డి.సుధాకర్ ఎస్‌డిఎఫ్ నాయకలు సంఘం రెడ్డి, పృథ్విరాజ్, వెంకటయాదవ్ తదితరులు బయలు దేరడానికి ఉపక్రమించారు. మంత్రులను కలవడానికి అనుమతులు లేవని పోలీసులు వీరందరిని అరెస్టుచేసి వివిధ పోలీసుస్టేషన్‌లకు తరలించారు.

అధికారులు, మంత్రులు అందుబాటులో ఉండడం లేదని, సమస్యలను విన్నవించుకోవడానికి పరిస్థితులు అనుకూలంగా లేవని, కోర్టు తీర్పులిస్తే అమలు చేయని పరిస్థితి రాష్ట్రంలో ఉందని అన్నారు. ఇందులో భాగంగానే రైతుస్వరాజ్య వేదిక రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించి సంబంధిత శాఖ మంత్రులను, అధికారులను కలవాలని నిర్ణయించిందని, అక్కడికి వెళ్లడానికి ఎటువంటి అనుమతులు లేవనే కారణంతో తమను అక్కడికి వెళ్లనివ్వకుండా అడ్డున్నారని మండిపడ్డారు. అన్నిరాజకీయ పార్టీలతో కూడిన ప్రతినిధి బృందాన్ని కలవడానికి అనుమతి ఇవ్వాలని, రైతుల బాధలు తెలుసుకోవాలని, తక్షణ చర్యలు అమలు చేయాలని, తక్షణంగా నిధుల విడుదలకు సంబంధించి జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇవ్వాల్సిన పరిహారాన్ని ఇవ్వకుండా గత కొన్ని నెలల నుంచి వాయిదా వేసుకుంటూ వస్తున్న పరిహారాన్ని వెంటనే చెల్లించాలని, వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి పంటల భీమా పథకాన్ని అమలు చేయాలని, దీనికి సంబంధించి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్‌చేశారు.

తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళీ, మాజీ ఎమ్మెల్యే ఎం.కోదండరెడ్డి మాట్లాడుతూ ఏ రైతుకు కూడా రుణ సౌకర్యం దొరకడం లేదని, వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి రుణాలు తీసుకుంటూ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాలు లేవు, కల్లాలు లేవని, ప్రభుత్వానికి ఎన్ని వినతిపత్రాలు సమర్పించినా కూడా ప్రయోజనం లేకుండాపోయిందని అన్నారు. సిఎం కెసిఆర్ 2.2లక్షల ఎకరాల్లో ఎకరానికి రూ.10వేలు విపత్తు సహాయం ఇస్తామని కౌలు రైతులు సాగుచేస్తున్న చోట వారి అకౌంట్లలో వేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. అయితే నష్టపోయిన రైతుల జాబితా తయారు చేయడంలో వేలాది మంది బాధిత రైతుల పేర్లు నమోదు కాలేదన్నారు.

# అందుబాటులో నీట్-2023 అడ్మిట్‌కార్డులు

## రాష్ట్రం నుంచి 70వేల మంది వరకు దరఖాస్తు 24 కేంద్రాల్లో పరీక్ష నిర్వహణ

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్) యూజీ -2023కు సంబంధించిన అడ్మిట్ కార్డ్స్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) అందుబాటులో ఉంచింది. దేశవ్యాప్తంగా సుమారు 15 లక్షల మంది వరకు నీట్(యూజీ)-2023కి దరఖాస్తు చేసుకు న్నారు. ఈ నెల 7న దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష జరగనుంది. పరీక్షను మధ్యా హ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.20 గంటల వరకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ఎన్‌టీఏ పూర్తి చేసింది. దేశవ్యాప్తంగా 499 నగరాలు, పట్టణాల్లో నీట్ పరీక్షను నిర్వహిస్తున్నారు. తెలుగుతోపాటు మొత్తం 13 ప్రాంతీయ భాషల్లో నీట్‌ను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఎంబీబీఎస్, బీడీఎస్‌తోపాటు వైద్య రంగానికి అనుబంధంగా ఉన్న మొత్తం 10 కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నీట్(యూజీ) పరీక్షను జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణ రాష్ట్రంలోనూ హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్‌లో మొత్తం 24 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో ఈ ఏడాది 17 ప్రభుత్వ, 24 ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో అడ్మిషన్లకు అవకాశం ఉంది. నీట్ పరీక్ష ముగిసి ఫలితాలు వెలువడే సమయానికి మరికొన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు అనుమతి వచ్చే అవకాశం ఉంటుందని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు చెబుతున్నారు. గత ఏడాది రాష్ట్రంలో 61,207 మంది నీట్ పరీక్షకు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 59,296 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష రాసిన వారిలో 35,148 మంది అర్హత సాధించారు.

# నా కెరీర్‌లో హయ్యస్ట్ గ్రాసర్ మూవీ అవుతుంది: 'అల్లరి' నరేష్

హీరో 'అల్లరి' నరేష్, దర్శకుడు విజయ్ కనకమేడల మరో యూనిక్, ఇంటెన్స్ మూవీ 'ఉగ్రం'తో ఈచిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది నిర్మించారు. మిర్నా మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. మే 5న (నేడు) ప్రేక్షకులముందుకు ఈచి త్రం రాబోతోంది.. ఈసందర్భంగా యూ నిట్ మీడియాతో మాట్లాడింది.. కొన్ని ప్రశ్నలకు అల్లరి నరేష్, దర్శకుడు విజయ్ తదిత రులు సమాధానం ఇచ్చారు. వారి మాట ల్లోనే.. ఈచిత్రం



ప్రత్యేకమైన సినిమాగా అలరిస్తుంది.. నాందిచేసినపుడు ఎంత గర్వంగా అన్పించిందో ఉగ్రం కూడ అలాగే అన్పించింది.. కామెడీని మనం చిన్నచూపు చూస్తా.. కానీ కామెడీ చేసిన వాళ్లు ఏదైనా చేస్తారు. నవరసాల్లో కష్టమైంది హాస్యం. నవ్వించటం కష్టం .,ఏడిపించటం సులువు.. దర్శకుడు విజయ్ టాస్క్ మాస్టర్. ముందే నా బలాలు, బలహీనతలు చెప్పారు. పాత నరేష్ ఎక్కడా కన్పించకూడదనిచెప్పారు.. విజయ్ ఏం చెప్పారో అదిచేశాను.. తను యాక్ట్ చేసి మరీ చూపిం చారు.. ఒక నటుడిగా చాలా పేరు తెచ్చుకోవాలని నాకూ ఉంటుంది.. అలాగే కొత్తదనం కూడ ప్రయత్నించాలి.. గమ్యం, శంభోశివశంభో మహర్షి చిత్రాలు కొత్తదారిలో వెళ్లడాన్ని నమ్మకాన్ని ఇచా ్చయి.. ఆ క్రమంలోనే నాంది వచ్చింది. ఇపుడు ఉగ్రం వస్తోంది. మొన్న సినిమా చూశాను. .నా కెరీర్‌లో హయ్యస్ట్ గ్రాసర్ మూవీగా ఉగ్రం నిలుస్తుంది..

**దర్శకుడు విజయ్ కనకమేడల స్పందన:** ఈ కథ అనుకున్నపుడే నరేష్ గారిని ఊహించుకున్నాను. యాక్షన్‌తోపాటు ఎమోషన్, ఫ్యామిలీ డ్రామా కూడ ఉంటుంది..

**నిర్మాత సాహు గారపాటి స్పందన:** ఓసారి అడుగుపెట్టాక అన్నీ చేయాలి.. అందరి హీరోలతో కలిసి పనిచేయాలని ఉంది..

**అబ్బూరి రవి స్పందన:** గత ఇరవై ఏళ్లుగా నేను ఎంతో బాధ్యతతో మాటలు రాస్తున్నాను అలాంటి మాట ఒకటి రాయాలని అనుకున్నపుడు ఎంతో ఆలోచించి ఉంటాను.. కేవలం అక్కడ ఉన్న పాత్ర దాని ఎమోషన్‌ను చెప్పటానికి మాత్రమే ఆ మాట రాయాల్సివచ్చింది. ఒక చెడు మాట రాయాలనే ఉద్దేశ్యం కాదు.

# ప్రతి 10 నిముషాలకు కొత్త సర్‌ప్రైజ్: అక్కినేని నాగచైతన్య

యంగ్ హీరో అక్కినేని నాగచైతన్య, లీడింగ్ ఫిల్మ్ మేకర్ వెంకట్ ప్రభుల తెలుగు, తమిళ ద్విభాషా చిత్రం 'కస్టడీ'... మోస్ట్ అవైటెడ్ మూవీస్‌లో ఒకటి... కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై భారీ నిర్మాణ విలువలు, సాంకేతిక నిపుణులతో ఈసినిమా తెరకెక్కుతోంది... ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన టీజర్ గ్లింప్స్ ఫస్ట్ సింగిల్‌కు మంచి స్పందన వచ్చింది. ఈచిత్రం మే 12న థియేటర్లలోకి రానున్ననేపథ్యంలో యూనిట్ మీడియాతో మాట్లాడింది.. నాగచైతన్యమాట్లాడుతూ, ఈచిత్రం మే12న



విడుదల అవుతుందన్నారు. టీజర్‌కు తెలుగు, తమిళ ప్రేక్షకుల నుంచి చాలా మంచి స్పందన వచ్చిందన్నారు. ట్రైలర్ మే5న రాబోతోందన్నారు.. ఒక మామూలు కానిస్టేబుల్ చేతికి నిజం అనే ఆయుధం చేతిలోఉంటే తను ఎంత దూరం వెళ్తాడనే పాయింట్ వెంకట్ ప్రభు గారు చెప్పినపుడు చాలా నచ్చిందన్నారు. ఈ కథకు నేనుఎందుకు అని అడిగినపుడు, లవ్‌స్టోరీలో నా నాటన నచ్చిందని, ఈ పాత్రకే నేను సరిగ్గా సరిపోతానని చెప్పారన్నారు. నాకు ఎప్పటి నుంచో తమిళ్‌లో సినిమా చేయాలని ఉండేదన్నారు.. వెంకట్ ప్రభు గారితో అక్కడ లాంచ్ కావటం ఆయన ఇక్కడ పరిచయం కావటం చాలా ఆనందంగా ఉందన్నారు.. ఈచిత్రాన్ని ఎక్కడా రాజీపడకుండా భారీ ఎత్తున నిర్మించిన నిర్మాతల కు కృతజ్ఞతలు అన్నారు. కస్టడీలో చాలా లేయర్లు ఉన్నారని, ప్రతి పది నిముషాలకు ఒక లేయర్ రివీల్ అవుతూఉంటుందన్నారు..వెంకట్ ప్రభు మాట్లాడుతూ, నా మొదటి తెలుగు సినిమా నాగచైతన్యతోచేయటం ఆనందంగా ఉందన్నారు.ఇది కంప్లీట్ యాక్షన్ మూవీ అన్నారు. తెలుగు, తమిళ వెర్షన్లను ఒకేసారిషూట్ చేయటం జరిగిందన్నారు.. నిర్మాత శ్రీనివాస చిట్టూరి, చిత్ర సమర్పకులు పవన్ పాల్గొన్నారు.

న్యూ ఫొటోషూట్: జాన్వీకపూర్



# 'ఖుషీ' ఫస్ట్ సింగిల్ అనౌన్స్‌మెంట్



టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండ, స్టార్‌హీరోయిన్ సమంత ప్రధానపాత్రల్లో నటిస్తు న్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ ఖుషీ..మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ సంయుక్తంగా నిర్మిస్తు న్నారు. ఈచిత్రానికి శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రం నుంచి విడుదలైన ప్రచార చిత్రాలకు మంచిస్పందన వస్తోంది. కాగా మ్యూజికల్ ప్రమో షన్స్‌నుస్టార్ట్ చేసే ప్లాన్‌లో మేకర్స్ ఉన్నారు. తాజాగా ఫస్ట్‌సింగిల్‌పై ప్రకటన చేశారు.. ఈచిత్రా నికి సంబంధించి షూటింగ్ చివరి దశకుచేరుకున్నట్టు తెలుస్తోంది.. ఈ మూవీని పాన్‌ఇండియన్ రేంజ్‌లోమైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది.. యువ సంగీత దర్శకుడు హేషం అబ్దుల్ వాహాబ్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం నుంచి ' నా రోజానువ్వే...' అనే పల్లవితో సాగే ఫస్ట్‌సింగిల్‌ను మే 9న పలు భాషల్లో రిలీజ్ చేయనున్నట్టు మేకర్స్ గురువారం సాయంత్రం ప్రకటించారు.. అ ఖుషీ చిత్రాన్ని త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలుచేస్తున్నారు.

# 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి'పై ఆసక్తికర కామెంట్

అనుష్కశెట్టి నటించిన తాజా చిత్రం మిస్ శెట్టి, మిస్టర్ పోలిశెట్టి థియేటర్లలో రిలీజ్‌కు రెడీ అవుతోంది.. యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి హీరోగా అనుష్క ఫీమేల్ లీడ్‌లో నటించిన ఈ చిత్రాన్ని దర్శకుడు మహేష్‌బాబు పిచ్చిగోళ్ల తెరకెక్కిస్తున్నారు. టీజర్‌పై మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ ఆసక్తికర పోస్ట్‌పెట్టారు. 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' టీజర్ నాకు బాగా నచ్చింది.. ఎంతో రిఫ్రెషింగ్ గా అన్పిస్తోంది.. అంటూ ఆనందం వ్యక్తం చేస్తూ యూనిట్ గుడ్‌లక్ అని పేర్కొన్నారు.. దీంతో ʼరణ్ దక్షిణాది అన్నిభాషల్లో రిలీజ్ కాబోతున్న ఈచిత్రాన్ని యూవీ క్రియేషన్స్ నిర్మిస్తోంది.



మ్యాచోస్టార్ గోపీచంద్, దర్శకుడు శ్రీవాస్ కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ 'రామబాణం'.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ , వివేక్ కూచిభట్ల సంయుక్తంగా భారీగా నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో డింపుల్ హయతి హీరోయిన్‌గా నటిస్తోంది.. జగపతిబాబు, ఖుష్బూ ప్రధానపాత్రల్లో కన్పించనున్నారు. మే 5న (శుక్రవారం) ఈచిత్రం విడుదల సందర్భంగా హీరో గోపీచంద్‌తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..

# పిలుపులే మారాయి ఎమోషన్స్ మారలేదు



**'రామబాణం' ఎలా మొదలైంది?**
ఇది కంప్లీట్‌ఫ్యామిలీ ఎంటర్‌టైనర్.. కొనే న్నెళ్లుగా ఎక్కువగా యాక్షన్‌సినిమాలు చేస్తున్నాను. ఫ్యామిలీ సినిమా చేసిచాలా రోజులైంది.. వాసు (దర్శకుడుశ్రీవాస్) ముందు యాక్షన్‌ఫిల్మ్ చేద్దామన్నారు.. వద్దు మొత్తం యాక్షన్‌అయిపోతుంది.. మనం చేసిన లక్ష్యం, లౌక్యం సినిమాల్లో యాక్షన్‌తోపాటుఫ్యామిలీ ఎలిమెంట్స్ కూడ ఉన్నాయి. అలాంటి సినిమా చేద్దామని అన్నారు. ఆ సమయంలో భూపతిరాజా గారు ఈ కథ చెప్పటం,మాకు నచ్చ టం..అలా మొదలైంది.

**లక్ష్యం సినిమాకు దీనికి సంబంధం ఉందా?**
లేదు. లక్ష్యం కి రామబాణంకి అస్సలు సంబంధం లేదు.. రెండే వేర్వేరు కథలు. లక్ష్యం, లౌక్యం సెంటిమెంట్‌ను కొనసాగిస్తూ అలాంటి టైటిల్ పడితే బాగుంటుందని వాసు భావించారు.. అయితే అనుకోకుండా అన్‌స్టాపబుల్ షోకి వెళ్లటం,, అక్కడ బాలకృష్ణగారు రామబాణం అనే అద్భుతమైన టైటిల్ పెట్టటం అలా జరిగిపోయాయి..

**జగపతిబాబుతో కలిసి నటించటం ఎలా ఉంది. ? అయన పాత్ర ఎలా ఉంటుంది?**
జగపతిబాబుగారితో నాకిది రెండో సినిమా.. ఆయనన్ని కలిస్తే సొంత అన్నయ్యను కలిసినట్టు ఉంటుంది..నేను ఆయనను అనయ్య అని పిలుస్తుంటాను. ఆయనతోనటిస్తుంటే ఒక యాక్టర్‌తోచేసినట్టు ఉండదు.. అన్నయ్యతోచేసినట్టే ఉంటుంది.. అందుకే మా మధ్యసన్నివేశాలు అంతగా పండాయి.. ఈసినిమా అన్నదమ్ముల కథ .. ఇద్దరి స్వభావం ఒకటే కానీ, ఎంచుకున్న దారులు వేరు.. మంచి ఫ్యామిలీ ఎమోషన్స్ ఉంటాయి.. భూపతిరాజాగారు ఈ కథ చెప్పినపుడు ఒక ప్రేక్షకుడిగా నేను బాగా కనెక్ట్ అయ్యాను.. ఓ కమర్షియల్ సినిమాలో మెసేజ్ ఇవ్వటం కష్టం..ఈ సినిమా కమర్షియల్ ఫార్మాట్‌లో వెళ్తూనే.. ఒక మంచి సందేశం ఉటుంది.. ఇదేం కొత్త మెసేజ్ కాదు.. మన చుట్టూ జరుగుతున్నదే.. కానీ మనం దాన్ని పట్టించుకోకుండా ముందుకు వెళ్తున్నాం.. అయితే కొన్నేళ్ల తర్వాత దాని ప్రభావం ఎలా ఉంటుందో ఇపుడు తెలీదు.. కానీ తర్వాత బాధ పడతాం.. అదే విషయాన్ని ఇందులో చెప్పబోతున్నాం.

**ఇపుడు ప్రేక్షకులు సినిమాలుచూసే కోణంమారింది... ఈసమయంలో ఇలాంటికథ చేశారు కదా.. ఎలాంటిజాగ్రత్తలు తీసుకున్నారు?**
ఇపుడు అమ్మని మమ్మీ అంటున్నారు.. అన్నయ్యను బ్రో అంటున్నారు. పిలుపులే మారాయి.. ఎమో షన్స్ మారలేదు.. ఎన్నేళ్లు అయినా ఎమోషన్స్ అలాగే ఉంటాయి..మంచిసినిమా తీస్తే ప్రేక్షకులు ఎపుడూ ఆదరిస్తారు. వాళ్లు ఆదరించ లేదంటే వాళ్లని మెప్పించేసినిమా తీయలేదని అర్థం.. ఏ సినిమా అయినా ప్రేక్షకులను కథలో లీనమయ్యేలా చేయగలగాలి.. బోర్ కొట్టకుండా సినిమాలో ఇన్వాల్వ్ అయ్యేలా చేయగలిగితే.. ఏ సినిమా అయిన కచ్చితంగా ఆడుతుంది.. కరెక్ట్ కంటెంట్ ఇస్తే ఆడియెన్స్ ఏసినిమా అయినా చూస్తున్నారు. ఆడియెన్స్ టేస్ట్ మారలేదు.. వాళ్లకి కనెక్ట్ అయ్యేలా తీస్తే , ఏ జోనర్‌లో సినిమా అయినా ఆదరిస్తారు.

**ఈ మధ్య ఫ్యామిలీ ఆడియెన్స్ థియేటర్లకు రావటంలేదు.. మరి ఈ చిత్రం వారిని థియేటర్లకు రప్పిస్తుందా?**
ఏ సినిమా అయినా లాంగ్ రన్ ఉండాలంటే ఫ్యామిలీ ఆడియెన్స్ చూడాలి.. రెండో రోజు నుంచి సినిమాను నడిపించేది కుటుంబ ప్రేక్షకులే.. సినిమా బాగుందని టాక్ వస్తే. వాళ్లు విడుదల రోజు సాయంత్రం నుంచే థియేటర్లకు కదులుతారు. మనం మంచి సినిమా అందిస్తే వాళ్లు థియేటర్లలో కచ్చితంగా ఆదరిస్తారు.

**ఈ 20 ఏళ్ల కెరీర్‌లో చేతి దాకా వచ్చి మిస్ అయిన మంచి రోల్స్ ఏమైనా ఉన్నాయా?**
అలా ఎపుడూ జరగలేదు.. కానీ ఏదైనా మంచిరోల్ చూసినపుడు ఇది మనకు వచ్చి ఉంటే బాగుండేది అన్పిస్తుంది.

**శ్రీను వైట్లతో సినిమా ఉంటుందా?**
స్క్రిప్టు వర్క్ జరుగుతోంది.. కొంచెం టైం పడుతుంది.. హర్ష గారి సినిమా తర్వాత ఉంటుంది

**ప్రభాస్‌సినిమాలో విలన్ రోల్ చేసే అవకాశం వస్తే చేస్తారా?**
కచ్చితంగా చేస్తాను. నన్ను నిలబెట్టింది స్టార్టింగ్‌లో చేసిన విలన్ పాత్రలే.. అంతటి పవర్‌ఫుల్ రోల్స్ వస్తే ఎవరి సినిమాలో అయినా నటించటానికి సిద్ధంగా ఉన్నాను.

**నిర్మాత విశ్వప్రసాద్ గురించి?**
ఆయన చాలా మంచి వ్యక్తి.. నేనే ఆయనతో చెప్పాను.. మరీ ఇంత మంచితనం ఉండకూడదని, అలాంటి నిర్మాత ఉంటే ఇండస్ట్రీ బాగుపడుతుంది.. కొన్ని వందల కుటుంబాలు బాగుపడ్డాయి..చాలా చాలా మంచి వ్యక్తులు.




# సామాజిక బాధ్యతతో 'మహిషాసురుడు'

సామాజిక ప్రయోజనం, బాధ్యతలను దృష్టిలోపెట్టుకుని మహిషాసురుడు చిత్రాన్ని మలిచారు.. అనిరుధ్, అపరాజిత సమర్పణలో శ్రీ శివరామ ఆర్ట్స్ పతాకంపై ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎస్.గురుప్రసాద్ ప్రధానపాత్రలో వినోద్, రిచా కర్ణా, ధరణిరెడ్డి హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు.. రవికుమార్ గోనుగుంట దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రం



ఆడియో తాజా ఫిలిం ఛాంబర్‌లో జరిగింది... సినీ ప్రముఖులు తమ్మారెడ్డి భరద్వాజ, తనికెళ్ల భరణి, రేలంగి నరసింహారావు, గౌతం రాజు సంయుక్తంగా ఆడియోను విడుదల చేశారు. ఈసందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, ఒక మంచి కంటెంట్‌తో తీసిన ఈచిత్రం సక్సెస్ కవాలని , పాటలుకూడ యూత్‌ను ఆకట్టుకునేలా ఉన్నాయన్నారు..ప్రధాన పాత్రధారి,చిత్ర నిర్మాత డాక్టర్ ఎస్.గురు ప్రసాద్ మాట్లాడుతూ, ప్రాణాలను కాపాడే కోట్లాది రూపాయలు ఖర్చయ్యే వైద్యపరికరాలను విదేశాల నుంచి దిగుమతిచేసుకునే బదులు వాటిని మన దేశంలోనే తయారుచేసుకుంటే తక్కువ ఖర్చుతో వైద్యసహాయం అందించవచ్చనే పాయింట్‌తో ఈచిత్రాన్ని తీసినట్టు తెలిపారు. దర్శకుడు రవికుమార్ గోనుగుంట, సంగీత దర్శకుడు సాకేత్ సాయి రామ్, నవీన్‌రాజు, హరిబాబు పాల్గొన్నారు.

# 'అన్నపూర్ణ ఫొటో స్టూడియో' పాట

టాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ మూవీస్ లిస్టులో అన్నపూర్ణ ఫొటో స్టూడియో కూడ ఉంది.. పెళ్లిచూపులు, డియర్ కామ్రేడ్, దొరసాని వంటి వైవిధ్యమైన సినిమాలతో అభిరుచిని చాటుకున్న బిగ్ బెన్ సినిమాస్ బ్యానర్‌లో వస్తున్న 6వ చిత్రం అన్నపూర్ణ ఫొటో స్టూడియో.. చైతన్యరావు హీరోగా, లావణ్య హీరోయిన్‌గా నటిస్తున్నారు. తాజాగా ఈచిత్రం నుంచి సెకండ్ సింగిల్ లిరికల్ సాంగ్‌ను ప్రముఖ దర్శకుడు తరుణ్‌భాస్కర్ విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు.. ఈచిత్రంలోని పాటను విడుదల చేశానని, మామూలుగా ఫార్మల్‌గా



బావుందని చెబుతారు.. కానీ ఈ పాట నిజంగా చాలా బావుంది అన్నారు.. మళ్లీమళ్లీ వినాలని ఉందన్నారు. సినిమాకు మంచి వైబ్ ఉందన్నారు. పాటలో మంచి క్వాలిటీ కన్పిస్తోం దన్నారు. యాక్టింగ్ పరంగా చైతన్య, లావణ్య బాగా చేశారన్నారు. హీరో చైతన్యరావు మాట్లాడుతూ, కొత్త టాలెంట్‌కు ఇంత మంచి అవకాశం ఇచ్చిన యష్ గంగినేనిగారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు అన్నారు. త్వరలోనే ఈ మూవీ రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామన్నారు..







## ప్లే ఆఫ్స్‌రేసుల్లోకి ఐపిఎల్ టీమ్స్ పరుగులు!

**ముంబయి:** ఐపిఎల్ 2023సీజన్ సెకండాఫ్ రసవత్తరంగా సాగుతున్నది. స్టేడియంలలో పరుగులు ర్యాలీ తీస్తున్నారు. భారీ లక్ష్యాలు కూడా తల్లకిందులవుతున్నాయి. 200కుపైగాచేసిన టార్గెట్‌కూడా గెలుపుపై గ్యారంటీ ఇవ్వడంలేదు. 200కుపైగా పరుగులుచేసిన జట్లుకూడా పరాజయాన్ని చవిచూస్తున్నాయంటే ఈసీజన్‌లోపోటీ తీవ్రంగా ఉందని చెప్పవచ్చు. ఈసీజన్ మ్యాచ్‌లన్నీ బౌలర్లకు నైట్‌మేర్‌గానే మారుతున్నాయి. బ్యాటర్లు తెగించి ఆడుతున్నారు. కౌంటర్ అటాక్‌కు దిగుతున్నారు. ఫియర్‌లెస్ క్రికెట్ ఆడటానికి ప్రాధాన్యతను ఇస్తున్నారు. ఇక ప్లే ఆఫ్స్ సమీపిస్తున్న కొద్దీ మ ఆ్యచ్‌లు మరింత రంజుగా మారుతున్నాయి. జట్లమధ్య తీవ్రపోటీ నెలకొంటున్నది. గెలిచి తీరాలన్న కసి కనిపిస్తోంది. ప్లే ఆఫ్స్ రేసులో ఉండాలన్న పట్టుదల పెరిగింది. ఇపుడు ముంబయి ఇండియన్స్ టాప్ పొజిషన్‌కు దూసుకుపోతోంది. ప్రస్తుతం ఆరోస్థానంలో నిలిచింది. అలాగే చెన్నై సూపర్‌కింగ్స్, ముంబయి ఇండియన్స్, రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ ఈసీజన్‌లో ప్లే ఆఫ్స్ చేరతాయని అంచనాలు వేస్తున్నారు. లక్నో, రాజస్థాన్, పంజాబ్‌కింగ్స్ ప్లే ఆఫ్స్ ఛాన్స్‌లు ఉన్నప్పటికీ ఇతర జట్లు పాయింట్ల పట్టికలో పటిష్టంగా ఉండటంతోపాటు బ్యాటింగ్ బౌలింగ్ ఫీల్డింగ్‌ల్లో సమర్ధంగా ఉన్నాయి. అందువల్ల ఇప్పటికే చెప్పలేమని ఫ్యాన్స్ అంచనా. 12 పాయింట్లతో గుజరాత్ టైటాన్స్ సిఎస్కె 11 పాయింట్లతోను, ఆ తర్వాత రాయల్‌ఛాలెంజర్స్ బెంఘలూరు, ముంబయి ఇండియన్స్ పదేసి చొప్పున ఐదు, ఆరుస్థానాల్లో ఉన్నాయి. ఈ జట్లన్నీ ఐదుకుపైగా మ్యాచ్‌లు ఆడాల్సి ఉన్న నేపథ్యంలో ప్లే ఆఫ్స్ ఇపుడు ఆసక్తికరంగా మారింది.

## పదేపదే రిటైర్మెంట్‌పై ఎందుకు ప్రశ్నలు?



**ముంబయి:** రిటైర్మెంట్‌పై చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్‌ధోనీని పదేపదే ప్రశ్నించడంతో భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ తప్పుపట్టాడు. ప్రతిసారి ఇదే ప్రశ్నతో ధోనీని ఇబ్బందిపెట్టడం సరికాదన్నాడు. రిటైర్మెంట్‌పై వచ్చే ప్రశ్నలకు ధోనీ సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదని వీరూ వ్యాఖ్యలుచేసాడు. ధోనీకి అన్నీ తెలుసునని సరైన సమయంలో అభిమానులందరికీ తెలిసేలా ప్రకటిస్తాడని అన్నాడు. బుధవారం లక్నోసూపర్‌జెయింట్స్, చెన్నై జట్లు తలపడ్డాయి. టాస్ సందర్భంగా వ్యాఖ్యాత డానీ మోరిసన్ రిటైర్మెంట్‌పై ధోనీని అడిగాడు. ఇదే చివరి సీజన్‌కదా అని ప్రశ్నించాడు. నాకు చివరిసీజన్ అని మీరు డిసైడ్ చేసుకున్నారు నేనుకాదు అంటూ దోనీ తెలివిగా సమాధానం ఇచ్చాడు. దీనితో వెంటనే తేరుకున్న డేనీ మోరిసన్ వచ్చే ఏడాదికూడా నువ్వు ఆడతావని తెలుసంటూ బదులిచ్చాడు. ధోనీని ప్రశ్నించడంపైవీరేంద్ర సెహ్వాగ్ అసహనం వ్యక్తంచేసాడు. తరచుగా ఇదే ప్రశ్నను అడగాల్సిన అవసరం ఏముందని అన్నాడు. రిటైర్మెంట్ అనేద ఇదోనీ ఇష్టం అని ధోనీ ఏదైనా చెప్పాలనుకుంటే ఫ్యాన్స్ అందరికీ చెపుతాడని, ధోనీనుండి నాకు ఇదే చివరిసీజన్ అని చెప్పించాలని ఆకామెంటేటర్ భావించి ఉండవచ్చునిఅన్నాడు.

## ఆసియా పవర్‌లిఫ్టింగ్‌లో సాదియా రికార్డు

**తిరువనంతపురం:** కేరళలో జరుగుతున్న ఆసియా పవర్ లిఫ్టింగ్‌పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎస్ సాధియా ఆల్మస్ సత్తా చాటింది. మంగళగిరికి చెందిన సాదియా 57 కిలోల జూనియర్ విభాగంలో మూడు గోల్డ్‌మెడల్స్‌తోపాటు ఒక కాంస్యపతకం సాధించి రికార్డు క్రియేట్‌చేసింద.ఇ సాధియా కోచ్ తండ్రి ఎస్‌కె సంధాని తెలిపాడు. కాగాపోటీల్లో అల్మస్ స్క్వాట్‌లో 57 కిలోల విభాగంలో 190 కిలోల బరువు ఎత్తి ప్రపంచ రికార్డు సృష్టించింది. సాధియా ఆల్మస్‌ను రాష్ట్ర పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్, ఆంధ్రప్రదేశ్ పవర్‌లిఫ్టింగ్ సెక్రటరీ సూర్యనారాయణ తదితరులు అభినందించారు.

# అర్షదీప్‌పై తిలక్‌వర్మ రివెంజ్!

**మొహాలి:** పంజాబ్‌కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ బ్యాటర్ తెలుగు కర్రాడు తిలక్‌వర్మ చెలరేగిపోయాడు. 215 లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబై ఆరంభంలోనే కెప్టెన్ రోహిత్‌శర్మ వికెట్‌పడిపోయింది కామెరాన్ గ్రీన్‌సైతం 23 త్వరగానే పెవిలియన్‌చేరాడు. ఇషాన్‌కిషణ్ 75, సూర్యకుమార్ 66 పరుగులతో పంజాబ్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు.అయితే 17వ ఓవర్ తొలి బంతికి ఇషాన్‌కిషన్‌ను అర్షదీప్‌సింగ్ ఔట్‌చేసాడు. అప్పటికి ముంబై స్కోరు 178 పరుగులు. రోహిత్‌సేన గెలిచేందుకు 23 బంతుల్లో 37 పరుగులు అవసరం ఈదశలో క్రీజులోకి వచ్చిన తిలక్‌వర్మ తొలిరెండు బంతులకు ఏమీచేయలేదు. తర్వాత మూడు బంతులను సిక్సర్లు, బౌండరీగా మలిచాడు. దీనితో ఆఓవర్‌లో 16 పరుగులు వచ్చాయి. శామ్‌కరన్‌వేసిన 18వ ఓవర్‌లో 9 పరుగులొచ్చాయి. అర్షదీప్‌సింగ్ వేసిన 19 ఓవర్ ఐదో బంతికి భారీ సిక్స్ బాది ముంబయికి విజయం అందించాడు. ఇషాన్‌కిషన్, తిలక్‌వర్మ దెబ్బకు అర్షదీప్‌సింగ్ 3.5 ఓవర్లలో 66 పరుగులు ఇచ్చుకున్నాడు.ఐపిఎల్‌లో ఆతడికి ఇదే మోస్ట్ ఎక్స్‌పెన్సివ్ స్పెల్ కావడం గమనార్హం. అలాగే గత నెల 22న తలపడినపుడు పంజాబ్ 13 పరుగుల తేడాతో గెలిచింది. ఆమ్యాచ్‌లోకూడా పంజాబ్ 214 పరుగులుచేస్తే ముంబయి 201కే పరిమితం అయింది. చివరి రెండు ఓవర్లలో 31పరుగులు అవసరం అయ్యాయి. చివరి ఓవర్‌లో ముంబయి విజయానికి 16 పరుగులు అవసరం అయితే చివరిగా బౌలింగ్‌చేసిన అర్షదీప్‌సింగ్ అద్భుతంచేసాడు. మొదటి బంతికి డేవిడ్ సింగిల్‌తస్తే రెండోబంతికి పరుగులేమీరాలేదు. మూడో బంతికి తిలక్‌వర్మ భారీ షాట్ ఆడాలనిచూసి యార్కర్‌వేసిన అర్షదీప్ మిడిల్‌స్టంప్‌ను విరగ్గొట్టాడు. తార్వత బంతిని అలాగేవేసిన అర్షదీప్ నెహాల్ వదేరాను అదేరీతిలో ఔట్‌చేసి మిడిల్‌స్టంప్‌బ్రేక్‌చేసాడు. ఆ ఓవర్‌లో అర్షదీప్ రెండేరెండుపరుగులివ్వడంతో పంజాబ్ 13ప రుగుల తేడాతో గెలిచింది.






## రిచర్డ్స్‌పై కోహ్లీ ఇన్‌స్టా పొగడ్తలు

**ముంబయి:** టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్‌కోహ్లీ మరోసారి నెట్టింట వైరల్ అయ్యాడు. లెజెండరీక్రికెటర్‌ను పొగడ్తలతో ముంచెత్తుతూ విరాట్ ఇన్‌స్టా స్టోరీస్‌లో పెట్టినపస్టు ఇపుడు వైరల్ అయింది లక్నోతో మ్యాచ్ అనంతరం గంభీర్‌తో వాగ్వాదం తర్వాత విరాట్‌సోషల్‌మీడియాలో వరుసపోస్టులు పెడుతున్నాడు. ఈక్రమంలో వెస్టిండీస్‌క్రికెట్ దిగ్గజం వివ్‌రిచర్డ్స్ ఇచ్చిన ఓ ఇంటర్వ్యూపై కోహ్లీ స్పందించాడు. తానుక్రికెట్ ఆడే రోజుల్లో ఐపిఎల్ వంటి టి20 లీగ్ ఉంటే టెస్టు కెరీర్‌ముగిసాక తప్పకుండా ఆడేవాడినని రిచర్డ్స్ తెలిపాడు. దీనిపై కోహ్లీ తన ఇన్‌స్టాలో ది రియల్‌బాస్ అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. విండీస్ తరపున అరివీర భయంకర బ్యాటర్లలో వివ్‌రిచర్డ్స్ ఒకడు. టెస్టుల్లోనే 86.07 సగటుతో పరుగులు తీసాడు. నేను ఆడేరోజుల్లో ఐపిఎల్, సిపిఎల్ టోర్నీలు ఉంటే నా టెస్టు కెరీర్‌ముగిసాక తప్పకుండా ఆడేవాడినని, ఇలాంటి లీగ్‌లు అటే నాకెంతో ఇష్టం అని రిచర్డ్స్ చెప్పాడు. దీనితో రిచర్డ్స్‌పై పొగడ్తలు కురిపిస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో కోహ్లీ పోస్టులుపెట్టాడు. ఈనేపథ్యంలో రిచర్డ్స్‌ను ఏ జట్టు అయినా కోచ్ లేదా మెంటార్‌గా ఆహ్వానిస్తుందేమో చూడాలి.

## ఈ ఇద్దరు కెప్టెన్ల కామెడీయే సెపరేట్!

**మొహాలి:** పంజాబ్‌కింగ్స్, ముంబయి ఇండియన్స్‌మధ్య జరిగిన మ్యాచ్‌లో రోహిత్‌కు ధావన్‌కు ఉన్న సాన్నిహిత్యం మరోసారి స్పష్టం అయింది. ఇద్దరు కెప్టెన్లు కలిసి ఓపెనర్లుగా టీమిండియాలో బౌలర్లకు వణుకుపుట్టించేవిధంగా పరుగులు ర్యాలీ చేసారు. సహజంగానే రోహిత్‌కు కొంత సరదా గుణం ఉంది. పంజాబ్‌తోమ్యాచ్‌లో టాస్ గెలిచిన వెంటనే పంజాబ్‌కెప్టెన్ శిఖర్ ధావన్‌వైపుచూసి నువ్వుచెప్పు నన్ను ఏంచేయమంటావో అని అడిగాడు. ముందుగా బౌలింగ్ ఎంచుకో అని శిఖర్ సలహా ఇచ్చాడు. అంతేనంటావా అయితే ఒకే అంటూ ముందుగా బౌలింగ్ చేస్తాంఅని రోహిత్‌చెప్పాడు. మొహాలి మంచి బ్యాటింగ్‌పిచ్ భారీస్కోర్లు నమోదవుతాయి. మా బ్యాటర్లు టార్గెట్లు ఛేదిస్తారు కాబటి మేం ఛేజింగ్‌చేసేస్తామని హిట్ మ్యాన్‌చెప్పాడు. టీమిండియా ఓపెనర్లుగా ప్రత్యర్థి బౌలర్లను ఊచకోత కోసారు. వన్డేలు, టి20లు కలిపి వీరిద్దరూ 6891 పరుగులుచేసారు. టెస్టుల్లో మాత్రం ఓపెనర్లుగా వీలుపడలేదు. అత్యధిక స్కోర్లు మాత్రంచేసారు. ఐపిఎల్‌లో ఎలాగోలా మ్యాచ్ గెలవడమే లక్ష్యంగా ఉన్నా ధావన్ మాత్రం తనతీరు మారలేదు. రోహిత్ అడగ్గానే నిజాయితీగా తన మన సులో మాట చెప్పాడు. చిత్తులమారి తెలివి ఉపయో గించి బ్యాటింగ్‌తీసుకో అని చెప్పలేదు. స్నేహతుడు అడగ్గానే తనైతే ఏంచేసేవాడో అదేచెప్పాడు. అందుకే రోహిత్ ధావన్ ఫీల్డింగ్ తీసుకోమన్నాడని తీసుకుం టున్నాన్నాడు. ధావన్ అంచనాయే నిజం అయింది. పంజాబ్ 210 పరుగులుచేసినా ముంబయి మరో ఏడు బంతులు ఉండగానే లక్ష్యంఛేదించింది. అయితే ఎటొచ్చీ వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధం ఈ మ్యాచ్‌లో మరోసారి స్పష్టం అయింది. టాస్ గెలిచిన వెంటనే రోహిత్ ఇలా చేయడం కొత్తేమీ కాదు. ఈ ఏడాదే న్యూజిలాండ్‌తో వన్డేసిరీస్ సందర్భంగా రెండో వన్డేలో టాస్ గెలిచిన రోహిత్ బ్యాటింగా ఫీల్డింగా అనేది చెప్పలేదు. తనమీద చేతిని పెట్టుకుని కాసేపు ఆలోచించినట్లు నటించి బౌలింగ్‌ఫస్ట్ అన్నాడు. దీనితో కివీస్ కెప్టెన్ టామ్ లాథమ్ నవ్వుకున్నాడు.



ఆట

## దివాలాకు మరో యుఎస్ బ్యాంకు !

**వాషింగ్టన్, మే 4:** అమెరికాలో సామాన్యులు వణికిపోతున్నారు. ఎప్పుడు ఎలాంటి వార్త బాంబులా నెత్తిన పడుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఒకపక్క యుఎస్ ఫెడ్ వడ్డీరేట్లను పెంచుకుంటూ పోతోంటే, మరో పక్క బ్యాంకులు వరుసగా కుప్పకూలుతున్నాయి. దీంతో చాలా మంది గందరళోన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. తాజాగా ఫెడ్ ఛైర్మన్ పావెల్ వడ్డీ రేట్లను 25బేసిస్ పాయింట్ల మేర పెంచుతూ తమ పోరాటం ద్రవ్యోల్బణం అదుపులోకివచ్చేంత వరకు ఆగదని తేల్చి చెప్పారు. దీనిపై చాలా మంది సామాన్యులు స్పందిస్తూ తర్వాత దివాలా తీయనున్న అమెరికా బ్యాంకు ఏమిటోనని ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలో అమెరికాకు చెందిన పసిఫిక్ వెస్ట్రన్ బ్యాంకు పేరు తెర మీదకు వచ్చింది. దీనికిముందు మూడు యుఎస్ బ్యాంకులు దివాలా తీసిన విషయం విదితమే. ఒక నివేదికలో వెల్లడైన వివరాల ప్రకారం గతంలో కుప్పకూలిన బ్యాంకుల మాదిరిగా తాము కూడా రెగ్యులేటరీ పరిస్థితులను ఎదుర్కోవాల్సి ఉంటుందేమోనని పసిఫిక్ వెస్ట్రన్ ఆందోళన చెందుతోంది. ఇలాంటి పరిస్థితులు రాకుండా చూసుకోవాలని ప్రయత్నిస్తోంది. అయితే నిధులు సమీకరించాలా లేక అమ్మేయాలా అని అన్వేషించడం ఆందోళనకు కారణమవుతోంది. ఈ క్రమంలో బ్యాంకు కుప్పకూలే అవకాశం ఉందని అనేక మంది భావిస్తున్నారు. దీంతో బ్యాంకు స్టాక్ దాదాపు 50శాతానికిపైగా క్రాష్ అయింది. కాలిఫోర్నియాతో పాటు డర్హామ్, నార్త్ కరోలినా, డెన్వర్, కొలరాడోలో ప్యాక్‌వెస్ట్ శాఖలను కలిగి ఉంది. దీనికి ముందు మార్చి చివరిలో పెట్టుబడి సంస్థ అట్లాస్ ఎస్‌పి పార్టనర్స్ నుంచి బ్యాంకు దాదాపు 1.4 బిలియన్ డాలర్ల నిధులను సేకరించింది. తాజాపరిస్థితులతో అమెరికాలోని ప్రాంతీయ బ్యాంకులు ఒత్తిడిలో ఉన్నాయి. ప్యాక్‌వెస్ట్ షేర్లు 52 శాతం క్షీణించగా, వెస్ట్రన్ అలయన్స్ షేర్లు 23 శాతం మేరక్షీణించింది. ఇదేక్రమంలో జియోన్ బాన్‌కార్ప్, కొమెరికా అండ్ ఫస్ట్ హారిజోన్ బ్యాంకులు కూడా నష్టపోయాయి.




## గోఫస్ట్ బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్!

**ముంబై, మే 4:** మే నెల ప్రారంభానికి ముందు వరకు గో ఫస్ట్ విమాన యాన సంస్థ తన సేవలను విజయవంతంగా కొనసాగించింది. అయితే ఈ క్రమంలో కంపెనీ ఏప్రిల్ 30 వరకు అన్ని చెల్లింపులను పూర్తిచేసింది. కానీ అకస్మాత్తుగా డబ్బు కొరతతో విమానాలను నడపలేమంటూ దివాలాకు దాఖలు చేసింది. కంపెనీకి ఉన్న మొత్తం 54 విమానాల్లో 28 గ్రౌండెడ్ కాగా, కేవలం 26 మాత్రమే సేవలను అందిస్తున్నాయి. అయితే కంపెనీ స్వచ్ఛంద దివాలాకు వెళ్లడంతో లీజర్ల చర్యలు ప్రారంభించారు. లీజు అగ్రిమెంట్లను టర్మినేట్ చేయడంతో పాటు ఖాతాలను స్తంభింపచేస్తున్నారు. కంపెనీకి తిరిగి కాపాడేందుకు అవకాశం ఉన్నందున మధ్యంతర తాత్కాలిక మారటోరియంను గో ఫస్ట్ కోరుతోంది. ఈ క్రమంలో కంపెనీ ఎన్‌సిఎల్‌టిలో మొదటి విచారణకు వెళ్లింది. కంపెనీ ఏప్రిల్ నెలలో రూ.293 కోట్లను పంప్ చేసింది. మధ్యంతర మారటోరియం విధించకపోతే విమానాలు సీజ్ చేయబడతాయని, లీజులు రద్దుచేయబడి, ఖాతాలు స్తంభిస్తాయని గో ఫస్ట్ కోర్టుకు వెల్లడించింది. గో ఫస్ట్ కుప్పకూలితే గుత్తాధిపత్యానికి కారణమవుతుందని కంపెనీ కోర్టుకు తెలిపింది. ప్రస్తుతం గో ఫస్ట్‌కి ఇంధనం, జీతాలు, ఎయిర్‌పోర్ట్ ఖర్చులు మొదలైన వాటికి చెల్లించాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం సింగపూర్ నుంచి ఆర్బిట్రేషన్ అవార్డును అమలు చేయాలని తాము ఆశిస్తున్నట్లు కంపెనీ కోర్టుకు తెలిపింది. డిసెంబరు వరకు ప్రతి నెల 10 సర్వీస్డ్ ఇంజిన్‌లను సరఫరా చేయాలని ఎస్ఐఎసి ఆర్బిట్రేషన్ ప్రాట్ అండ్ విట్నీని ఆదేశించింది.

ఈ క్రమంలో కంపెనీని పునరుద్ధరించేందుకు కంపెనీ అన్ని అవకాశాలను పరిశీలిస్తోంది. కంపెనీలోని అనుభవజ్ఞులు కంపెనీని నడపలేని పరిస్థితుల్లో దివాలా నిపుణులు ఎలా నడపగలరని కోర్టు గో ఫస్ట్‌ను ప్రశ్నించింది.

ఆర్థికంగా నష్టాలు ఎదుర్కొంటున్న గోఫస్ట్ ఎయిర్‌వేస్ సంస్థ మరిన్ని సర్వీసులను రద్దు చేసింది. తొలుత మే 3, 4, 5 తేదీల్లో సర్వీసులను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన ఆ సంస్థ తాజాగా 9వ తేదీ వరకు సర్వీసులను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఆపరేషనల్ కారణాల వల్ల సర్వీసులను రద్దు చేస్తున్నట్లు ఆ సంస్థ తన వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఆయా తేదీల్లో టిక్కెట్లు బుక్ చేసుకున్న వారికి పూర్తి టిక్కెట్ సొమ్మును వాపసు చేయనున్నట్లు సంస్థ వెల్లడించింది. దాదాపు రూ.350 కోట్ల మేర సొమ్మును రిఫండ్ చేయాల్సి ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. మరోవైపు మే 15 వరకు టిక్కెట్ల విక్రయాలను నిలిపివేస్తున్నట్లు ఆ సంస్థ డిజిసిఎకు వెల్లడించిది. ఈ నేపథ్యంలో పూర్తి టిక్కెట్ సొమ్మును రిఫండ్ చేయాలని ఆదేశించినట్లు డిజిసిఎ వెల్లడించింది.




## 3,500 మందికి కాగ్నిజెంట్ గుడ్‌బై

**ముంబై, మే 4:** ఐటి సేవల కంపెనీల్లో ఆర్థిక అల్లకల్లోలం కొనసాగుతోంది. ఈ క్రమంలో తక్కువ ఆదాయాలు, ప్రాజెక్టులు కంపెనీలను ప్రభావితం చేస్తున్నాయి. ఈ క్రమంలో టెక్ కంపెనీ కాగ్నిజెంట్ కొన్ని ప్రకటనలు చేసింది. 2023లో కంపెనీ ఆదాయం తగ్గుతుందని టెక్ సంస్థ కాగ్నిజెంట్ అంచనా వేసినట్లు ప్రకటించింది. ఇది ప్రస్తుతం పరిశ్రమ ఎదుర్కొంటున్న కష్టకాలాన్ని హైలైట్ చేస్తుంది. పైగా కంపెనీకి అమెరికా నుంచి ప్రధాన ఆదాయాలు వస్తున్న తరుణంలో అక్కడి పరిస్థితులతో ఖర్చుల తగ్గింపు చర్యలను పాటిస్తోంది. ఇప్పటికే కార్యాలయాన్ని మూసివేయడంతో పాటు 3,500 మంది ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించింది.


కొత్తగా నియమితులైన కాగ్నిజెంట్ సిఇఒ రవి కుమార్ ప్రత్యర్థి ఐటి కంపెనీలతో పోటీ పడడాన్ని ఎదుర్కొంటున్నారు. భారత్ కేంద్రంగా ప్రారంభమైన కంపెనీ ఆ తర్వాత ప్రధాన కార్యాలయాన్ని అమెరికాకు మార్చినప్పటికీ, కార్యకలాపాల్లో ఎక్కువ భాగం ఇండియాలోనే ఉన్నాయి. పూర్తి యేడాదికి ఆదాయ టార్గెట్లను 19.2-19.6 బిలియన్ డాలర్లుగా పెట్టుకుంది. ఇదే క్రమంలో ఆదాయ మార్జిన్లు 14.6 శాతంగా ఉన్నాయి. అయితే మార్జిన్ రేటు టెక్ మహీంద్రాతో పోల్చదగినదిగా ఉంటూ ఐటి పరిశ్రమలో అత్యల్పమైనదిగా నమోదైంది. అయితే 2023 మొదటి త్రైమాసికంలో కాగ్నిజెంట్ విశ్లేషకుల అంచనాలను అధిగమించిది. మాజీ సిఇఒ బ్రియాన్ హంఫ్రీస్ జనవరిలో తొలగించబడిన తర్వాత వచ్చిన ఫలితాలు కావడం విశేషం.

## యూనిటీలో 600 మంది పై వేటు!

**వాషింగ్టన్, మే 4:** ప్రముఖ విడియో గేమ్ సాఫ్ట్‌వేర్ సంస్థ 'యూనిటీ' మరోసారి లేఆఫ్స్‌కు శ్రీకారం చేట్టింది. వరల్డ్ వైడ్‌గా ఆ సంస్థలో పనిచేస్తున్న 8శాతంతో సుమారు 600 మంది ఉద్యోగుల్ని తొలగిస్తున్నట్లు ప్రకటించింది. మెరుగైన ఫలితాలు సాధించేలా సంస్థలోని అన్నీ విభాగాల్లో పునర్నిర్మాణం అవసరమని భావిస్తున్నామని, కాబట్టే వరుసగా మూడో దఫా ఉద్యోగుల్ని తొలగిస్తున్నట్లు ఆ సంస్థ సిఇఒ జాన్ రిక్సిటిఎల్లో యుఎస్ సెక్యూరిటీ అండ్ ఎక్ఛేంజ్ కమిషన్ ఫైలింగ్‌లో తెలిపారు. 'యూనిటీ'కి ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 8 వేల మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. యేడాది వ్యవధిలో మూడుసార్లు ఉద్యోగులకు పింక్ స్లిప్‌లు జారీచేసింది. తొలిసారి గత యేడాది జూన్‌లో 225 మంది సిబ్బందిని ఇంటికి సాగనంపగా, ఈ యేడాది ప్రారంభంలో 284 మందిని, తాజాగా 600 మందికి ఉద్వాసన పలుకుతున్నట్లు సిఇఒ జాన్ స్టాక్ మార్కెట్ ఫైలింగ్‌లో తెలిపారు. కొవిడ్-19 అదుపులోకి రావడంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న సిబ్బందికి వర్క్ ఫ్రమ్ హోమ్‌కు స్వస్తి పలికాయి. ఉద్యోగులు కార్యాలయాల నుంచి విధులు నిర్వహించాలని పిలుపునిచ్చాయి. అందుకు భిన్నంగా యూనిటీ యాజమాన్యం ఈ యేడాది జూన్ నుంచి ఉద్యోగులు హైబ్రిడ్ వర్క్‌ను అమలు చేస్తున్నట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. వచ్చే నెల నుంచి ఉద్యోగులు వర్క్ ఫ్రమ్ హోమ్‌తో పాటు వారంలో మూడు రోజులు ఆఫీస్‌కు రావాలని ఆదేశించింది. నివేదిక ప్రకారం, కంపెనీ చరిత్రలో అత్యుత్తమ ఆర్థిక త్రైమాసికంగా నమోదు చేసింది. అయినప్పటికీ, ఉద్యోగుల్ని తొలగించేందుకు మొగ్గుచూపింది. ఫిబ్రవరిలో విడుదల చేసిన నాలుగవ త్రైమాసిక ఫలితాల్లో కంపెనీ 451 మిలియన్ల ఆదాయాన్ని సాధించింది.

## గోద్రెజ్ ప్రాపర్టీస్ నికర లాభం రూ.412 కోట్లు

**న్యూఢిల్లీ, మే 4:** రియాల్టీ రంగ దిగ్గజం గోద్రెజ్ ప్రాపర్టీస్ గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో ఆకర్షణీయ ఫలితాలు నమోదు చేసింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జనవరి-మార్చి నాలుగవత్రైమాసికంలో నికర లాభం 58శాతం పెరిగి రూ.412 కోట్లను దాటింది. హౌసింగ్‌కు నెలకొన్న పటిష్ట డిమాండ్ ఇందుకు సహకరించింది. అంతకుముందు యేడాది ఇదే కాలంలో రూ.260 కోట్లు మాత్రమే ఆర్జించింది. మొత్తం ఆదాయం కూడా రూ.1,523 కోట్ల నుంచి రూ.1,839 కోట్లకు చేరింది. కంపెనీ బోర్డు ఎన్‌సిడిలు, బాండ్లు తదితర మార్గాలద్వారా ఒకేసారి లేదా దశలవారీగా రూ.2000 కోట్లు సమీకరించేందుకు అనుమతించిది. చేపడుతున్న ప్రాజెక్టులు, పటిష్ట బ్యాలెన్స్ షీట్, హౌసింగ్ రంగ వృద్ధి నేపథ్యంలో ఈ ఆర్థిక సంవత్సరంలోనూ ప్రోత్సాహకర ఫలితాలు సాధించే వీలున్నట్లు కంపెనీ ఎగ్జిక్యూటివ్ చైర్ పర్సన్ పిరోజ్‌షా గోద్రెజ్ అభిప్రాయపడ్డారు. ఇక మార్చితో ముగిసిన పూర్తి యేడాదికి రూ.571 కోట్లకు పైగా నికర లాభం సాధించింది. 2021-22లో రూ.352 కోట్ల లాభం మాత్రమే నమోదైంది. మొత్తం ఆదాయం రూ.2,586 కోట్ల నుంచి రూ.3,039 కోట్లకు పెరిగింది. గతేడాది కంపెనీ చరిత్రలోనే అత్యధికంగా రూ.12,232 కోట్ల విలువైన అమ్మకాల బుకింగ్స్‌ను సాధించింది.




## రివర్స్‌గేర్‌లో ఆటోమొబైల్ సేల్స్!

**న్యూఢిల్లీ, మే 4:** ఈ యేడాది ఏప్రిల్ నెలకు సంబంధించి వాహనాల రిటైల్ అమ్మకాలు 4శాతం పడిపోయాయి. అందులోనూ ద్విచక్ర వాహనాల అమ్మకాలు 7శాతం, ప్యాసింజర్ వాహనాలు ఒక శాతం పడిపోయాయని భారత వాహన డీలర్ల సంఘం ఫాడా గురువారం ప్రకటనలో తెలిపింది. గతనెలలో మొత్తం 17.2 లక్షల యూనిట్ల వాహనాలు విక్రయం కాగా, గతేడాది ఇదే నెలలో 17.9లక్షల యూనిట్లు అమ్ముడయ్యాయని ఫాడా వెల్లడించింది. పెళ్లిళ్ల సీజన్ నేపథ్యంలో ఇటీవల వాహన డీలర్‌షిప్‌ల వద్ద వినియోగదారుల ఎంక్వైరీలు పెరిగాయని, మే నెల అమ్మకాల్లో వృద్ధి నమోదయ్యే అవకాశం ఉందని ఫాడా అభిప్రాయపడింది. మిగిలినవాటితో పోలిస్తే త్రీ-వీలర్ అమ్మకాలు 57శాతంతోగణనీయమైన వృద్ధిని సాధించింది. ట్రాక్టర్ విక్రయాలు ఒకశాతం, కమర్షియల్ వాహనాలు 2 శాతంతో స్వల్పంగా పెరిగాయి. గ్రామీణ మార్కెట్లో అమ్మకాలు ఇంకా బలహీనంగానే ఉన్నాయని, గతఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయి అమ్మకాలు నమోదైన ప్యాసింజర్ విభాగం గత నెలలో నెమ్మదించిందని ఫాడా అధ్యక్షుడు మనీష్ రాజ్ సింఘానియా అన్నారు. ద్విచక్ర వాహనాల విభాగం కరోనాముందు కంటే 19శాతం వెనకబడే ఉందని, ఈ విభాగంపై ఉన్న 28శాతం జిఎస్‌టిని 18 శాతానికి తగ్గించాలని ఫాడా జిఎస్‌టీ కౌన్సిల్‌ను కోరింది. ఈ విభాగం మొత్తం ఆటో అమ్మకాల్లో 75శాతానికి ప్రాతినిధ్యం వహిస్తున్నందున జిఎస్‌టి తగ్గింపు ద్విచక్ర వాహన అమ్మకాల పునరుద్ధరణకు దోహదపడుతుందని ఫాడా పేర్కొంది.



# వాణిజ్యం

## భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిసాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంకు వడ్డీ రేట్లు పెంచినా, దేశీయ సూచీలు మాత్రం లాభాలను సాధించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రయ సంకేతాలతో మన సూచీలు ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి. అనం

### ఫైనాన్స్, బ్యాంకింగ్ రంగాల మద్దతు

తరం రోజంతా పరుగులు పెట్టాయి. విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు, అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధర తగ్గుముఖం పట్టడం వంటి అంశాలు మార్కెట్లకు దన్నుగా నిలిచాయి. చివరికి సెన్సెక్స్ 555.95 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 165.95 పాయింట్ల పెరిగి 18,255.80 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో



రూపాయి విలువ రూ.81.78 వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫిన్ సర్వ్, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, నెస్లే ఇండియా, టాటా మోటార్స్, ఐటిసి, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వంటి సూచీలు నష్టాల్లో ముగిసాయి. ఎఫ్‌ఎంసిజి మినహా మిగిలిన అన్ని రంగాల షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి లాభం 20 శాతం వృద్ధి నమోదైంది. మార్చితో ముగిసిన త్రైమాసికంలో స్టాండలోన్ ప్రాతిపదికన రూ.4,425 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో లాభం రూ.3,700 కోట్లుగా ఉంది. నికరవడ్డీ ఆదాయం రూ.4,602 కోట్ల నుంచి రూ.5,321 కోట్లకు పెరిగింది. మార్చితో ముగిసిన త్రైమాసికానికి రూ.2 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుకు రూ.44 చొప్పున మధ్యంతర డివిడెండ్ చెల్లించాలని బోర్డు నిర్ణయించింది. ప్రముఖ ఎఫ్‌ఎంసిజి దిగ్గజం డాబర్ ఇండియా 2021-22 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో రూ.294.34 కోట్ల నికర లాభాన్ని ప్రకటించిన ఆ సంస్థ, 2022-23లో రూ.292.76 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని ప్రకటించింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి ఒక్కో షేరుకు 2.70 రూపాయల చొప్పున డివిడెండ్‌కు బోర్డు ఆమోదం తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14